
ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 42 సంచిక : 9 అభివృద్ధి మాసపత్రిక జులై 2014 రూ. 10

## ప్రజాస్వామ్యం - ఎన్నికల సంస్కరణలు





క్రమానుగతంగా ఎన్నికల సంస్కరణలు
ఎస్.వై. ఖురేషి

ఎన్నికల సంస్కరణలు - ప్రజాస్వామ్య పటిష్ఠత
సుబ్రతా కె. మిత్రా

ఎన్నికల సంస్కరణలు నిన్న - రేపు
జగ్దీప్ ఎస్. ఛోకర్

లెక్కకు మిక్కిలి అభ్యర్థులు, భారత ఎన్నికల సంస్కరణలు
కౌశిక్ భట్టాచార్య

ప్రత్యేక వ్యాసం
అవయవ దానం - ఆదర్శానికి, ఆచరణకు మధ్య అఘాతం
డా. సుభద్ర మీనన్


ప్రపంచ జనాభాదినోత్సవం
జులై 11, 2014

సంపుటి : 42 సంచిక : 9

జులై 2014

# యోజన

చీఫ్ ఎడిటర్ : రాజేష్ కె.ఝా
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. ధోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...


1. భారత్‌లో వ్యవసాయ వృద్ధికి పెట్టుబడులతో ఉత్తేజం
   అశోక్ గులాటీ, సురభి జైన్ 5
2. భారతీయ వ్యవసాయ విధానం – సమీక్ష
   సి.ఎస్.సి. శేఖర్ 9
3. చత్తీస్‌ఘడ్ కారడవుల్లో వెలుగు దివ్వెలు
   చరఖా ఫీచర్స్ 13
4. **ప్రత్యేక వ్యాసం**
   అత్యాచార నేరం గురించి చట్టం ఏమి చెపుతున్నది?
   డా. ప్రతీక్ష బక్షి 14
5. భారతదేశంలో ప్రభుత్వ సామర్థ్యం పెంచడం ఎలా?
   అజయ్ షా 16
6. **జూన్5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా**
   పర్యావరణ సంక్షోభం – సామాజిక జీవనం
   సుసర్ల మాధవి 19
7. వర్థమానదేశాలు – వ్యవసాయం – ప్రపంచ వాణిజ్యసంస్థ
   జె.పి. సింగ్ 21
8. విశ్వ వీక్షణం
   యోజన సంపాదకవర్గం 23
9. విజ్ఞాన విపంచి
   ప్రాతూరి పోతయ్య శర్మ 25
10. మనదేశంలో ద్రవ్య వ్యవస్థ – పరిశీలన
    డా. ఎస్. విజయ్ కుమార్ 28
11. మెట్టసాగు వ్యవసాయం
    ఎం. స్వర్ణ ప్రగతి 30
12. భారతీయ వ్యవసాయం – సవాళ్ళు, భవిష్యత్ ప్రణాళిక
    శ్రీజిత్ మిశ్రా 34
13. 1990వ దశకంలో వ్యవసాయరంగ పనితీరు
    రమేష్ చంద్ 36
14. భారత్ సహా స్వల్పాదాయ దేశాల్లో ప్రమాదంలో సామాజిక భద్రత
    డా. అనురాగ్ ప్రియదర్శి 41
15. పోలవరం ప్రాజెక్టు – ఆదివాసీయుల వ్యతిరేకత
    కొర్రా ఈశ్వర్‌లాల్ 45
16. మీకు తెలుసా?
    యోజన సంపాదకవర్గం 47
17. ఆంధ్రప్రదేశ్ నూతన ప్రజా ప్రతినిధులు
    యోజన సంపాదకరవ్గం 48
18. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు
    యోజన సంపాదకరవ్గం 50
19. నూతన కేంద్ర మంత్రివర్గం.....యోజన సంపాదకరవ్గం 51


**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10-2-1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్,

మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

# యోజన

చీఫ్ ఎడిటర్ డెస్క్

## తగిన నాయకులే వస్తారు

ప్రజలకు తగిన నాయకులే వస్తారు అనేది ఒక నానుడి. అయితే ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిని వక్రీకరిస్తున్నదని చెప్పవచ్చు. అల్లిబిల్లిగా పెనవేసుకున్న ఎన్నో సంస్థల ద్వారా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నది. అయితే ఎన్నికలనేవి ఈ ప్రజాస్వామ్యసౌధంలో గోడలకు కిటికీలుగా పనిచేస్తున్నాయని చెప్పవచ్చు. వ్యవస్థను సామాన్యమానవునికి అనుగుణంగా మార్చలేమోమోగానీ అంతిమంగా ప్రజాస్వామ్య విధానం ప్రజలచేతులలోనే ఉన్నది. అందునా ఎన్నికలు అంటే ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అనడంలో సందేహంలేదు అనేక విజయవంతమైన లేదా విజయవంతంకాని ప్రజాస్వామ్య వ్యవస్థలను పరికిస్తే, 'అవసరమైతే ఈ ఎన్నికలే మరణశాసనం రాస్తాయి. లేదా పైకెత్తి శిఖరంపైన కూర్చోబెడతాయి' అని అవగతమవుతుంది.

ఆర్థిక వ్యవస్థలో నగదువలెనే రాజకీయ వ్యవస్థకూడా అత్యంత ప్రధానమైనదనే ప్రజల భావన సరైనదే! ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొనడమే ప్రజాస్వామ్య విజయానికి పునాది. ప్రజలు ఎన్నికలలో పాల్గొనకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సంక్షోభానికి గుర్తు. అయితే మన భారతీయ ప్రజాస్వామ్యంలోమాత్రం అందరికీ ఓటు హక్కు కల్పించడం, ఓటు హక్కు కనీస వయస్సును తగ్గించడం, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం, మన ప్రజాస్వామ్య భవితకు శుభసూచికం. ఇటీవల ముగిసిన పార్లమెంటు ఎన్నికలు ఇనుమడించిన ప్రజాప్రాతినిథ్యంతో మన ప్రజాస్వామ్య శక్తిని చూపాయి.

అయితే ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఊపిరిఊదిన ఇతర అంశాలు కూడా ఎన్నో ఉన్నాయి. ప్రజాస్వామ్య విధానానికి బయట అధిక సంఖ్యలో ఎన్నికలలో పాల్గొనడం ఒకటయితే అంతర్గతంగా అనుక్షణం ప్రోత్సాహమందటం మరొకటి. పూర్తి స్వేచ్ఛాయుత, పారదర్శకమరియు స్వచ్ఛంధ ప్రాతినిథ్యంతో ప్రజాస్వామ్యం విలసిల్లుతుందనే విషయం తెలిసిందే! ఎటువంటి ప్రభావములేని స్వేచ్ఛాయుత ఆలోచనలే ఈ విధానానికి మెరుగులు పెడతాయి. దీనిని రుజువు చేసే బాధ్యత దేశం అనుసరిస్తున్న ఎన్నికల విధానంపై ఆధారపడి ఉంటుంది. అంతేకాదు, బలమైన ప్రజాస్వామ్యానికి ప్రాథమిక విలువల్ని స్థిరంగా కాపాడగలిగే న్యాయవ్యవస్థ, ప్రచార మాధ్యమం, ప్రభుత్వ వ్యవస్థ వంటిబలమైన వ్యవస్థల మద్దతు కూడా ఎంతో అవసరం. ప్రజాస్వామ్యం అంటే కొన్ని వ్యవస్థల సముదాయంగానో లేదా సంస్థల నిర్మాణంగానో మాత్రమే చూడరాదు. ప్రజల ఆశలు, ఆశయాలకనుగుణంగా అనుక్షణం నూతన ఆలోచనలను నింపే ఒక స్ఫూర్తి వంతమైన ప్రవాహం అది. ఇది ఎప్పటికీ కూడా ఒక అసంపూర్ణ ప్రక్రియే.

ఎన్నికల సంస్కరణలు అంటే ప్రజాస్వామ్య విధానాన్ని పటిష్ఠపరిచే ఒక మార్గం. ఈ సంస్కరణల మార్గంలో మనం ఇంకా ఎంతో దూరం పయనించవలసి ఉన్నది. ఈ అవసరాన్ని రాజకీయ నాయకులందరూ బహిరంగ సభల్లో నొక్కి వక్కాణించడం దీనిపై ఇంకా మన ఆశలు సజీవంగా ఉన్నాయనడానికి తార్కాణం. ప్రజాస్వామ్య వ్యవస్థను విషపూరితం చేసే అవినీతి ప్రతిరూపాలు, ధనబలం, కండబలం ప్రమేయం వంటి కాలుష్యాలను తక్షణం ఎదుర్కోవాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెపుతున్నది. మన నైతిక విలువల్ని సమర్థంగా మథించి వీటికి తగిన పరిష్కారాన్ని చేదు మందయినాసరే తక్షణం కనుగొనాలి, ప్రమాదకరమైన ఇటువంటి బలహీనతలను ఎదుర్కోనడంతోనే మనసమాజంలోని అట్టడుగు వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలను సమంగా ఇవ్వగలిగిన పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించుకోగలగుతాము. దీనితో మనం మొదలు చెప్పకున్న నానుడిని తిరగరాయగలం అనడంలో ఎటువంటి సందేహంలేదు.

# క్రమానుగతంగా ఎన్నికల సంస్కరణలు

**భా**రతదేశంలో ఎన్నికలు కాలక్రమంలో అనేకానేక సంస్కరణల ఫలితంగా ఎప్పటికప్పుడు బలోపేతం అవుతూ వచ్చాయి. అయినా కొన్ని అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మారుతున్న పరిస్థితులు, నూతన సవాళ్ల దృష్ట్యా ఎన్నికల చట్టం అనేక సవరణలకు గురైంది. ఇందులో అతి కీలకమైన మార్పు 1989లో ఓటు హక్కును 21 నుంచి 18 సంవత్సరాలకు మార్చడం అలాగే 2003లో పారా సైనిక దళాలకు, సాయుధ బలగాలకు ప్రత్యామ్నాయ వ్యక్తి ద్వారా ఓటేసే వెసులుబాటు కల్పించడం, రాజ్యసభకు ఓపెన్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేయడం. 2011లో విదేశాల్లో నివసిస్తున్న భారతీయులను కూడా ఓటు ప్రక్రియలో భాగస్వామ్యులను చేయడం జరిగింది. మరోవైపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా బలోపేతం అయిన కేంద్ర ఎన్నికల సంఘం... ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకొనే అధికారులు, పోలీసుల ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనే విచారణాధికార పరిధి తనకిందకు రావడంతో మరింత శక్తివంతంగా తయారైంది. గతంలో ముద్రించే ఓటరు స్లిప్పుల స్థానంలో కంప్యూటరైజ్డ్ ఫొటో ఓటరు జాబితాలు వచ్చేశాయి. ఇప్పుడు ఓటరు గుర్తింపు కార్డు పౌరులందరి హక్కుగా పరిఢవిల్లుతోంది.

**న్యాయపరమైన మద్దతు!**

చట్టాలను సవరించడం ద్వారా ఎన్నికల సంఘం బలోపేతం కావడానికి న్యాయస్థానాలు పోషించిన పాత్ర కూడా సమున్నతమైంది. దేశంలో మొట్టమొదటి సంచలన తీర్పును ఎన్‌పి పొన్నుస్వామి వర్సెస్ రిటర్నింగ్ అధికారి, నమ్మక్కల్ కేసులో సుప్రీంకోర్టు వెలువరించింది. ఎన్నికల పిటిషన్లు ద్వారా మినహాయించి ఇతరత్రా ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎన్నికల క్రమాన్ని ప్రశ్నించరాదని రాజ్యాంగంలోని 329 (బి) అధికరణ ప్రకారం తీర్పు ఇచ్చింది. దీన్నే 1978లో మొహిందర్ వర్సెస్ ఎన్నికల ప్రధాన అధికారి మరియు ఇతరుల కేసులో సుప్రీం అనుబంధ న్యాయస్థానం మరింతగా విశదీకరిస్తూ ఎన్నికల సిబ్బందిపై ఫిర్యాదులను నిషేధిస్తూ పైన పేర్కొన్న కేసుల తీర్పును దృఢపరిచింది.

1995లో కామన్ కాస్ వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరుల కేసులో రాజకీయ పార్టీలను తమ ఆదాయ వివరాలను సమర్పించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2003లో ఇచ్చిన మరో సంచలన తీర్పులో ఓటర్లు తమ అభ్యర్థుల గురించి తెలుసుకొనే హక్కును కల్పించింది. అభ్యర్థులు వారి నేరచరిత్ర, ఆస్తులు, ఆదాయాలు, విద్యార్హతలకు సంబంధించిన ప్రమాణ పత్రాలు (అఫిడవిట్లు) సమర్పించాల్సి ఉంటుంది.

**ఎన్నికల సంఘం వినూత్న చర్యలు**

ఎన్నికల సంఘం వద్ద నుండే అనేకానేక సంస్కరణలు అమల్లోకి వచ్చాయి. రాజకీయపార్టీల చొరవతో తెరపైకి వచ్చిన "మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్"ను ఎన్నికల సంఘం క్రోడీకరించింది. 1990 నాళ్ల నుంచి ఎన్నికల సంఘం కోడ్‌ను కఠినంగా అమలు చేస్తూ వస్తోంది. రాజకీయపార్టీల నమోదు, గుర్తింపు, వారికి గుర్తు కేటాయింపుకు సంబంధించి చట్టపరంగా ఎలాంటి నిబంధనలు లేవు. అయితే 1951-52 సంవత్సరంలోనే ఎన్నికల సంఘం చొరవ తీసుకొని రాజకీయపార్టీలను గుర్తించడం, వాటికి ఎన్నికల చిహ్నాలను కేటాయించడాన్ని చట్టబద్ధం చేసింది. ఆ తరువాతి కాలంలో అంటే 1968లో ఎన్నికల చిహ్నాలు (రిజర్వేషన్ అండ్ అలాట్‌మెంట్) ఆదేశాన్ని జారీ చేస్తూ వరుస నిబంధనలను విడుదల చేసింది. ఇక డెబ్బైయవ దశకం చివర్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టే ప్రక్రియను ప్రారంభించింది. 2000 నాటి నుంచి రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు జరిగే అన్ని ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించడం మొదలెట్టింది. తొంభై దశకం చివరి నాటికి అన్ని నియోజక వర్గాల్లో ఓటరు జాబితాను కంప్యూటీకరించింది. ఓటరు

**ఎస్.వై. ఖురేషి**
కేంద్ర ఎన్నికల సంఘం మాజీ ప్రధానాధికారి, email : syquraishi@gmail.com

జాబితాను మరింత సరళతరం చేయడానికి వీలుగా దేశంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బూత్ స్థాయి అధికారిని నియమించే కార్యక్రమం మొదలైంది.

ఈ ఎన్నికల సంస్కరణల ప్రక్రియలో రాజకీయపార్టీలను కూడా భాగస్వాములను చేస్తూ ప్రభుత్వం నియమించే బూత్ స్థాయి అధికారి కార్యకలాపాలను పర్యవేక్షించడానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కూడా సొంతంగా బూత్ స్థాయి ప్రతినిధిని నియమించుకొనే సౌకర్యాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది.

ఇక బోగస్ ఓటింగ్‌ను నిరోధించడానికి దేశంలోని ఓటర్లందరికీ ఫొటోతో కూడిన ఎన్నికల గుర్తింపు కార్డులను కేంద్ర ఎన్నికల సంఘం 1993లో ప్రవేశపెట్టింది.

1990ల్లో మరోసారి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకం చేయడానికి, మొత్తం ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడానికి కేంద్ర ఎన్నికల పరిశీలకులను నియమించింది. సమస్యాత్మక ప్రాంతాల్లో సూక్ష్మ పరిశీలకులతో పాటు వీడియోగ్రఫీని కూడా ఏర్పాటు చేసింది.

**కొత్త సవాళ్ల ఆవిర్భావం**

ఇప్పటికి ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, సామాజిక కార్యకర్తలు, రాజకీయపార్టీలు సైతం ఆందోళనకు గురయ్యే అనేకానేక అంశాలు ఉన్నాయి. విస్తృతంగా చూస్తే మూడు రకాల సంస్కరణలను ప్రతిపాదించడం జరిగింది. (ఎ) ఎన్నికల సంఘానికి స్వేచ్ఛను దఖలు పరిచే వారు, (బి) రాజకీయాలను పరిశుద్ధి చేయడానికి దోహదపడేవారు, (సి) రాజకీయపార్టీలను మరింత పారదర్శకం చేయడానికి కృషి చేసేవారు.

(ఎ) భారత ఎన్నికల సంఘానికి స్వేచ్ఛను దఖలు పరచడం: కేంద్ర మంత్రివర్గం సిఫార్సు మేరకు ఎన్నికల ప్రధాన అధికారిని, రాష్ట్రాల ఎన్నికల అధికారులను భారత రాష్ట్రపతి నియమించడం జరుగుతుంది. వాస్తవంలో భారత ప్రభుత్వమే ఎన్నికల అధికారులను నియమిస్తుందనడంలో వారి నిష్పాక్షికతపై నీడలు పరుచుకుంటున్నాయి. అతి ప్రాముఖ్యమైన ఈ పదవికి జరిగే నియామకాల్లో విస్తృతస్థాయిలో ఉండే ఎలక్టోరల్ కాలేజీ సంప్రదింపుల అవసరం ఉంది. అయితే నూతన ఎన్నికల అధికారిని ఎంపిక చేసుకోవడానికి ఇది ప్రాథమిక స్థాయిగా మాత్రమే ఉంటుంది. **ఇక ఎన్నికల ప్రధాన అధికారి ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విషయంలోలాగా సీనియారిటీని కఠినంగా అమలు చేయాలి. కొత్త ఎన్నికల ప్రధాన అధికారి నియామకంలో పనిచేసే కొలీజియంలో పదవీ విరమణ చేసే సీఈసీని కూడా సభ్యుడిగా ఉంచడం సముచితంగా ఉంటుంది.** అభిశంసన ద్వారా తప్ప కేంద్ర ఎన్నికల అధికారిని తొలగించడం సాధ్యం కానందున, ఇదే సదుపాయాన్ని ఇతర ఎన్నికల అధికారులకు కూడా కల్పించాల్సిన అవసరం ఉంది.

**(బి) రాజకీయాల శుద్ధీకరణ**

నేరమయమైన రాజకీయాలు: రాజకీయాలు నేరగ్రస్తం కావడంతో ఆందోళన చెందిన కేంద్ర ఎన్నికల సంఘం 1998లో కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను పంపింది. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న అభ్యర్థులను ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధించాలని ప్రతిపాదించింది. అయితే ప్రత్యర్థులు తప్పుడు నేరారోపణలు చేసే అవకాశం ఉందని చాలా రాజకీయపార్టీలు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించాయి. ఇక అధికారి పార్టీ తన ప్రత్యర్థుల గెలుపును నిరోధించడానికి ఇలాంటి ఆరోపణలు చేసే అవకాశం ఉందని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. వారి ఆందోళనలోనూ న్యాయం ఉంది. ఏదేమైనా ఎన్నికల సంఘం మూడు రక్షా కవచాలను తన ప్రతిపాదనకు అనుసంధానం చేసింది. 1) అన్ని నేరారోపణలూ నిషేధానికి ఆధారం కారాదు. హత్య, బందిపోటుతనం, అత్యాచారం, కిడ్నాప్, నీతి బాహ్య చర్యలకు పాల్పడిన వారిపైనే వేటు వేయాలని ప్రతిపాదించింది. 2) ఈ ఆరోపణలపై కేసు ఎన్నికలకు ఆరు నెలల ముందే నమోదు అయి ఉండాలి. 3) అభియోగాలపై న్యాయస్థానం తగిన ఆధారాలున్నాయని భావించి దోషిగా ప్రకటించాలి. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంచడం బహుళ ప్రజా ప్రయోజనం కింద సహేతుకమైందే! అయితే ఈ ప్రతిపాదనను వ్యతిరేకించేవారి వాదన ప్రకారం ఈ దేశంలో నేరస్థుడిగా రుజువయ్యేంత వరకు నిర్దోషిగానే పరిగణిస్తారని, కోర్టు దోషిగా తేల్చినా, శిక్ష పడేంత వరకు, విచారణ అన్ని దశలూ పూర్తి చేసేంత వరకు ఎవరినీ ఎన్నికలకు దూరంగా ఉంచరాదని వాదించారు.

ఇక్కడే మనం గమనించాల్సిన విషయం మరొకటి ఉంది. ప్రస్తుతం జైళ్లలో ఉన్నవారిలో మూడింట రెండు వంతుల మంది విచారణ ఖైదీలే! వీరికి ఇంకా శిక్ష పడలేదు. అందుకని వారంతా "అమాయకులే"ని అనాల్సి ఉంటుంది. అయినా వారు జైళ్లలోనే ఉన్నారు, ఉంటారు. గౌరవంగా జీవించే హక్కు, ఉద్యోగం చేసే హక్కు, స్వేచ్ఛా సంచారం, స్వేచ్ఛా హక్కులు వీరికి వర్తించవు. విచారణ ఖైదీలకు ప్రాథమిక హక్కులను నిరాకరించిన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే హక్కును తాత్కాలికంగా నిరాకరిస్తే, పైగా ఇది కేవలం చట్టపరమైన హక్కు మాత్రమే అయినపుడు అందులో తప్పేంటి?

అయితే ప్రభుత్వం, పార్లమెంటు ఇలాంటి అతి ముఖ్యమైన చర్యలపైన సాగదీత ధోరణి అవలంభిస్తూ మన పవిత్రమైన చట్టసభల పరిరక్షణలో, ఎన్నికల ప్రక్రియను పరిశుద్ధి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నాయి. ఈ సంస్కరణ అమలు కాకుండా రాజకీయనాయకులు తమకు సాధ్యమైనంతవరకు అడ్డుకుంటున్నారు. ఇలాంటి అతి ప్రాముఖ్యం ఉన్న సంస్కరణ కోసం ప్రయత్నించే వారిపై బురద చల్లడానికీ వెనుకాడడం లేదు.

(సి) రాజకీయ పార్టీల్లో పారదర్శకతను పెంపొందించడం: రాజకీయ పార్టీలకు గుర్తింపు ఇవ్వడం, గుర్తింపు తొలగించడం! 1951 ప్రజా ప్రాతినిధ్యచట్టంలోని చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం ఎన్నికల సంఘం వద్ద రాజకీయపార్టీలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులోని 29(ఏ) అధికరణ ప్రకారం రాజకీయ పార్టీలు నమోదు చేసుకొనే దరఖాస్తులో చట్టపరంగా సమర్పించాల్సిన వాటిలో పార్టీ నియమావళి అతి ముఖ్యమైంది. ఆయా పార్టీల నియమావళులు తప్పనిసరిగా భారత రాజ్యాంగాన్ని, సోషలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యాన్ని అంగీకరిస్తూ, దేశ ఐక్యత, సార్వభౌమ్యాధికారం, సమగ్రతలకు అనుగుణంగా ఉండాల్సి ఉంటుంది.

ఇక రాజకీయపార్టీలు నమోదు సమయంలో భారత రాజ్యాంగాన్ని గౌరవించడం, ప్రజాస్వామ్య విలువలను పాటించడం వంటి వాటికి లోబడి ఉంటామని స్పష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది. **అయితే ఏ పార్టీ అయినా పై నిబంధనలను ఉల్లంఘిస్తే వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘానికి ఎలాంటి హక్కు లేకపోవడం గమనార్హం!** ఈ దృష్ట్యానే ఎన్నికల చట్టాన్ని సవరిస్తూ రాజకీయపార్టీల గుర్తింపును రద్దు చేసే అధికారాన్ని ఎన్నికల సంఘానికి దఖలు పర్చాలని కేంద్ర ఎన్నికల సంఘం సిఫారు్స చేసింది.

### పార్టీల అంతర్గత ప్రజాస్వామ్యం!

రాజకీయపార్టీలను నమోదు చేసుకోవడానికి ముందస్తు షరతు ఏంటంటే ఆయా పార్టీలు నిర్ణీత కాల వ్యవధిలో అంతర్గతంగా వివిధ పదవులు, కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం, నిర్ణయాలను ప్రజాస్వామ్య ప్రక్రియకు లోబడి తీసుకోవడం! అయితే కేంద్ర ఎన్నికల సంఘం రాజకీయపార్టీల అంతర్గత అంశాలపైదృష్టి సారించలేని స్థితి!

### రాజకీయ పార్టీల జమాపద్దుల్లో పారదర్శకత!

వ్యక్తిగతంగా అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై ప్రస్తుత చట్టం పరిమితి విధించింది కానీ రాజకీయ పార్టీల విషయంలో అలాంటిది ఏమీ లేదు. అంతేకాకుండా రాజకీయ పార్టీలు నిధుల సేకరణ, వ్యయం తీరును క్రమబద్ధీకరిస్తూ, బహుళ ప్రజా ప్రయోజనాలను ఆశించి వారి ఆదాయ, వ్యయాలను బహిర్గతం చేసే వ్యవస్థ లేదు. ఈ విషయంలో పారదర్శకత కోసం రాజకీయ పార్టీల ఆదాయ వ్యయాలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన చార్టెడ్ అకౌంటెంట్స్‌తో ఆడిట్ చేయించాలని ఈసీ ప్రతిపాదించింది. పైగా ఇలా ఆడిట్ చేసిన జమాపద్దులను బహిర్గతం చేయాలని సూచించింది.

### తిరస్కరణ హక్కు

ఎన్నికల బరిలో నిలబడ్డవారిలో ఏ ఒక్క అభ్యర్థి కూడా నచ్చకపోతే తిరస్కరణ హక్కును కల్పించాలని సామాజిక కార్యకర్తలు ఎంతో కాలంగా కోరుతూ వస్తున్నారు. నోటా పేరుతో ఓటేసే హక్కు కల్పించాలని కోరారు. 2013లో సుప్రీంకోర్టు వీరి డిమాండ్‌కు సానుకూలంగా స్పందిస్తూ తిరస్కరణను కూడా ఓ హక్కుగా కాకుండా కేవలం ఒక నిబంధనగా మాత్రమే ఉంచుతూ తీర్పు ఇచ్చింది.

### 'నన్ ఆఫ్ ద అబౌ' నోటా అవకాశం

ఈ విధంగా తిరస్కరణ హక్కు అమల్లోకి రావడంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో 'నన్ ఆఫ్ ద అబౌ' (నోటా) మీట వచ్చింది. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే, నోటా అన్నది తిరస్కరణ హక్కు కాదు. ఒకవేళ 99 మంది ఓటర్లు నోటాకు ఓటేసినా, మిగిలిన ఒక్క ఓటు పడిన అభ్యర్థిని ఎన్నికల సంఘం విజేతగా ప్రకటిస్తుంది. ఈ 99 ఓట్లు చెల్లనివిగా మాత్రమే ఎన్నికల సంఘం పరిగణిస్తుంది. అయితే ఈ నోటా అవకాశాన్ని వినియోగించుకున్నవారి వివరాలను గోప్యంగా ఉంచాలని ఎన్నికల సంఘం ప్రతిపాదించింది.

### వెనక్కి పిలిచే హక్కు:

1) అన్నా హజారే వంటి సామాజిక ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న ఎన్నికల సంస్కరణల్లో వెనక్కి పిలిచే హక్కు ఒకటి. దీని సారంలో వెనక్కి పిలిచే ప్రక్రియలో భాగంగా ఎన్నికైన ఎమ్మెల్యే, ఎంపీలను ఓటర్లు పదవీచ్యుతులను కావించే యంత్రాంగంగా ఉంటుంది. అయితే ఓడిపోయిన అభ్యర్థులు ఈ వెనక్కి పిలిచే హక్కును దుర్వినియోగం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికైన ప్రతినిధులు తమ పనితీరును చూపించే సమయం కూడా దొరికే అవకాశం ఉండదు.

### నిర్బంధ ఓటు!

ప్రతిసారి తెరపైకి వచ్చే మరో ఎన్నికల సంస్కరణ నిర్బంధ ఓటు! ఓటు వేయడానికి ప్రజల్లో ఉన్న నిరాసక్తత కారణంగా, ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లోని పరిస్థితుల దృష్ట్యా ఓటు హక్కు ఉన్నవారందరూ ఓటేయడాన్ని తప్పని సరి చేసే ప్రతిపాదనే నిర్బంధ ఓటు! అయితే నిర్బంధం, ప్రజాస్వామ్యం చెట్టపట్టాలేసుకొని పోజాలవు. అందువలన ఎన్నికల సంఘం ఓటు వేయడంపై చైతన్యాన్ని తీసుకొని వచ్చే కార్యక్రమాలను ప్రోత్సహించాలి. ఓటు హక్కు వినియోగించుకోవడంలో ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా 2010 నాటి నుంచి 22 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరగడాన్ని మనం గమనించవచ్చు. ఇక తాజా 2014 ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాల్లో ఓటింగ్ 80 శాతం మించి పోవడం జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న తాజా చర్యల ఫలితంగా అరవై సంవత్సరాల భారతదేశ ఎన్నికల చరిత్రలో ఇటీవలి ఓటింగ్ రికార్డు సృష్టించింది. అందుకనే ప్రోత్సహించడం, చైతన్యం తీసుకొని రావడం కన్నా నిర్బంధ ఓటు హక్కు వలన ఉపయోగం ఉండదని తేలుతోంది.

### ప్రస్తుతం ఉన్న మెజారిటీ విధానం

ప్రస్తుతం గెలుస్తు అభ్యర్థులకి మొత్తం ఆయా నియోజకవర్గాల్లోని మొత్తం ఓట్లలో పదిశాతం లేదంటే ఇరవై శాతం కూడా మించకపోవడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీంతో మెజారిటీ, మైనారిటీ భావనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగే ఎన్నికల్లో ఒకే ఒక నియోజకవర్గంలో నిలబడే అభ్యర్థులను ప్రత్యక్షంగా ఎన్నుకోవడం జరుగుతోంది. అదే రాజ్యసభ,

రాష్ట్రాల విధాన మండళ్ల విషయంలో ఎలక్టోరల్ కాలేజ్‌లోని సభ్యుల నిష్పత్తి ప్రకారం ఓటింగ్ ఉంటుంది. ఇక దేశంలో ఏదేని ఒక నియోజవర్గంలో ఎన్నికల పోటీలో ఉండే అభ్యర్థుల నుంచి ఆ నియోజక వర్గం ఓటరుగా ఒకరికి ఓటేసే అవకాశం ఉంటుంది. **పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరికైతే ఎక్కువ ఓట్లు వస్తాయో అతనే విజేతగా నిలుస్తాడు. గెలిచిన అభ్యర్థికి వచ్చిన ఓట్ల శాతంతో సంబంధం ఉండదు. నియోజకవర్గంలోని మొత్తం ఓట్లలో పూర్తి మెజారిటీ వచ్చిందనే దానితో సంబంధం ఉండదు. ఒకవేళ ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులకు సరిసమానంగా ఓట్లు వస్తే డ్రా ద్వారా విజేతను ఎంపిక చేస్తారు.** ఇలాంటి వ్యవస్థ ద్వారా కొన్ని ప్రయోజనాలున్నాయి.

- ఈ వ్యవస్థ ఎన్నుకొనే వారికి తేలిగ్గా ఉంటుంది.
- ఓట్ల లెక్కింపు తేలికగా ఉంటుంది.
- విజేత ఎవరో వెంటనే తెలిసిపోతుంది.
- వారికి నచ్చిన వారిని ఓటర్లు ఎంపిక చేసుకోవచ్చు.
- ప్రతి నియోజకవర్గంలో గుర్తింపు పొందిన ప్రతినిధిగా ఉంటూ వారి ఓటర్లకు బాధ్యత వహించడం జరుగుతుంది.
- ఆయా నియోజక వర్గాల్లో అభ్యర్థులు వారివారి బలబలాను తేలిగ్గా తెలుసుకోవడం సాధ్యమవుతుంది.
- ఈ వ్యవస్థ కారణంగా రాష్ట్రాల్లో, కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడడానికి వీలవుతుంది.

**నిష్పత్తి ప్రాతినిధ్య వ్యవస్థ!**

పైన ఉదహరించిన వ్యవస్థను వ్యతిరేకించేవారు నిష్పత్తి ప్రాతినిధ్య వ్యవస్థ రావాలని వాదిస్తారు. అయితే దీనికి సంబంధించిన వివరాలను ఏ మాత్రం బయటపెట్టకుండా వాదించడం విశేషం. 2014 ఎన్నికల తరువాత ఈ డిమాండ్ మరింత బలంగా వినవస్తోంది. మొత్తం ఓట్లలో ఇరవై శాతం పడ్డా, ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేని బీఎస్పీ వంటి పార్టీలు తాజాగా ఈ డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నాయి. చూడగా మరో గందరగోళ పరిస్థితి ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది.

ఈ విధానంలో అనేక రకాలున్నాయి. ఒక ఓటును బదిలీ చేయు నిష్పత్తి ప్రాతినిధ్య విధానం వీటిలో ఓకటి. రాజ్యసభ, రాష్ట్రాల విధాన మండళ్ల విషయంలో  ఎన్నిక ఇలా జరుగుతుంది.

ఎన్నికల ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయడం మరో ఆందోళన కలిగించే విషయం. 1994లో ప్రజా ప్రాతినిధ్యం చట్టానికి లోక్‌సభలో ఓ సవరణ ప్రతిపాదించడం జరిగింది. ఈ సవరణ.. మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేసే రాజకీయపార్టీలను హైకోర్టు స్థాయిలో ప్రశ్నించే వెసులుబాటు కల్పించాలని ప్రతిపాదించింది. అయితే 1996లో లోక్‌సభ రద్దు కావడంతో ఈ బిల్లు మూలన పడింది. అయితే కేంద్ర ఎన్నికల సంఘం ఈ బిల్లు అవసరాన్ని పేర్కొంటూ స్వేచ్ఛాయుతమైన ఎన్నికల నిర్వహణకు మత దురహంకారం అడ్డంకిగా  నిలుస్తుందని, దీని పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని వాదించింది. మత కల్లోలాలు జరగడానికి కారణమయ్యే ద్వేష పూరిత ఉపన్యాసాలను కూడా కఠినంగా అణచివేయాలని కోరింది.

**"పెయిడ్ న్యూస్"ని ఎన్నికల అక్రమంగా పేర్కొనే చట్ట సవరణ**

'పెయిడ్ న్యూస్' లేదా చెల్లింపు వార్తలు ఇటీవల కాలంలో మరీ విస్తారమై పోయాయి. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణలు ప్రతిపాదించింది. ఏదేని అభ్యర్థికి అనుకూలంగా "పెయిడ్ న్యూస్" రూపంలో ప్రచారం జరిగితే అలాంటి అభ్యర్థిని ఎన్నికల్లో పాల్గొనడానికి అనర్హుడిగా ప్రకటిస్తూ 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని నాలుగో భాగంలోని మూడో అధ్యాయం ప్రకారం ఎన్నికల నేరంగా పరిగణిస్తూ కనీసంగా రెండేళ్ల జైలు శిక్ష విధించాలనే సవరణను ఎన్నికల సంఘం ప్రతిపాదించింది.

**ఎన్నికల నేరాలకు శిక్షలను పెంచాల్సిందే!**

ఎన్నికల వేళ విపరీత ప్రభావాలకు, లంచాలకు గురిచేసే నేరాలను భారత శిక్షా స్మృతి కింద 171బి, 171సి సెక్షన్ల కింద నేరాలుగా పరిగణించడం జరుగుతుంది. ఈ నేరాలను తీవ్రమైన వాటిగా పరిగణించకపోవడంతో, ఈ చట్టంలోని నిబంధనలు నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. సెక్షన్ 171 హెచ్ ప్రకారం ఒక అభ్యర్థికి విజయావకాశాలను పెంపు చేసే ప్రోత్సహకాలు, వ్యయం నేరం కిందికి వస్తుంది. ఏది ఏమైనా ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణిస్తే కేవలం అయిదొందల రూపాయల జరిమానాతో సరిపెడతారు. అరవై సంవత్సరాల క్రితం అయిదొందలు రూపాయలంటే పెద్ద విషయమే అయినా, ఇప్పుడు అది నవ్వులాటగా మారిపోయింది.

ఈ శిక్షలన్నీ 1920 నాటివి. స్వేచ్ఛాయుతమైన ఎన్నికల నిర్వహణకు ఈ  సెక్షన్ల కిందకి వచ్చే నేరాలకు పాల్పడ్డవారికి కఠినమైన శిక్షలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. తద్వారానే నిర్దేశించిన ఎన్నికల లక్ష్యాలను చేరుకోవడం సాధ్యం అవుతుంది. ఎన్నికలకు ముందు ఆరు నెలల నుంచి ప్రభుత్వాలు సాధించిన వాటిపై ఇచ్చే వాణిజ్య ప్రకటనలను నిషేధించాల్సి ఉంది. ఈ నిషేధం నుంచి అత్యవసరమైన వరద, కరువు, ఆరోగ్య పథకాలు వంటి అత్యవసర సేవల గురించి తెలియచెప్పే ప్రకటనలను మినహాయించొచ్చు.

గత నాలుగు దశాబ్దాల్లో ఏడు జాతీయ స్థాయి కమిటీలు, కమిషన్లు ఎన్నికల సంస్కరణలపై అనేకానేక సూచనలు, సిఫార్సులు చేశాయి. ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి స్వయంగా కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలకు ఇవి అదనం. పైన చెప్పిన అన్ని సంస్కరణలు గత పది, ఇరవై సంవత్సరాలుగా ప్రభుత్వం వద్దపెండింగ్‌లో ఉండడం గమనార్హం. ఈ మధ్యలో రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో నానాటికీ నమ్మకం సన్నగిల్లుతోంది. ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లితే దాన్ని ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుంది. పరిస్థితులు మరింత దిగజారకుండా, నియంత్రణ పోకుండా చూడాలి. గోడపై రాత స్పష్టంగా ఉంది. మనం గంతలు తొలగించుకోవడమే చేయాల్సి ఉంది! ■

# ఎన్నికల సంస్కరణలు - ప్రజాస్వామ్య పటిష్ఠత

**భా**రతదేశంలో ఇటీవల జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికల విశిష్టత పట్ల ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు సంబరపడిపోతున్నారు. వారి సంబరాలకు కారణం-ఓటు హక్కుఅనేది అమల్లోకి వచ్చిన తర్వాత ఓటింగ్ శాతం అత్యధికంగా 66.4శాతం పెరగడం, తద్వారా ఇంత ఎక్కువగా ఓటింగ్‌లో ప్రజలు పాల్గొంటున్న ప్రజాస్వామ్య దేశాలజాబితాలో భారత్‌కూడా చేరడం. ఎన్నికల ప్రచారం సుదీర్ఘంగా, ప్రయాసపడుతూసాగినా మొత్తంమీద ప్రశాంతంగా జరిగింది. పద్ధతిగా, స్వేచ్ఛగా, సక్రమంగా జరిగింది...అంటే ఇది దేనికి సంకేతం? భారతదేశంలోని ప్రజాస్వామ్యం అంతర్గతంగా ఎంత శక్తివంతంగా ఉందో, ఆటుపోట్లకి తట్టుకుని తిరిగి సాధారణ స్థాయికి చేరుకోగలిగే సామర్థ్యం ఎంతగా ఉందో...వాటికి సంకేతం ఇది. భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలను సంక్షిప్తంగా ప్రస్తావిస్తూ, ఇంకా దీని పునాదుల పటిష్ఠతకు ఎటువంటి సంస్కరణలు అవసరమవుతాయో ఇక్కడ చర్చిద్దాం.

**ఎన్నికలు, ప్రజాస్వామ్య పునాదుల పటిష్ఠీకరణ**

స్వాతంత్ర్యానంతరం 1952లోజరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో వయోజన ఓటింగ్ ప్రవేశపెట్టిన తర్వాత అతివాద కమ్యూనిస్టులు, మితవాద జనసంఘ్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో పాల్గొనడానికి అనుమతి లభించింది. ఓటుహక్కు విస్తరణతో ఓటర్ల సంఖ్య పెరుగుతూ పోయింది. ఎన్నికల అనుభవంలేని కొత్త ఓటర్లు రాజకీయ ప్రక్రియలో భాగస్వాములవుతూ వచ్చారు. ఇక్కడ ఒక ముఖ్యవిషయం గమనించాలి. భారత్-పాక్ విభజనానంతరం జరిగిన హింసాకాండ నేపథ్యంలో కొత్త ఓటర్లు చేరుతూ పోవడమంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజకీయ వ్యవస్థలు ప్రమాదాన్నికొని తెచ్చుకున్నట్లే నని ఆందోళన చెందిన పరిస్థితులవి. అయితే తరువాత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరిపక్వమయిన తీరు పరిశీలిస్తే ప్రభుత్వపాలనకు సంబంధించిన వ్యవస్థలుకానీ, నాయకుడు-నియోజకవర్గ సంబంధాల మీద ఆధారపడిన వ్యవస్థలుకానీ స్వాతంత్ర్యానంతర భారత రాజకీయ సంస్కృతిలో పార్టీలను, ఎన్నికలలో భాగస్వాములుగా చేస్తూ పోయాయి. ఇక ఓటింగ్ ప్రక్రియ అన్ని సామాజిక వర్గాలకూ క్రమేణా పెరుగుతూ పోయింది.

అడుగడుగునా పేదరికం, నిరక్షరాస్యత...అయితేనేం...భారత్ ఒక స్వతంత్ర ఎన్నికల కమీషన్ పర్యవేక్షణలో చాలా పెద్దఎత్తున ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. చట్టంకూడా వారికి కనుచూపుమేరలో పోలింగ్‌బూతులుండే విధంగా ఏర్పాటుచేసింది. చివరకు ఎన్నికల ప్రచారాలమీద కూడా నిఘా ఉంచారు. అక్రమాలు జరిగినప్పుడు పోలింగ్‌ను అక్కడక్కడా ఆపడం అసాధారణమేమీ కాదు,అలాగే పోలింగ్‌ను మళ్ళీనిర్వహించడం కూడా.

**నమ్మకం, సామర్థ్యం, చట్టబద్ధత**

ఎన్నికల ప్రక్రియలోదక్కిన ప్రజాస్వామ్య ఫలాలు అదృష్టవశాత్తూ ప్రజాభిప్రాయానికి సంబంధించిన సమాచారం మనకు లభిస్తున్నందువల్ల దేశ జనాభాలోని పలు వర్గాల్లో ఎన్నికల సమర్థత పట్ల ఉన్న అవగాహనను పరిశీలించే అవకాశం మనకు దక్కింది. "మీరు వేసే ఓటువల్ల ఏదయినా ప్రభావం ఉందని అనుకుంటున్నారా ?" అని అడిగిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానాలను బట్టి చూస్తే వారి అవగాహన 1971లో 48.5 శాతం ఉండగా, 2004లో 67.5శాతం పెరిగింది. అవగాహనలేనివారు జనాభాలో ఐదోవంతు ఉన్నారు. ఇది 1971నుండి 2004వరకు స్థిరంగానే ఉంది. 1996, 2004లో కూడా ఈ అవగాహన ఎక్కువగా ఉన్నవారిలో పురుషులు, అగ్రకులాలవారు, ఉన్నత విద్యావంతులున్నారు. అలాగే షెడ్యూల్డు కులాలు, ముస్లింలు, క్రైస్తవులుకూడా ఉన్నారు. ఉత్సాహవంతులైన నాయకుల వల్ల, రాజకీయ ప్రేరణవల్ల, ఎన్నికల ప్రక్రియలో కొన్ని ప్రత్యేక నియోజకవర్గాల ఏర్పాటువంటివాటి వల్ల ఇది సాధ్యపడింది.

ఇటువంటిదే చట్టబద్ధత విషయంలో కూడా గమనించవచ్చు. ఇక్కడ ప్రశ్నను తల్లకిందులుగా అడగడం జరిగింది. పార్టీలు, ఎన్నికలు, శాసనసభలు, పార్లమెంటు..ఇవన్నీ ఉన్న రాజకీయ వ్యవస్థ

**సుబ్రతా కె.మిత్రా,** ఆచార్యుడు, రాజనీతి విభాగం, హెడెల్ బర్గ్ విశ్వవిద్యాలయం
e-mail : mitra@cori-heidelberg.de

కొనసాగాలనుకుంటున్నారా లేక దీని స్థానంలో మరో ప్రత్యామ్నాయలేవయినా బాగుంటుం దనుకుంటున్నారా? అన్నది ప్రశ్న. ఇది నిజంగా చిక్కు ప్రశ్నే. కాలేజీ చదువులుచదివిన యువతీ యువకులను ఎక్కువగా ఈ ప్రశ్న అడగడం జరిగింది. అయితే ఆశ్చర్యకరంగా ఇప్పుడున్న వ్యవస్థ చట్టబద్ధమైనదేనని 1971లో 43.4శాతం మంది చెప్పగా, 2004లో అది 72.2శాతంకి పెరిగింది. ప్రత్యామ్నాయాలు చూడడం మంచిదే అని చెప్పినవారు మొత్తం జనాభాలో 10శాతం మంది ఉన్నారు. దీన్ని ఇంకాస్తలోతుగా విశ్లేషిస్తే చట్టబద్ధత ఉందన్నవారిలో క్రైస్తవులు, పురుషులు, పట్టణప్రాంతాలవారు, యువతరం ఎక్కువగా ఉన్నారు.

**ఎన్నికల సంస్కరణల్లో విశేషమైనవి**

చట్టాలు, విధానాలు, వ్యవస్థలను దిగుమతి చేసుకున్న తర్వాత, మన అవసరాలకు తగ్గట్టుగా మనం మార్చుకోవడంతో మరింత పటిష్టమయ్యాయి. బహుళ సభ్యత్వ నియోజకవర్గాలను ఏకసభ్య నియోజక వర్గాలుగా మార్చుకున్నాం. బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలను కాపాడడానికి వారికి (షెడ్యూల్డు కులాలు, జాతులవారికి, స్త్రీలకు, ఆంగ్లోఇండియన్లకు) ప్రత్యేకంగా రాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్రాలకుకూడా సమాన ప్రాతినిధ్య పద్ధతి ప్రవేశపెట్టాం. 1985 లో ఫిరాయింపుల నిరోధక చట్టానికి సవరణలు తెచ్చాం. ఓటింగ్ వయస్సు పరిమితిని 21నుంచి 18కి తగ్గించుకున్నాం. స్థానిక స్థాయిలో స్త్రీలకు మూడోవంతు ప్రాతినిధ్యం కల్పించాం.

ఎన్నికల నిర్వహణను మెరుగుపరచుకోవడానికి ఎప్పటికప్పుడు సంస్థాగతంగా చాలాకృషి చేస్తున్నాం. సంయుక్త పార్లమెంటరీ కమిటీలు, తార్కుండే కమిటీ, గోస్వామి కమిటీ, ఎన్నికల సంఘం సిఫార్సులు... ఇవన్నీ ఎన్నికల నిర్వహణలో ప్రశంసనీయమైన మార్పులు తెచ్చాయి. అన్నింటిలోకి ప్రముఖంగా చెప్పుకోదగినది 1971లో ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టిన నమూనా ప్రవర్తనా నియమావళి. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అప్పటినుండి ఎప్పటికప్పుడు వినూత్నంగా దీనిని సవరిస్తూ అమలుచేసుకుంటూ పోతున్నాం. ఇవి సత్ఫలితాలనిస్తున్నాయి. అయితే ఇంకా సంస్కరణలకు అవకాశం, అవసరం ఉంది.

**హింసా రాజకీయాలు, సంస్కరణలు :**

2014లో జరిగిన ఎన్నికలనే చూద్దాం.9 దశలలో నిర్వహించుకున్నాం. ఎందుకు? భారీ ఎత్తున జరిగే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి సాయుధ దళాలను, రక్షకదళాలను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి తరలించడానికి వీలుంటుందని.అసలు ఇంత రక్షణ ఎందుకు? ఛత్తీస్‌గఢ్‌లో పట్టపగలే నక్సలైట్లు చంపిన పారామిలిటరీ దళాలను పోలీస్‌స్టేషన్ బయట వరుసగా పేర్చాల్సివచ్చింది. నక్సలైట్లు ఎన్నికలను బహిష్కరించారు. దాని ఫలితంగా ఈ హింస. ఆయుధాలు ఎత్తుకుపోవడానికి, స్థానిక ప్రాబల్యం పెంచుకోవడానికి వారు తరచుగా ఇటువంటి దాడులకు పాల్పడుతుంటారు. కాశ్మీర్‌వంటి ప్రాంతాల్లోనే కాదు, ఇంకా చాలాచోట అదీ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో ప్రజల అభిప్రాయసేకరణ భద్రతా దళాల రక్షణలో జరగడం హాస్యాస్పదంగా కనిపించే వాస్తవం.

ఎన్నికల్లో జరిగే ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని అందరూ కోరుకుంటున్నారు. మూడు “ఎం”లు (మనీపవర్–ధనప్రాబల్యం, మజిల్‌పవర్–కండబలం, మాఫియాల ఆగడాలు)తొలగించాలని ఒక మేధావి సూచించారు. ఇవిగాక నాలుగు “సి”లను (కరప్షన్–అవినీతి, క్రిమనలైజేషన్–నేరపూరిత రాజకీయాలు, కాస్టీయిజం–కులతత్వం, కమ్యూనలిజం–మతతత్వం) నిర్మూలించాల్సిన అవసరముంది. అలాగే ఎన్నికల నిర్వహణకు అవసరమయిన సిబ్బందిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి అరువు తెచ్చుకోకుండా దానికి సొంత సుశిక్షితులయిన సిబ్బంది అవసరం. అలాగే అభ్యర్థులకు, పార్టీలకు నిబంధనావళి జారీచేసినా మార్క్సిస్ట్ ప్రభావం ఉన్నచోట వాటి ఫలితం శూన్యం. నక్సలైట్లకు స్థానికంగా రాజకీయనాయకులతో పరోక్షంగా ఉండే సంబంధాలను తెంచడానికి ప్రయత్నించాలి. అలాగే “ఆకలి–తిరుగుబాట్లకు కారణం” అనే అర్థసత్యానికి న్యాయస్థానాలతో సహా అందరూ స్వస్తి చెప్పాలి. శాంతి భద్రతల పర్యవేక్షణను స్థానిక పంచాయతీలకు అప్పగించాలి.

పార్టీలకు, అభ్యర్థులకు జారీచేసిన ఎన్నికల నియమావళికి ఎటువంటి చట్టబద్ధత లేదు.ఒక్కోసారి ఎన్నికల సంఘం కూడా పరిధికిమించి వెడుతున్నదనిపిస్తుంటుంది. **జర్మనీలోలాగా నిబంధనావళికి చట్టబద్ధత కల్పించాలి. నిర్వహణా యంత్రాంగం ఎన్నికల కమిషన్‌కు సొంతంగా ఉండాలి.**

**ముగింపు**

వలసపాలననుంచి స్వతంత్రదేశంగా అవతరించిన వెంటనే తొలిదశ ఎన్నికలలో ప్రజలు ఎక్కువగా పాల్గొనేలా సమాజంలోని ఉన్నతవర్గాలు ప్రయత్నించాయి. ఆతరువాత ఆ కృషిని తదుపరి ఎన్నికలనుంచి ఇతర వర్గాలన్నీ కొనసాగించాయి. తత్ఫలితమే ప్రజలు పెద్దఎత్తున ఎన్నికలలో పాల్గొనడం. అయితే స్వతంత్రం రాగానే జరిగిన మొదటి ఎన్నికలలో దీనివల్ల కాంగ్రెస్ ఆధిపత్యం కనిపించగా, 1967 ఎన్నికలలో తొలి సంకీర్ణఛాయలు ప్రస్ఫుటంగా కనిపించాయి. 1971లో నియంతృత్వం పొడసూపినా 1977లో తిరిగి ప్రతిపక్షపార్టీల కూటమి విజయం సాధించింది. 1989నుంచి బహుళ పార్టీలు, సంకీర్ణ రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. బ్రిటీష్‌వలసపాలనలో 1880లో ప్రజాస్వామ్య పాలనకు పడిన తొలి అడుగులు ఇప్పుడు ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ, సాధికార వ్యవస్థగా రూపాంతరం చెందాయి. అంటే భారత ఓటర్ల వ్యక్తిగత అభిప్రాయాలతోకూడిన సామూహిక ఎంపికను రాబట్టడంలో ఈ వ్యవస్థ అత్యంత విశ్వసనీయతను సాధించింది. ■

# ఎన్నికల్లో మహిళల ప్రాతినిధ్యం

చట్టసభలలో మూడవ వంతు స్థానాలు మహిళలకు కేటాయించాలనే ఉద్దేశ్యంతో రూపొందించబడిన మహిళా రిజర్వేషన్ బిల్లు 2010లో రాజ్యసభ అమోదం పొందినప్పటికీ నేటికీ చట్టరూపం సంతరించుకోలేదు.

పంచాయతీలలో సగం స్థానాలు మహిళలకు కేటాయించాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన రాజ్యాంగ 110వ సవరణ బిల్లు. పురపాలక సంఘాలలో మూడవ వంతు స్థానాలు మహిళలకు రిజర్వు చేయుటకు రూపొందించిన రాజ్యాంగ 112వ సవరణ బిల్లు వంటి ఎన్నికల సంస్కరణలు నేటికీ  ఇంకా అమలు కాలేదు. నిజానికి భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి ఎన్నికల సంస్కరణలు స్త్రీ జాతికి మేలు చేకూరుస్తాయా? రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్య పెంచటంఎలా? మొదలైన అంశాలను చర్చించడమే ఈ వ్యాసం ఉద్దేశ్యం.

ఈ విషయంలో భారతదేశం రికార్డు ఏమంత గొప్పగా ఏమీలేదు. ఐక్యరాజ్యసమితి భారతదేశానికి మొత్తం 187 దేశాలలో లింగబేధ సూచికను అనుసరించి, 2012లో 134వ స్థానం కేటాయించింది. దీనిని వివిధ గణాంకాలు సమర్థిస్తున్నాయి. 2011లో దేశంలో నిర్వహించిన జనాభా లెక్కలు ప్రతి వేయి మంది మగవారికి 940 స్త్రీలు మాత్రమే ఉన్నారని సూచిస్తున్నాయి. దీనికి కారణం గర్భిణులకు లింగ నిర్ధారణ చేసి గర్భవిచ్ఛిత్తికి పాల్పడటం, బాలికలను బాల్యదశలోనే అంతమొందించటం, బాలికలను నిర్లక్ష్యం చేయటం వంటివి పేర్కొనవచ్చును. పురుషులతో పోల్చి చూస్తే (82శాతం) మహిళలో అక్షరాస్యత కేవలం 65శాతం మాత్రమే.

మహిళలపై ఇటీవల చోటుచేసుకున్న భయం గొలిపే లైంగిక దాడులు దేశ పౌరులలో భీతి కలిగించాయి. నేరాలకు సంబంధించిన గణాంకాలను అనుసరించి 2012లో 2,28,650 అత్యాచారాలకు సంబంధించిన ప్రాథమిక సమాచార నివేదికలు నమోదయ్యాయి. దేశంలో ప్రతి వేయి మంది మహిళల్లో అత్యాచార కేసులు 0.39గా నమోదైంది. అమెరికాతో పోలిస్తే ఈ రేటు (0.54) భారతదేశంలోనే తక్కువ. మహిళలపై జరిగిన అకృత్యాలు విషయంలో భారతదేశంలో చాలా కేసులు నమోదు కావడంలేదు. కేసులు నమోదుకాకపోవడానికి బాధితుల పోలీసులను ఆశ్రయించకపోవడం, ఆశ్రయించినా పోలీసులు నేరాలను నమోదు చేయకపోవడం కారణాలు. ఉదాహరణకు అత్యాచార కేసులను పోలీసులు సామాన్యంగా పరస్పరాంగీకారంతో జరిపిన శృంగారంగా భావించి నమోదు చేయకపోవచ్చు. మహిళలు అపహరణకు గురైతే ఎవరితోనే వెళ్ళిపోయినట్లు పరిగణించి కేసు నమోదు చేయకపోయే వీలుంది. ఒక అధ్యయనం ప్రకారం రాజస్థాన్‌లో 50శాతం లైంగిక వేధింపుల కేసులనూ, 53శాతం గృహహింస కేసులను బాధితురాలు తరపున ఎవరో ఒక మగవారు  పోలీసు స్టేసన్‌లో ఫిర్యాదు చేస్తేనే కేసు నమోదు చేశారు. (బెనర్జీ ఇతరులు, 2012), అంతేగాక, భారతదేశ అత్యధికంగా ఎ న్నికైన మహిళలు గల దేశంగా ప్రపంచంలో కీర్తించబడుతోంది. 1993లో తీసుకువచ్చిన పంచాయతీరాజ్ రాజ్యాంగ సవరణ మహిళలకు ప్రాధాన్యతనిచ్చింది. పంచాయతీరాజ్ సవరణ ద్వారా రాష్ట్రాలలో పంచాయతీ సమితుల్లో జిల్లా పరిషత్ లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఏర్పరచాలని స్పష్టం చేసింది. ఈ పంచాయతీరాజ్ సంస్థలలో మూడవ వంతు స్థానాలు, పంచాయతీరాజ్ సంస్థల అధ్యక్షుల పదవులలో మూడవవంతు స్థానాలు మహిళలకు కేటాయించాలి. తద్వారా రాజకీయాలలో మహిళ ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఎటువంటి రిజర్వేషన్ లేకుండానే గత మూడు దశాబ్దాలుగా విధాన సభలలో కేవలం 59శాతం మాత్రమే మహిళలున్నారు.

పెరిగిన మహిళల రాజకీయ ప్రాతినిధ్యం వారిపట్ల నేరాలను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి? ఈ విషయం తెలుసుకోవడానికి, నేనూ నా సహరచయితలు దేశంలో వివిధ సమయాలలో జరిగిన పంచాయతీరాజ్ ఎన్నికలు వివరాలను సేకరించాం. ఉదాహరణకు పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో 33శాతం సీట్లు , 1993లోనే రిజర్వు చేసింది. తత్సంబంధమైన రాజ్యాంగ సవరణకు ముందే ఈ కేటాయింపులు జరిగాయి. అయితే బీహార్ మాత్రం మొట్టమొదటి పంచాయతీ ఎన్నికలు 2001లో జరిగాయి. పంచాయతీ ఎన్నికల్లో ఇతర వెనుకబడిన కులాలకు సంబంధించిన కోర్టు వాజ్యం కారణంగా ఈ ఆలస్యం జరిగింది.  జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో సమాచారం

**లక్ష్మీ అయ్యర్**

అసోసియేట్ ప్రొఫెసర్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్.   e-mail : liyer@hbs.edu

వినియోగించి ప్రతి రాష్ట్రంలో ఎన్నికల ముందు తరువాత పంచాయతీ రాజ్ సంస్థలలో హెచ్చు సంఖ్యలో మహిళలకు ప్రాతినిధ్యం లభించిన చోట మహిళల పట్ల జరిగిన నేరాలను విశ్లేషించడం జరిగింది. ఆశ్చర్యంగా, మహిళలు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడంతోపాటు వారిపట్ల జరిగిన నేరాలలో 26శాతం పెరుగుదల కన్పించింది. నమోదైన కేసులలో అత్యాచారాల కేసులు 11శాతం, అపహరణ కేసులు 12శాతం పెరిగాయి. అంతగా అనుభవం లేని మహిళా నాయకులు ఎన్నికల ఫలితంగా ఒక వేళ శాంతి భద్రతలు దిగజారాయా అని ఆలోచిస్తే, అవేమీ కాదని తేలింది. పురుషుల పట్ల జరిగిన నేరాలలో ఎంతమాత్రం పెరుగుదల కన్పించలేదు. అపహరణ కేసులను మహిళలు, పురుషులు జరిగిన బాధితులకు వేరు వేరుగా నమోదు చేస్తే, అలాగే తటస్థ నేరాలలో (ఆస్తి సంబంధిత) కూడా ఎటువంటి పెరుగుదల కన్పించలేదు. పంచాయతీరాజ్ సవరణ అమలు తరువాత హత్య కేసుల సంఖ్యలో పెరుగుదల కన్పించలేదు. పైగా ఇటువంటి నేరాలలో తగ్గుదల కన్పించింది.

మహిళల పట్ల నేరాల సంఖ్య పెరగడం కాక, ఫిర్యాదయ్యే నేరాల సంఖ్య ఎందుకు పెరిగిందో తెలుసుకోవడానికి రాజస్థాన్‌లో నిర్వహించిన బాధితుల సర్వే ఫలితాలను విశ్లేషించవలసి ఉంటుంది. సర్వేలో భాగంగా మహిళలను గత రెండేళ్ళలో ఎపుడైనా నేరాలకు గురయ్యారా అని ప్రశ్నించడం జరిగింది. మహిళల ఆధీనంలో ఉన్న పంచాయతీలు, తత్తిమా పంచాయతీలతో పోల్చి చూస్తే నేరాలలో కక్షసాధింపు చర్యలకు గురైన రేట్లలో పెద్ద తేడా కన్పించదు. మహిళల అధీనంలో ఉన్న గ్రామాలలో స్త్రీలు నేరం జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించారని సర్వేలో తెలిసింది. సర్వేలో పాల్గొన్న పురుష శాంపిల్స్ నుంచి ఇటువంటి స్పందన కరువైంది. స్థానిక మహిళా నాయకులు సమక్షంలో పోలీసులు స్పందించే తీరులో మార్పు గోచరించినట్లు సాక్ష్యాధారాలున్నాయి. జాతీయ స్థాయిలో జరిపిన సర్వేలో పోలీసులతో మహిళలు, పురుషులు జరిపిన సంభాషణలు విశ్లేషించి చూస్తే మహిళల నిర్వహించే పంచాయితీలలో గల గ్రామాలలోని స్త్రీలు పోలీసుల వారితో జరిపిన లావాదేవీలలో సంతృప్తి వ్యక్తం చేశారు. లంచాలు చెల్లించవలసిన అవకాశాలు బహు తక్కువ. పురుషులు కూడా దాదాపుగా ఇదే అనుభవాన్ని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో మహిళలపై జరిగిన నేరాలలో ముఖ్యంగా అపహరణ కేసులలో, అరెస్టయిన వారి సంఖ్య 31శాతం పెరిగింది. ఇటువంటి కేసులలో న్యాయం జరగాలంటే ఇది ఒక ముఖ్యమైనటువంటి తొలి అడుగు. పంచాయతీరాజ్ సంస్థలకి పోలీసు వ్యవస్థపై ఎటువంటి అధికారం చెలాయించే అవకాశం లేదని గ్రహించాలి. పంచాయతీరాజ్ సంస్థలకు కేటాయించిన విధులలో శాంతిభద్రతలు కాపాడటం అనే విధి లేదు. పోలీసు వ్యవస్థకు బడ్జెట్‌కేటాయింపులు, పోలీసు నియామకాల నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే.

రాజకీయ పదవులలో మహిళలను నియమించడం వలన మహిళలతో బాటు సమాజానికే ప్రయోజనం చేకూరుతుంది. దేశం చట్టసభలలోని హెచ్చు సంఖ్యలో మహిళలను అనుమతించడం వలన శిశు మరణాల సంఖ్య తగ్గడంతోబాటు, ప్రాథమిక విద్యను విజయ వంతంగా పూర్తి చేసే వారి సంఖ్య పెరిగింది. బ్రెజిల్‌లో మహిళా మేయర్లు చేపట్టిన చర్యల కారణంగా శిశుమరణాలు తగ్గాయి.

ఈ సత్ఫలితాలు నేపథ్యంలో మనం ప్రశ్నించవలసింది ఏమంటే మొదటగా కేవలం కొద్దిమంది మాత్రమే మహిళా ప్రజాప్రతినిధులు ఎందుకు ఉన్నారు? వీరి సంఖ్య పెరగాలంటే చేపట్టవలసిన చర్యలేవి? గత కొద్దికాలంగా మహిళా ఓటర్లు ఎన్నికలలో పాల్గొంటున్నారు. 1962లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 46.6శాతం మహిళలు, 63.3 శాతం పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2014 ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళలు శాతం పురుషులతో పోలిస్తే కేవలం 1.46శాతం మాత్రమే. ఎక్కువ తొమ్మిది రాష్ట్రాలలో కేంద్ర పాలిత ప్రాంతాలలో పురుషుల కన్నా ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో మహిళలే ఎక్కువ. 1962లో 6.3శాతం నుండి 2014లో 11.3శాతానికి లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. మహిళల రాజకీయ ప్రాతినిధ్యానికి ఎన్నికలలో అభ్యర్థులుగా నిలుచోవడమే పెద్ద అడ్డంకిగా మారింది.

1980 నుంచి 2013 వరకు లభించిన శాసనసభ ఎన్నికల సమాచారాన్ని విశ్లేషిస్తే శాసనసభ్యులలో కేవలం 59శాతంమంది మాత్రమే మహిళలు మొత్తం ఎన్నికల బరిలో నుంచున్నా వారిలో కేవలం 4.7శాతం మంది మాత్రమే మహిళలు. ఇంకో మాటలో చెప్పాలంటే మహిళ అభ్యర్థులకే విజయావకాశం ఎక్కువ. అమెరికాలో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం మహిళలు తమను తాము మంచి రాజకీయ అభ్యర్థులుగా పరిగణించుకునేవారు రాజకీయాలను పోటీ చేయదగ్గ రంగంగా పెద్దగా భావించరు. అంతేగాక మహిళలు ఇతరాలను ఎన్నికలలో అభ్యర్థులుగా పోటీ చేయడాన్ని ప్రోత్సహించారు.

అయితే భారతదేశంలో మహిళలు ఎన్నికలు, రాజకీయాల్లో పాల్గొనడానికి వెనుకంజవేస్తున్నారు? వివిధ రాజకీయ పార్టీలు నాయకులతో జరిపిన ఇంటర్వ్యూల ద్వారా తేలిందేమంటే ఒక అభ్యర్థిని ఎంపిక చేయాలంటే మొట్టమొదటి అర్హత ఎన్నికలలో గెలుపు సామర్థ్యం. దీనితోపాటు అభ్యర్థికి వ్యక్తిగత గుర్తింపు, పార్టీకి అందించిన సేవలు, ఆర్థిక వనరులు, సాటికులంలో గుర్తింపు, పార్టీలో అంతర్గత తోడ్పాటు ఎంతో ముఖ్యం. విజయావకాశాలే అర్హత అయితే, మహిళలు ఎన్నికల సంగ్రామంలో గెలిస్తే మరింత మంది మహిళలు తర్వాత జరిగిన ఎన్నికల గోదాలోనికి దిగాలి. నిజ జీవితంలో ఇది జరుగుతుందా?

నేను, నా సహ రచయితలు విధాన సభ ఎన్నికలలో విజయం పొందిన మహిళా అభ్యర్థులు, పరాజయం పాలైన మహిళలు నియోజకవర్గాలలో తర్వాత ఎన్నికలలో మహిళ ఆఅభ్యర్థులు ఏ మేరకు పాల్గొన్నారని విశ్లేషించాము. ఏ ప్రదేశాలలో మహిళా అభ్యర్థులు గెలుపొందారో ఆ ప్రదేశాలను ఇతర ప్రదేశాలతో పోల్చిచూస్తే ఎంతో తేడా కన్పడే వీలుంది. ఈ ప్రదేశాలు మహిళలపట్ల స్నేహభావం

ప్రకటించడం, విద్యాసంబంధమైన విషయాలలో ముందంజవేయడం వంటి ఫలితాలు కన్పడే వీలుంది. మహిళల విజయం ప్రభావం ఏ మేరకు ఉంటుంది అనే విషయాన్ని లోతుగా పరిశీలించడానికి కేవలం 5శాతం కన్నా తక్కువ మెజార్టీతో గెలిచినా అభ్యర్థులను అధ్యయనం చేయడం జరిగింది. ఏమిటంటే ఈ నియోజకవర్గాలలో చాలా అంశాల సారూప్యత ఉండాలి. తక్కువ ఓట్ల మార్జిన్‌తో గెలిచేందుకు కొన్ని తక్షణ కారణాలు దోహదపడతాయి.

మహిళా అభ్యర్థుల గెలుపు తదనంతర ఎన్నికలలో మహిళలు ఎక్కువగా బరిలోకి దిగడానికి వీలుకల్పిస్తుంది. తక్కువ మార్జిన్‌తో గెలిచిన మహిళా అభ్యర్థుల నియోజకవర్గాలలో ఈ అవకాశం 79శాతం ఉంటుంది. ఏ నియోజకవర్గాలలో మహిళలు స్వల్పతేడాతో ఓడిపోతారో, అక్కడ మహిళా అభ్యర్థులు మళ్లీ బరిలోనికి దిగే అవకాశం 62శాతం మాత్రమే మగవారితో పోలిస్తే స్వల్పతేడాతో మహిళలు ఎన్నికల్లో గెలిస్తే ప్రధాన పార్టీలు మహిళలను బరిలోనికి దించే అవకాశాలు 19.5శాతం నుంచి 28.5శాతం పెరుగుతాయి.

గత ఎన్నికలలో మహిళా అభ్యర్థులు గెలిచినట్లయితే వారు తిరిగి ఎన్నికల బరిలోనికి దిగే అవకాశాలుంటాయి. మహిళలు లేదా పురుషులు గత ఎన్నికలలో ఎవ్వరు గెలిచినా కొత్తగా ఎన్నికలలో పాల్గొనే మహిళల శాతం కేవలం 4.8శాతం మాత్రమే. స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోనికి దిగేవారి సంఖ్య స్వల్పంగా పెరిగింది. తద్వారా తేలిందేమంటే మహిళల ఎన్నికల విజయం వలన హెచ్చు సంఖ్యలో మహిళలు ఎన్నికలలో పాల్గొనరని తెలుస్తోంది.

ఈ ఎన్నికలలో గెలుపొందిన తర్వాత తదుపరి వచ్చే ఎన్నికలు వారి విజయావకాశాలలో మార్పులు తీసుకువస్తాయా? అలా జరిగేందుకు అవకాశం లేదనిపిస్తోంది. తదుపరి ఎన్నికల్లో వారి విజయావకాశాలు 6శాతం సన్నగిల్లే అవకాశం ఉంది. ఎన్నికలలో మహిళలు గెలిచినంత మాత్రాన ఓటుహక్కు వినియోగించుకునే ప్రజల సంఖ్యలో పెద్ద తేడా కన్పించలేదు.

పట్టిక -1

తదుపరి ఎన్నికలపై మహిళల విజయం తాలూకు ప్రభావం

| **తదుపరి ఎన్నికల ఫలితం** | **పరాజయం పొందిన మహిళలు** | **గెలుపొందిన మహిళలు** | **తేడా శాతం** |
|---|---|---|---|
| మహిళ అభ్యర్థి | 61.8 | 79.4 | 17.6 |
| మహిళా అభ్యర్థులు | 10.9 | 13.0 | 2.2 |
| ప్రధానపార్టీ అభ్యర్థులలో మహిళలుభాగం | 19.5 | 28.5 | 8.9 |
| స్వతంత్ర అభ్యర్థులలో మహిళలభాగం | 5.4 | 6.3 | 0.9 |
| కొత్త మహిళా అభ్యర్థులు (మొత్తం అభ్యర్థులలో వీరి భాగం) | 4.8 | 4.8 | 0.1 |
| మహిళా ఓటర్ల హాజరు | 60.1 | 59.0 | -1.1 |
| పురుష ఓటర్ల హాజరు | 67.2 | 67.0 | -0.2 |
| ఎన్నికలలో గెలుపొందిన మహిళలు | 30.0 | 24.3 | -5.7 |
| మొత్తం పోటీచేసిన ఎన్నికల | 207 | 204 | |

పైన చర్చించిన విధంగా, మహిళల ఎన్నికల విజయం స్ఫూర్తితో ఓటరు ప్రవర్తనలో ఎటువంటి తేడా ఉండదు. లేక వీరి విజయం కారణంగా కొత్త మహిళా అభ్యర్థులు రాజకీయాల లోనికి పెద్ద మొత్తంగా వచ్చే అవకాశం లేదు. శాసనసభలలో కొన్ని స్థానాలు మహిళలకు కేటాయించినట్లయితే ఎన్నికల బరిలో దిగే మహిళా అభ్యర్థుల సంఖ్య పెరిగేదెలా? అదే ప్రశ్న ఉదయిస్తుంది. పాలనలో ప్రత్యేకంగా అట్టడుగు స్థాయి సంస్కరణలు, పంచాయతీరాజ్ సంస్కరణలు, ఏ మేరకు పై స్థాయిలలో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించేందుకు దోహదపడతాయి?

ప్రతి రాష్ట్రంలోను పంచాయతీరాజ్ నిబంధనలు అమలైన తరువాత అంతకు ముందు జరిగిన విధానసభ ఎన్నికలను పరిశీలించిన తరువాత తేలిందేమంటే శాసనసభ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల నుంచి పోటీ చేసే మహిళా అభ్యర్థుల శాతం పంచాయతీరాజ్ నిబంధనల అమలుతో 1.43 పెరిగింది. ఈ పెరుగుదల 1.3శాతంతో జాతీయ ప్రాంతీయ పార్టీలు బరిలోగల ప్రధాన రాష్ట్రాలలో ప్రముఖంగానే ఉంది అయితే ఇది అన్ని పార్టీలనూ, స్వతంత్ర అభ్యర్థులను పరిగణనలోనికి తీసుకుంటే అంతప్రాముఖ్యం కాదు. (0.74శాతం) ముఖ్యంగా జాతీయ పార్టీల అభ్యర్థులలో పెరుగుదల 35శాతంగా ఉంది. జాతీయ రాష్ట్రాలలోని ప్రధాన పార్టీల అభ్యర్థుల పెరుగుదల 46శాతంగా ఉంది. దీనికి కారణం కొత్తగా బరిలోకి దిగే మహిళా అభ్యర్థులే. ఈ ఫలితాలను బట్టి చూస్తే ప్రభుత్వంలోని ఒక స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు చేస్తే మరో స్థాయిలో మహిళల అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది.

మొత్తంమీద భారతదేశంలో ఎన్నికల సంస్కరణలపై జరిపిన విశ్లేషణను అనుసరించి వివిధ రాజకీయ పదవులను మహిళలు ఆక్రమించడం ద్వారా ముఖ్యంగా మహిళలపట్ల జరిగే నేరాలపై తగిన ప్రభావం పడుతుంది. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య నియమాలను అనుసరించి ప్రస్తుతం మహిళల ప్రాతినిధ్యం తగినంతగా లేకపోవడం సరికాదు. అధ్యయనం ప్రకారం ఎన్నికల బరిలో పోటీ చేయడం వారి ప్రాతినిధ్యానికి ఒక పెద్ద అవరోధంగా నిలిచింది. అంతేగాక ఎన్నికైన మహిళల స్ఫూర్తితో మరింత మంది మహిళలు రాజకీయాలలోనికి రావడం అరుదుగా జరుగుతుంది. మనకు కొన్ని ప్రశ్నలకు ఇంకా సమాధానం దొరకాల్సిఉంది. అవేమంటే : రాజకీయ పదవులకు మహిళలు ఎన్నిక కానప్పటికీ మహిళా సానుకూల విధానాలు రూపొందించే వీలుందా? ఏ విధంగా వివిధ రాజకీయ పక్షాలను ఎక్కువ మంది మహిళలను ఎన్నికల బరిలో దిగేలా ప్రోత్సహించాలి? రాజకీయాలలో మహిళల ఎదుగుదలను / ప్రాతినిధ్యాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం ఎలా? పంచాయతీ రాజ్ సంస్కరణలలో మహిళలకు కొన్ని స్థానాలు కేటాయించినట్లు రిజర్వేషన్ల ద్వారా రాజకీయాలలో ఉండాల్సినంతగా లేని మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించి, మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించవచ్చును. ■

# ఎన్నికల సంస్కరణలు - నిన్న - రేపు

**ఈ కింది అంశాలు మీకు ఏమి గుర్తు చేస్తున్నాయి?**

"మన కీర్తి కిరీటాలను ఇప్పుడు పక్కన వదిలి ప్రస్తుతం ఉన్న పరిస్థితులను సమీక్షించడం అత్యవసరం. నియమబద్ధ మరియు స్వేచ్ఛాయుత ఎన్నికల మూలాలను సవాలు చేస్తున్న ప్రమాదకర పరిస్థితులు నేడు ఆందోళన కలిగిస్తున్నాయి.

ఎన్నికల్లో ధనం, కండబలం సంపూర్ణంగా ఆమోదం పొందిన ప్రజాస్వామ్య విలువలు మరియు సంప్రదాయాలను మూలనపెట్టి అవినీతి మయం చేయడం, వేగంగా నేరమయమవుతున్న రాజకీయాలు బూత్‌ల ఆక్రమణ, రిగ్గింగ్, హింస వంటి దురాచారాలను మితిమీరి ప్రోత్సహించడం' అధికార యంత్రాంగం మరియు ప్రసారా సాధనాల వంటి అధికారాల దుర్వినియోగం' సరదారాయుళ్ళు నిర్లక్ష్య ఎన్నికల అభ్యర్థులుగా మారడం వలన పెరుగుతున్న కీడు వంటివి మన ప్రధాన ఎన్నికలు సమస్యలు. తక్షణ దిద్దుబాటు చర్యలు ప్రస్తుతావసరం లేదంటే వ్యవస్థ నిట్టనిలువునా కుప్పకూలడం తథ్యం.

ఎన్నికల సంస్కరణలు ఒక నిరంతర ప్రక్రియగా అర్థం చేసుకోవాలి. కాని ఇంతవరకు ఈ విషయంలో చేసిన ప్రయత్నాలేవీ ఆ సమస్య అంచును కూడా తాకలేదు. అవి నిష్ఫలంగా కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో తీసుకున్న ఓటింగ్ వయస్సు తగ్గింపు మరియు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం వంటి చర్యలు నిస్సందేహంగా శ్లాఘనీయమై ఆ చర్యల అంతర్లీన మూల సూత్రాలు తప్పనిసరిగా అభినందనీయమే కానీ ఎన్నికల రంగంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడినాయి.

**ఈ భావాలకు అర్థమేమిటి?**

అంశాల్లో సమకాలీనత్వం ధ్వనిస్తోందా? అలా అయితే, మీ నిర్ణయంలో తప్పొప్పులు రెండు వున్నాయి. ఈ విషయాలన్నీ నేటికీ అలాగే వుండటం వల్ల అది ఒప్పు అయితే తప్పు ఎందుకంటే వీటిని ఎన్నికల సంస్కరణల సంఘం అని అధికారికంగా పిలవబడిన గోస్వామి కమిటీ నివేదిక రూపంలో ఒక పావు శతాబ్దం క్రితమే అంటే మే 1990లోనే ఎత్తి చూపినప్పటికి పరిష్కారం లేదు. ప్రత్యేకించి 1967 తర్వాత ఎన్నికల సంస్కరణల కోసం డిమాండ్ మరింత అధికమవుతూనే ఉన్నది.

'ఎన్నికల సంస్కరణల డిమాండ్' దృష్ట్యా అప్పటి ప్రధానమంత్రి విపి సింగ్ అన్ని రాజకీయ పార్టీలతో 1990 జనవరి 9న సమావేశం నిర్వహించారు. తత్ఫలితంగా ఆనాటి న్యాయశాఖ మాత్యులు దినేష్ గోస్వామి అధ్యక్షుడుగాను, ఎల్.కె.అద్వానీ, సోమనాథ్ చటర్జీ, ఈరా సేజియన్ వంటి అగ్రశ్రేణి రాజకీయ నాయకులతో, పూర్వ గవర్నర్ ఎల్‌పి సింగ్, ఎన్నికల సంఘ పూర్వ కమిషనర్, ఎస్.ఎల్.షక్దర్ వంటి ప్రముఖులతో కలిపి ఆ కమిటీని ఏర్పాటు చేశారు. గోస్వామి కమిటీ 107 సిఫార్సులు చేసింది. వీటిలో ఎన్ని ఎంతవరకు అమలయ్యాయో ఖచ్చితమయిన సంఖ్య నాకు తెలియదు కాని వాటిలో చాలా భాగం అమలుకు నోచుకోలేదు లేదా ప్రాధాన్యతతో పరిగణించబడలేదు. ప్రత్యక్షంగా ఎన్నికల సంస్కరణలకు సంబంధించినదైనప్పటికీ దీనికి సంబంధించి తదుపరి ముఖ్యమైన సంఘటన 1993లో జరిగింది. అదే వోహ్రా కమిటీ నివేదిక. నాటి భారత ప్రభుత్వ దేశీయ కార్యదర్శి, జమ్మూ, కాశ్మీర్ ప్రస్తుత గవర్నర్ ఎన్.ఎన్. వోహ్రా దీనిని రూపొందించారు. వాస్తవానికి ఆ కమిటీ ఐదుగురు సీనియర్ అధికారులను సభ్యులుగా కలిగి వున్నప్పటికీ ఎన్.ఎన్. వోహ్రానే నివేదికను సిద్ధం చేశారు. నేర ముఠాలు, మాఫియా సంస్థల కార్యకలాపాలన్నింటి గురించి ప్రభుత్వ నిర్వాహకులతో మరియు రాజకీయ ప్రతినిధుల ద్వారా సంరక్షించబడుతున్న అందుబాటులో వున్న సమాచారాన్నంతటినీ సమీక్షించడం కోసం ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నివేదిక నేటివరకు బహిర్గతం కాలేదు కాని అది అంతర్జాలంలో ఉచితంగా లభ్యమవుతానే ఉంది. మరియు దానిలోని

ప్రొ. జగ్దీప్ ఎస్. ఛోకర్
డైరెక్టర్ ఇన్‌చార్జి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్, e-mail : ichhokar@gmail.com

విషయాలను ఎవరూ ఖండించలేదు. ఎన్నికల సంస్కరణలకు సంబంధించి 'రాజకీయాలను నేరమయం చేయడం, మరియు నేరాలను రాజకీయం చేయడం' అనే పదబంధాన్ని ప్రయోగించడం లేక కనీసం బహుళ ప్రచారంలోకి తేవడంలో ఈ నివేదిక బాగా ఉపయోగపడింది. బహిర్గతం చేయనప్పటికీ, ఎన్నికల క్రమగతిలో సంఘటితమయిన అసంఘటిత నేర ప్రభావాన్ని మొట్టమొదటిసారిగా అధికారికంగా గుర్తించడం జరిగింది. 1998లో ఇంద్రజిత్ గుప్తా కమిటీ నివేదిక ఈ మార్గంలో మరో ముఖ్యఘట్టం. ఇంద్రజిత్ గుప్తా, సోమనాథ్ ఛటర్జీ, డాక్టర్ మన్‌మోహన్‌సింగ్, ప్రొఫెసర్ విజయకుమార్ మల్హోత్రా, దిగ్విజయ్‌సింగ్ వంటి ప్రముఖనేతలు సభ్యులుగా 'ఎన్నికలకు ప్రభుత్వ నిధులు కేటాయింపు కమిటీ' అని పిలువబడే ఈ కమిటీని 1998లో ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల సంస్కరణలకు సంబంధించి ఇంద్రజిత్ గుప్తా నివేదికనే పలుమార్లు ఉదహరిస్తున్నారు. ఇది ఎన్నికలకు ప్రభుత్వ నిధుల కేటాయింపును ప్రోత్సాహిస్తూ ఎల్లప్పుడూ ఉదాహరిస్తుంది. ఏమైనప్పటికీ నివేదిక ముగింపులో మొదటి పేరాలోనే ఈ రకమైన సిఫారసులు పరిమితమైనవి. వీటి అమలు వల్ల కేవలం కొన్ని అలంకారప్రాయమైన మార్పులను మాత్రమే తేవచ్చు అని సూచించాడు. ఏదిఏమైనా ఎన్నికల ప్రక్రియను సమూలంగా ప్రక్షాళన చేయడం తక్షణ అవసరం. తద్వారా ఎన్నికలను బలహీనపరిచే ప్రభావాలన్నిటి నుంచి రక్షించవచ్చు. ఎన్నికల ప్రక్రియను బలహీన పరిచేందుకు ధన బలం, కండబలం, ఎన్నికల పోటీల పవిత్రను కళంకపరుస్తుంది. అంతేకాదు, నియమ బద్ధ, సేచ్ఛాయుత ఎన్నికలకు భంగం కలిగిస్తుంది. ఎన్నికల రంగంలో ఇతర కార్యకలాపాల్లో కూడా అర్థవంతమైన సంస్కరణలు సత్వర ఆవశ్యకం.

తర్వాత ప్రధానమైన మలుపు 1999 మే లో న్యాయశాఖమంత్రి రామ్‌జెత్మాలనీకి ఎన్నికల సంస్కరణలపై లా కమిషన్ సమర్పించిన 170 నివేదిక పత్రం. ఈ నివేదిక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి. జీవన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పడిన 15వ లా కమిషన్ 'ఎన్నికల చట్టాల సంస్కరణ' అనే పేరుతో సిద్ధం చేయబడింది. అటువంటి విభిన్న ప్రయత్నాలు ఏ రకంగా ఫలితాన్ని ఇవ్వలేదు కనుక, ఎన్నికల విధానంలోని సంక్లిష్టతను మనం గమనించినట్టుగా దేశంలోని మొత్తం ఎన్నికల విధానాన్ని సమగ్రంగా పరిశీలించి సామాజిక అవసరాలకు అనుగుణంగా ఏ ఏ సంస్కరణలు అవసరమవుతాయో సూచించమని లా కమిషన్‌ను అభ్యర్థించడం జరిగింది. కమిషన్ ఖచ్చితంగా అదే చేసింది. పరిపూర్ణమయిన వివరణాత్మక సమర్థనతో సిఫార్సులు చేయడానికి ముందు మొత్తం ఎన్నికల విధానంలోని అన్ని అంశాలనూ సమగ్రంగా క్షుణ్ణంగా పరిశీలించింది. సిఫార్సుల అమల్లో పెద్దగా ఒరిగిందేమీ లేదు. దాని తర్వాత భారత ప్రభుత్వం, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎన్ వెంకటాచలయ్య అధ్యక్షునిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సర్కారియా, మాజీ లోక్‌సభ స్పీకర్ పిఎ సంగ్మా, భారత అటార్నీ జనరల్ జె. సోలీసొరాబ్జీ, సీనియర్ న్యాయవాది, భారత మాజీ అటర్నీజనరల్ పరాశరన్, ది స్టేట్స్‌మెన్ పత్రిక, చీఫ్ ఎడిటర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సి.ఆర్. ఇరానీ, అమెరికాలో భారత మాజీ రాయబారి డాక్టర్ అబిద్‌హుస్సేన్ వంటి మహామహులు సభ్యులుగా 2000 ఫిబ్రవరి 23న 'రాజ్యాంగ సమీక్ష జాతీయ సంఘం' అనే కమిటీని నియమించింది. ఈ సమీక్ష సంఘం 2002 మార్చి 31న తన నివేదిక సమర్పించింది. ఎన్నికల ప్రక్రియలు మరియు రాజకీయ పార్టీలు అనే శీర్షికతో 38 సిఫార్సులతో ఈ నివేదిక ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని రూపొందించింది. ఏ సిఫార్సు అమలు కోసం ప్రాముఖ్యమయిన చర్య ఏదీ తీసుకోక పోవడం విచారకరం. ప్రజాప్రాతనిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 వంటి ఇతర చట్టాల్లో మార్పులు చేయడం ఎన్నికల సంఘం అధికార పరిధిలోనివి కాకపోవడం చేత ఎన్నికల సంఘం మార్చలేదు కనుక ఎన్నికల విధానంలో సమయానుకూలంగా వివిధ సంస్కరణల గురించి భారత ఎన్నికలశీవ సంఘం భారత ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూనే వుంది.

ఈ క్రమంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొన్ని మార్పులు చేస్తున్నది. కానీ ముఖ్యమయిన మార్పులను నిర్లక్ష్యం చేసింది. అలా నిర్లక్ష్యం చేయబడిన 22 సిఫార్సులను క్రోడీకరించి ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా 2004 జూలై 5న ప్రధానమంత్రికి ఒక వివరణాత్మక లేఖ రాసింది. 2004 జూలై 30న దానిని ప్రచురించడమే కాక ప్రజలకు అందుబాటులో వుంచింది. ఈ సిఫార్సులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. తర్వాత 2008లో రెండవ పాలన సంస్కరణల సంఘం ఎన్నికల విధానంపై చేసిన ముఖ్యమైన సూచనలను సిఫారసులను చేసింది. ఆ సిఫార్సుల అమలుకు కూడ ప్రభుత్వ అనుకూలత దక్కకపోవడం బాధాకరం. చివరిగా 2010 డిసెంబర్ 9న అప్పటి న్యాయశాఖామంత్రి ఎం. వీరప్పమొయిలీ, నాటి ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్.వై. కురేషీ కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎన్నికల సంస్కరణల నిమిత్తం తదనుగుణమయిన నూతన శాసనం చేసేందుకు అవసరమయిన ఏకాభిప్రాయ సాధనకు 7 ప్రాంతీయ సమాలోచనలు, ఒక జాతీయ స్థాయి సమాలోచన జరుపుతామని సంయుక్తంగా ప్రకటించారు. వాస్తవానికి 2011లోనే 7 ప్రాంతీయ సమాలోచనలు, ఎన్నికల సంఘం భాగస్వామ్యంలో జరిగాయి. చివరిది 2011 జూన్ 5న గౌహతిలో జరిగింది. వీటిని అనుసరిస్తూ జాతీయ సమాయాలోచన జరగాలి కాని సమయం దొరకడం లేదు. ఎన్నికల సంస్కరణల మీద ముసాయిదా చట్టాన్ని రూపొందించినట్టు దానిపై న్యాయశాఖ మంత్రి ప్రధాన మంత్రితో ఒకటికన్నా ఎక్కువ సందర్భాల్లో చర్చించినట్లు వార్తలొచ్చాయి. అప్పుడు న్యాయశాఖ మంత్రులు మారుతూ వచ్చారు. మరి ఇప్పుడు ప్రభుత్వమే మారిపోయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఖురేషి 2012 జూన్ 10 తేదీన పదవీ విరమణ చేయడానికి ముందు అంటే ఏప్రిల్ 13న ప్రధానమంత్రికి రాసిన ఒక లేఖ ఈ కథలోని చివరి అంకం.

న్యాయశాఖ మంత్రి ఎం. వీరప్పమెయిలీతో జరిగిన చర్చల్లో డాక్టర్ ఖురేషి వ్యక్తిగతంగా పాల్గొన్నారు. దేశంలో ఎన్నికల విధానాన్ని మెరుగుపర్చడానికి చేసిన విఫలయత్నాన్ని ఉదహరిస్తూ రాసిన ఈ లేఖలోని కొన్ని అంశాలను ఈ దిగువ ఇస్తున్నాం.

ఈ సంస్కరణలపై నిర్ధిష్టమైన చట్టమేదీ ఇంకా రూపొందించనందుకు కమిషన్ తరుపున తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయనివ్వండి. ఈ లోపాల వల్ల మన కృషి, శ్రమ మొత్తం సందేహ పూరితంగా మారుతున్నాయి. ప్రభుత్వం కొన్ని కంటి తుడుపు చర్యలను చేపట్టినప్పటికీ, సిసలైన సంస్కరణలు ఇంకా మారాలనే ఉన్నాయి. కేవలం కొన్ని నిబంధనల సడలింపు మాత్రమే అవసరమైన కొన్ని సాంకేతిక సంస్కరణలు కూడా ఇంకా దుమ్ము కొట్టుకునే ఉన్నాయి.

**ప్రస్తుతస్థితి:** ఎన్నిక సంస్కరణలకు సంబంధించినంత వరకు 2013 చాలా ప్రాముఖ్యత కలిగినది. న్యాయ మరియు అర్ధన్యాయ సంస్థల నుంచి వెలువడే సానుకూల అభివృద్ధికర అంశాలు చాలా వున్నాయి. కేంద్ర సమాచార కమిషన్ 2013 జూన్ 3న ఆరు జాతీయ పార్టీలను సమాచార చట్టం ప్రకారం ప్రజా సంస్థలు ప్రకటించడం మరియు నిర్ణయం వెలిబుచ్చిన ఆరు వారాలులోగా అవి సమాచార అధికారులను నియమించాలని సూచించడం జరిగింది. కానీ నిర్ణయం వెలువరించి ఒక సంవత్సరం పైగా గడిచింది కాని రాజకీయ పార్టీలు ఆ నిర్ణయాన్ని అమలు చేయనేలేదు. ఆ ఆజ్ఞను రద్దు పరిచేందుకు సమాచార చట్టాన్ని సవరించాలని ప్రయత్నాలు జరిగాయి కాని ఇప్పటివరకు విజయవంతం కాలేదు. మరియు స్తబ్ధత కొనసాగుతూనే ఉన్నది.

ఒక సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అభివృద్ధికర పరిణామం లిల్లీ థామస్ మరియు లోక్‌ప్రహర్ తీర్పు ద్వారా ఏం తెలిసిందంటే పదవీకాలంలో వున్న ఎం.పి. లేదా ఎమ్మెల్యే ఏదైనా క్రిమినల్ కేసులో రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు శిక్ష పడితే అది కింది కోర్టు విధించిన శిక్ష అయినా సరే హైకోర్టు అపీల్‌తో సంబంధం లేకుండా అతను లేదా ఆమె సభ్యత్వం వెంటనే రద్దవుతుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8(4)ను రాజ్యాంగ విరుద్ధమయినదిగా ప్రకటించి 2013 జూన్ 10న కోర్టు ఈ తీర్పునిచ్చింది. ఈ తీర్పు ద్వారా వెలువడిన ఆజ్ఞను రద్దు చేయడానికి ప్రజాప్రాతినిధ్య చట్టాని ఆర్డినెన్స్ ద్వారా సవరణ చేయడానికి ప్రయత్నాలు జరిగాయి కాని ఫలించలేదు. మరియు ఆ నిర్ణయం స్థిరంగా వుంది. ఫలితంగా ముగ్గురు పార్లమెంట్ సభ్యులు పదవులు కోల్పోయారు. 2013 సెప్టెంబర్ 13న మరో క్లిష్టమయిన తీర్పువచ్చింది. రీసర్జన్స్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ ప్రజాప్రయోజన వాజ్యం ద్వారా ఈ విషయం వెలుగు చూసింది. ఎవరైనా అభ్యర్థి అఫిడివిట్‌లో ఏదైనా భాగంలో అవసరమయిన సమాచారం ఇవ్వకుండా ఖాళీగా వదిలేస్తే ఆ అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి తిరస్కరించవచ్చుననిన సుప్రింకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పు ఫలితంగా 2014 లోక్‌సభ ఎన్నికల్లో కొంతమంది ప్రముఖ రాజకీయవేత్తలు అవసరమయిన సమాచారాన్ని నింపక అసంపూర్ణంగా అఫిడివిట్‌లు సమర్పించినందుకుగాను తగిన మూల్యం చెల్లించుకున్నారు.

2013 సెప్టెంబర్ 27న మరో ముఖ్యమయిన తీర్పు వెలువడింది. పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్ అనే సంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యం ద్వారా సుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో 'పైవారు ఎవరూ వద్దు' (నోటా) అనే మీటను పరిచయం చేయాలని భారత ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. తద్వారా ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరూ ఓటరుకు ఇష్టం లేని పక్షంలో వారు ఓటు ఉల్లంఘన జరగకుండా 'నోటా'ను ఉపయోగించుకోవచ్చు. కోర్టు తన నిర్ణయం వెనుక వున్న హేతువును చాలా స్పష్టంగా క్రింద వివరించింది.

రాజకీయ పార్టీల ద్వారా పోటీలో నిలబడిన అభ్యర్థుల పట్ల తనకున్న అసమ్మతిని వ్యక్తం చేయడానికి ఇది అవకాశం ఇస్తుంది. తమ పార్టీ అభ్యర్థులను పెద్ద సంఖ్యలో ఓటర్లు తిరస్కరిస్తున్నారని రాజకీయ పార్టీలు గుర్తించినప్పుడు క్రమంగా అక్కడ మార్పు చోటు చేసుకుంటుంది. అది ప్రజాభిప్రాయాన్ని అంగీకరించేలా నిజాయితీ గల అభ్యర్థులను పోటీలో నిలిపేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెస్తుంది.

2014లో ఎన్నికల విధానం మెరుగు పరిచే ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు కొనసాగించింది. 2014 మార్చి 10న పబ్లిక్ ఇంట్రెస్ట్ ఫౌండేషన్ అనే సంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యం ద్వారా పదవులో వున్న ఎంపీలు, ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా కింది కోర్టుల్లో వున్న క్రిమినల్ కేసుల్ని ఒక సంవత్సరం లోపుల పరిష్కరించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. మరియు సంబంధిత హైకోర్టులు, ఆయా కేసుల్లో ప్రగతికి నిరంతరం పరిశీలిస్తూ వుండాలని కోరింది. అశోక్ చవాన్ పెయిడ్ న్యూస్ కేసుగా ప్రసిద్ధి చెందిన కేసులో 2014 మే 5 మరో ప్రముఖమయిన తీర్పు వెలువడింది. మహారాష్ట్రలోజరిగిన 2009 అసెంబ్లీ ఎన్నికల్లో భోకర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అశోక్‌చావాన్‌పై పోటీ చేసి ఓడిపోయిన మాధవరావ్ కిన్‌హాల్‌కర్ ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదులో అశోక్ చవాన్ తన ఎన్నికల ఖర్చును తక్కువ చేసి చూపించారని లోకమత్ వార్తాపత్రికలో డబ్బు చెల్లించి ప్రచురింపచేసిన వార్తల ఖర్చు మొత్తాన్ని ఎన్నిక ఖర్చులో కలపలేదని పేర్కొన్నారు. భారత ఎన్నికల సఘం ఆ ఫిర్యాదుపై విచారణ జరిపి ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 10(ఎ) ప్రకారం చవాన్ ఎన్నిక చెల్లదని ప్రకటిస్తూ అతనికి షోకాజ్ నోటీసు జరీ చేసింది. చవాన్ హైకోర్టులో చేసిన అప్పీలు అక్కడ తిరస్కరించబడింది. అప్పుడు సుప్రీంకోర్టులో ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 10(ఎ) ప్రకారం భారత ఎన్నికల సంఘానికి ఎన్నికల

*తరువాయి 41వ పేజీలో...*

# లెక్కకు మిక్కిలి అభ్యర్థులు, భారత ఎన్నికల సంస్కరణలు

పదహారవ లోక్‌సభ ఎన్నికలు ఇటీవలే పూర్తయి కొత్త ప్రభుత్వం ఇప్పటికే ప్రమాణ స్వీకారం చేసింది. క్రమం తప్పక ఎన్నికలు నిర్వహించడం, అందులో అధికారంలో ఉన్న పార్టీ లేదా పార్టీలు తరుచూ ఓటమి పాలవడం స్వాతంత్ర్యానంతర కాలంలో క్రమానుగత పరిణామం. స్వేచ్ఛగా సక్రమంగా జరిగే ఈ ఎన్నికలు భారత ప్రజాస్వామ్యం పట్ల దేశ పౌరుల్లోనూ, మిగతా ప్రపంచంలో గొప్ప విశ్వసనీయతను సాధించిపెట్టాయి. సహజంగానే తమ దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసుకోవాలని భావించే దేశాలకు భారతీయ ఎన్నికల కమిషన్ (ఈసీఐ), చట్టబద్ధమైన దాని పనితీరు నిస్సందేహంగా ఒక నిర్దుష్ట ప్రమాణంగా మారింది. ఎన్నికల్లో పాల్గొనడానికి భారీ శక్తియుక్తులను వినియోగించాల్సి ఉంటుంది. రాజకీయ పార్టీలు, నేతలకు ఈ వాస్తవం తెలుసు. ఇక్కడ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సంస్థాగత ఏర్పాట్లు పటిష్టమైనవన్నది సుస్పష్టం. ఇంకా మెరుగుపడే అవకాశాలు కూడా ఉన్నాయి. ఎన్నికలపై గల దుష్ప్రభావాలు, నేరమయ కార్యకలాపాల్లో కూడా మార్పు వస్తున్నది. వీటిని పటిష్టంగా నియంత్రించాలన్నా, పూర్తిగా అరికట్టాలన్నా నిరంతర నిఘా, సంస్కరణలతోనే సాధ్యం.

ఈ వ్యాసం భారతీయ ఎన్నికల సంస్కరణలపై విశ్లేషణ కానీ, సమీక్ష కానీ కాదు. ఇప్పటికే ఎందరో నిపుణులు, వివిధ వర్గాలు ఈ అంశంపై ఎంతో కృషి చేశారు. ఫలితంగా పెద్ద పరిమాణంలో ఈ అంశానికి సంబంధించిన విజ్ఞానం పోగుపడింది. ఎన్నికల వ్యవస్థ బలహీనతలు, వాటిని సరిదిద్దే విధానపరమైన చర్యలు భారతీయ ఎన్నికల సంస్కరణల నేపథ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. ఏ ప్రజాస్వామ్యంలోనైనా సంస్కరణలనేవి బహిరంగంగా చర్చకు రావాలి. ఈ ఆనవాయితీ ప్రకారమే ఎన్నికల సంస్కరణల నేపథ్య పత్రం కూడా బహిరంగపరచబడింది.

ఈ వ్యాసం భారత ఎన్నికల విధానంలో ఇప్పటి వరకూ పెద్దగా చర్చకు రాని అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుంది. 2009 ఎన్నికలతో పోలిస్తే 2014 ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరగడాన్ని (2009లో 8069 నుంచి 2014లో 8251) మనం గమనించవచ్చు. దేశంలో ఎన్నికల చరిత్రను పరికిస్తే ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని మారిస్తే తప్ప ఎన్నికల్లో అభ్యర్థుల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందన్నది అర్థమవుతుంది. అంతేకాదు రానున్న ఎన్నికల్లో చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థుల సంఖ్య 16కు మించిపోయే అవకాశం ఉంది. ఇది ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు సృష్టించవచ్చు. ఇది కేవలం ఎన్నికల అధికారుల విధులకు భారం కలిగించడం మాత్రమే కాదు...ప్రతి బూత్‌కు ఒకటికి మించి ఈవీఎంలను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితిని సృష్టిస్తుంది. ఎందుకంటే ఒక ఈవిఎంలో 16మంది అభ్యర్థుల పేర్లను /చిహ్నాలను మాత్రమే ఉంచవచ్చు. మన ఎన్నికల గణాంకాలే ఈ వాదనకు ప్రబల నిదర్శనం. 1980ల నుంచి చాలా లోక్‌సభ నియోజకవర్గాల్లో మొత్తం అభ్యర్థుల సంఖ్య 50కి మించి, కొన్నిచోట్ల 100 మించి కూడా అభ్యర్థులు పోటీకి నిల్చున్న దృష్టాంతాలున్నాయి. 1996లో ఈ సంఖ్య మరీ శ్రుతిమించింది. 1996 పార్లమెంటరీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని నల్గొండ, కర్ణాటకలోని బెల్గాం నియోజకవర్గాల్లో వరుసగా 480, 456 చొప్పున అభ్యర్థులు రంగంలో ఉన్నారు. అదే ఏడాది తమిళనాడులోని మోదకురిచి అసెంబ్లీ నియోజకవర్గంలో అయితే ఏకంగా 1033 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఆయా చోట్ల ఎన్నికల కమిషన్ బ్యాలెట్ పత్రాలకు బదులుగా బ్యాలెట్ పుస్తకాలనే ముద్రించాల్సి వచ్చింది. తదనంతర కాలంలో విధానపరమైన జోక్యంతో పరిస్థితి కాస్త మెరుగైనా 2009 లోక్‌సభ ఎన్నికలు వచ్చేసరికి 70శాతానికి మించిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల సంఖ్య 10కి మించి ఉన్నది. అందులో అత్యధికులు ఆశ్చర్యకరంగా

**కౌశిక్ భట్టాచార్య**, ఐ.ఐ.ఎం, లక్నో,
e-mail : kbhattcharya@iiml.ac.in

స్వతంత్రులు కానీ, స్థానికంగానే ఉనికి కలిగిన చిన్నపార్టీలకు చెందిన అభ్యర్థులు.

ఎన్నికల్లో అభ్యర్థుల సంఖ్యపైనియంత్రణ విధించడం మేలు చేస్తుందా అన్న విషయ రాజకీయ పండితుల మధ్య చర్చనీయాంశంగా మారింది. నియంత్రణ కావాలనుకునేవారు ప్రధానంగా ఎన్నికల నిర్వహణ లోటుపాట్లను లేవనెత్తుతున్నారు. అభ్యర్థులను నియంత్రించక పోతే ఎన్నికల వ్యయం గణనీయంగా పెరిగిపోవడంతోపాటు ఎన్నికల విధానం ప్రాధాన్యం కోల్పోయే ప్రమాదం ఉందని కూడా వారు వాదిస్తున్నారు.

అయితే మరికొందరు రాజకీయ పండితులు ఈ వాదనతో ఏకీభవించడం లేదు. మితిమీరిన అభ్యర్థుల ప్రభావాన్నికేవలం వారి ఎన్నికల సాఫల్యాల ఆధారంగా నిర్ణయించడం తగదంటున్నారు. అభ్యర్థులు లేవనెత్తే, పోరాడే అంశాలు తరుచూ మారిపోతూ ఎన్నికల చర్చ స్వరూపాన్ని మార్చి, అధికారంలో ఉండే వ్యక్తుల ప్రవర్తనలో మార్పుకు కారణమవుతుందని చెబుతున్నారు.

ఈ వాదన ప్రకారం అభ్యర్థుల నియంత్రణ అనేది విభేదించే గొంతులను నొక్కేస్తుంది. తద్వారా ప్రజాస్వామ్యంలో అత్యంత ఆవశ్యకమైన భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చే స్వేచ్ఛకు తావులేకుండా పోతుంది. ఇలా అభ్యర్థులను నియంత్రించే విధానాలు ఎక్కడా సఫలం కాలేదని, దీర్ఘకాలంలో నష్టదాయకంగా పరిణమిస్తుందని కొందరు రాజకీయ పండితులు నొక్కి చెబుతున్నారు.

చిత్తశుద్ధి లేని అభ్యర్థులతో కూడిన బహుళ ఎన్నికల వ్యవస్థ సహజంగానే వారి భాగస్వామ్యాన్ని శంకిస్తుంది. ఎన్నికల్లో పోటీ అనేది అధికారపీఠాలు కదిలించడానికే అయినప్పటికీ, చాలా సందర్భాల్లో ఎన్నికల భాగస్వాముల మూలాలు దేశంలోని రాజకీయ పార్టీల ఆటలో నైపుణ్యాన్ని, ఆధిపత్య ధోరణులను ప్రతిబింబిస్తుంటాయి. ఎన్నికల క్రతువులో ఆరితేరిన రాజకీయవర్గాల నైపుణ్యం ఎలా ఉంటుందంటే పోటీలో ప్రధాన అభ్యర్థుల నడుమ ఓట్ల చీలికను తేవడానికి డమ్మీ అభ్యర్థులను నిలపడం నిత్యకృత్యమైంది. ఇలా పార్టీలు అన్ని చోట్లా ఒకదానిపై ఒకటి తప్పుడు చర్యలకు దిగడం కొనసాగించడం వల్ల ప్రతి నియోజకవర్గంలో అభ్యర్థుల సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్నది. అలాగే ఆయా పార్టీల్లో అభ్యర్థుల ఎంపికలోనూ ఇటువంటి ఆధిపత్య ధోరణులు అసమ్మతిని రాజేసి లెక్కకుమిక్కిలి అభ్యర్థులు రంగంలో దిగడానికి ఆస్కారం కల్పిస్తున్నాయి.

అలాగే ప్రతర్థులను దెబ్బతీయడానికి సారూప్యతను అడ్డం పెట్టుకోవడం మరో ఆసక్తికర అంశం. పేరులో సారూప్యత గల డమ్మీ అభ్యర్థులను పోటీలో నిలబెట్టి ప్రత్యర్థి విజయావకాశాలను దెబ్బతీయడం అందులో ఒకటి. ఇది నిస్సందేహంగా ఎన్నికల విధానాన్ని అపహాస్యం చేయడమే. అయితే ఇలా అభ్యర్థుల్లో తప్పుడు ఉద్దేశ్యాలను నిరూపించడం కష్టం సుమా. ఇందులో కొందరు స్వేచ్ఛయుతంగా పోటీ చేసేవారు ఉండవచ్చు కూడా. అందువల్ల ఎన్నికల కమిషన్ అటువంటి సారూప్య అభ్యర్థులను గుర్తించేందుకు పరిస్థితుల ఆధారంగా ఒక నిర్ణయానికి రావచ్చు. అవేమిటంటే...మొదటిది ప్రత్యర్థుల వ్యూహాలకు అవకాశం ఇవ్వకుండా సారూప్య అభ్యర్థి చివరి క్షణాల్లో నామినేషన్ దాఖలు చేయడం, రెండవది ఆ అభ్యర్థి తాను పోటీలో ఉన్నానని అందరికీ తెలిసే అవకాశం ఉంది కాబట్టి ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండడం. నిజానికి స్వతంత్రంగా పోటీ చేసే వారు కచ్చితంగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవుతారు..లేకుంటే వారి పోటీకి ఎటువంటి అర్థం లేదు. నిజానికి పేర్లలో సారూప్యత గల అభ్యర్థులు స్వతంత్రంగా రంగంలో ఉంటే ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉధృతంగా ఉంటుంది.

పేర్లలో సారూప్యత గల అభ్యర్థులు నిజానికి స్వేచ్ఛగా పోటీ చేసినా, డమ్మీ అభ్యర్థిగా రంగంలో ఉన్నా వారిని ఎన్నికల్లో పాల్గొనకుండా నిరోధించడం వీలుపడదు. దీనికి చక్కని పరిష్కారం వారి సమాచారాన్ని ఓటర్లకు అందుబాటులో ఉంచడం. పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఒకే పేరు గల వారు ఉన్నారన్న సమాచారాన్ని ఎన్నికల అధికారులు ప్రతి బూత్‌లో అందుబాటులో ఉంచాలి. అక్షరాస్యులైన ఓటర్లకైతే పోలింగ్ బూత్‌ల వద్ద నోటీసులు అంటిస్తే సరిపోతుంది.

ఎన్నికల్లో లెక్కకు మిక్కిలి అభ్యర్థులు పోటీలో దిగడం, అభ్యర్థులు ఎన్నికల విధానాన్ని అపహాస్యం చేసే చర్యలకు పాల్పడడం చాలా కాలంగా ఎన్నికల అధికారులను వేధిస్తోంది. పార్టీలు ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఉద్దేశ్యపూర్వకంగా ఇటువంటి తప్పుడు విధానాలను అనుసరించడాన్ని లా కమిషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌సీఐ), నేషనల్ కమిషన్ టు రివ్యూ ద వర్కింగ్ ఆఫ్ ద కాన్‌స్టిట్యూషన్ (ఎన్‌సీఆర్‌డబ్ల్యూసీ) ఒకే విధంగా గుర్తించాయి. తాజాగా అటువంటి విపరిమాణాలను గుర్తించిన ఎన్నికల కమిషన్ డమ్మీ అభ్యర్థులపై చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. ఇక విధానాల రూపేణా అయితే లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్రులను పోటీకి దిగకుండా నిషేధించాలని లా కమిషన్ సూచించింది. ఇక ఎన్‌సీఆర్‌డబ్ల్యూసీ, ఎన్నికల కమిషన్ కూడా ఇంత కఠినంగా కాకపోయినా ఇదే రీతిలో కొన్ని సూచనలు చేశాయి.

ప్రస్తుతం పలు ప్రజాస్వామ్య దేశాల్లో ఎన్నికల్లో అభ్యర్థులను నిరోధించడానికి పరోక్షంగా నామినేషన్ల దాఖల సమయంలోనే కొన్ని ఆంక్షలను అమలు చేస్తున్నారు. ఉదాహరణకు 1) ఎన్నికల డిపాజిట్‌ను దాఖలు చేయడం. కనీస స్థాయిలో ఓట్లు పొందకపోతే డిపాజిట్ వాపసు ఇవ్వబడదు. 2) నియోజకవర్గంలో కనీస స్థాయిలో ఓటర్లు మద్దతు కలిగి ఉన్నామని ఆధారాలు చూపడం (సూక్ష్మంగా...సంతకాల సేకరణ)

ఇతర ప్రజాస్వామ్య దేశాల వలే భారత్‌లో కూడా కొన్ని నియంత్రణలు అమలు చేస్తున్నారు. 1951 లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో

ఎన్నికల డిపాజిట్ రూ.500 ఉండగా, 1996 ఎన్నికల్లో గణనీయ సంఖ్యలో అభ్యర్థులు పోటీకి దిగడంతో ఆ మొత్తాన్ని రూ.10,000లకు పెంచడం జరిగింది. తరువాత నిపుణుల సిఫారసు మేరకు 2009 ఎన్నికల నాటికి డిపాజిట్ మొత్తాన్ని రూ.25000లకు పెంచారు. అయితే ఇక్కడో విషయాన్ని గుర్తుంచుకోవాలి. ద్రవ్యోల్బణం వల్ల ఎన్నికల డిపాజిట్ వాస్తవ విలువ బాగా తగ్గిపోయింది. మరోవైపు కాలక్రమంలో ఆదాయాల పెరుగుదల కారణంగా ఇది మరీ భరించలేని మొత్తం కాకుండా పోయింది. 1980 నుంచి 1990 మధ్యకాలంలో ఎన్నికల్లో అభ్యర్థుల సంఖ్య పెరిగిందంటే దానికి కేవలం రాజకీయ అస్థిరత మాత్రమే కారణం కాదు. ఎన్నికల డిపాజిట్ ఎక్కువ మందికి మొత్తం అందుబాటులోనే ఉండడం కూడా కారణమే. గణాంకాల ప్రకారం 1996 తరువాత ఎన్నికల డిపాజిట్ పెంపుదల అభ్యర్థుల పోటీపై స్వల్పస్థాయిలో ప్రభావం చూపింది. 2009లో అదే ప్రభావం కనిపించింది. ఏదేమైనా ఎన్నికల డిపాజిట్‌కు సంబంధించి నిరంతర మార్పులు అవసరమని ఈ పరిణామం సూచిస్తున్నది. అందుకనే ప్రతి ఎన్నికల ముందు ఎన్నికల డిపాజిట్‌ను నిర్దేశించే అధికారం ఉండాలని ఎన్నికల కమిషన్ ప్రతిపాదిస్తోంది.

విశేషమేమిటంటే ప్రపంచ దేశాలతో పోలిస్తే మనదేశంలో ఎన్నికల డిపాజిట్ చాలా పెద్దమొత్తమే. భారత్‌లో ప్రస్తుత ధరల ప్రకారం వార్షిక తలసరి ఆదాయంలో మూడో వంతు మొత్తం డిపాజిట్‌గా నిర్దేశించగా, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా దేశాల్లో అందులో రెండుశాతం కంటే తక్కువే. అయితే దేశంలో వెనకబడి ఉన్న కొన్ని వర్గాలు (ఉదాహరణకు ఆదివాసులు) రాజకీయంగా వివక్షకు గురి కాకుండా ఉండాలంటే భారత్ ఈ డిపాజిట్ మొత్తాన్ని ఒక స్థాయికి పరిమితం చేయకతప్పదు.

దురదృష్టవశాత్తూ మనదేశంలో నామినేషన్లకు కనీస ఓటర్ల మద్దతు (సంతకాల సేకరణ) నిబంధన అభ్యర్థులకు అమలు చేయడం లేదు. ప్రస్తుత నిబంధనల మేరకు కనీసం 10 మంది మద్దతు ఉంటే చాలు. అభ్యర్థులు తమ బంధువులు, సన్నిహితుల ద్వారా ఈ 10 సంతకాలు సేకరించడం పెద్ద సమస్య కాదు...విశేషంగా ఒక లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఓటర్ల సంఖ్యతో పోల్చినా, ఇతర దేశాల ప్రమాణాల ప్రకారం చూసినా, ఇది చాలా స్వల్పం. దీనిని ఆస్ట్రేలియా తరహాలో ప్రతి అభ్యర్థి కనీసం 50 మంది మద్దతుదారుల సంతకాలు సమర్పించేలా నిబంధన మార్పు చేయడం అవసరం.

ఈ సంతకాల నిబంధనకు సంబంధించి అమెరికాలో అనుసరిస్తున్న విధానం అభ్యర్థుల నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా ఉండగలదు. ఉదాహరణకు ఒక నియోజకవర్గంలో అభ్యర్థుల సంఖ్య నిర్ణీత సంఖ్యను (30 అనుకుంటే) ఎన్నికల సంఘం అభ్యర్థులు (గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయపార్టీల అభ్యర్థులు మినహా) సమర్పించాల్సిన కనీస ఓటర్ల మద్దతు సంఖ్యను నిర్దేశిత స్థాయిలో (ఉదాహరణకు 100) పెంచే అధికారం కలిగి ఉంటుంది. అయితే ఇలా మద్దతుదారుల సంతకాల సేకరణ, వాటి పరిశీలనకు కాస్త సమయం పడుతుంది కాబట్టి ఎన్నికల కమిషన్ అభ్యర్థులకు కాస్త వ్యవధి (కనీసం 7 రోజులు) ఇస్తుంది. ఇలా సంతకాల సేకరణలో అభ్యర్థులు విఫలమైతే వారి నామినేషన్ రద్దు అవుతుంది. తదనుగుణంగానే ఎన్నికల నిర్వహణ కాలవ్యవధిని కూడా సర్దుబాటు చేయడం జరుగుతుంది.

భారత్‌లో ఈ నిబంధనకు సంబంధించి ఎటువంటి ప్రయోగం జరగలేదు. ఎన్నికల డిపాజిట్ నిబంధన కంటే ఓటర్ల మద్దతు (సంతకాల సేకరణ) విధానం అనేది అభ్యర్థుల నియంత్రణకు ప్రజాస్వామ్య దేశంలో మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది పేదవారి పట్ల వివక్ష చూపదు. వాస్తవానికి ఈ నిబంధనను పటిష్టం చేయడానికి ప్రజాప్రాతినిధ్య చట్టానికి మార్పులు తీసుకురావలసి ఉంటుంది. అయితే కీలకమైన ఇటువంటి మార్పు ఎన్నికల సంస్కరణల్లో భాగంగా చోటు చేసుకుంటుందా..అన్నది ప్రశ్నార్థకం. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే రాజకీయ పార్టీలు తాము అనుసరిస్తున్న తప్పుడు విధానాలు తమ ప్రత్యర్థులతో పాటు తమకూ కీడు చేయడం క్రమేణా గ్రహిస్తున్నారు. గతంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన వారే, అది ఎంత నష్టదాయకమో గ్రహించి పార్టీలన్నీ కలసికట్టుగా పటిష్టమైన ఫిరాయింపు నిరోధక చట్టాన్ని తీసుకురావడానికి కారకులయ్యారు. భవిష్యత్తులో కూడా వీరు మరింత వివేచనతో వ్యవహరిస్తారని ఆశించడంలో తప్పులేదు. ■


**యోజన**

**ఆగష్టు 2014** ప్రత్యేకసంచిక **" పట్టణ ప్రణాళిక"** అనే ప్రత్యేకాంశంతో వెలువడనున్నది.


యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక చేరకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040–23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాలకోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

– *సీనియర్ ఎడిటర్*

ప్రత్యేక వ్యాసం

# అవయవ దానం - ఆదర్శానికి ఆచరణకు మధ్య అఘాతం

ఈ ప్రపంచం చాలా అస్థిరమైనది. ప్రతిరోజూ ప్రతి క్షణం కాపాడదగ్గ ఎన్నో అమూల్యమైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. సరైన సమయంలో ఆరోగ్యవంతమైన అవయవాలను అందచేయగలిగితే ఇలాంటి అమూల్యమైన ప్రాణాలనెన్నింటినైనా మనం కాపాడవచ్చు. చెడిపోయిన లేదా దెబ్బతిన్న అవయవాల స్థానంలో ఆరోగ్యవంతమైన అవయవాల లభ్యతే ఇక్కడ ప్రధాన సమస్య. అనేక రకాల అనారోగ్యాలు ప్రమాదాలు కారణంగా వేలమంది మూత్రపిండాలు, కాలేయం, గుండె వంటి అవయవాలు దెబ్బతిని దుర్భర జీవితాలు గడుపుతున్నారు. ఒక్కోసారి రోడ్డు ప్రమాదాలు మనుషులను జీవచ్ఛవాలను చేస్తున్నాయి. ఉదాహరణకు మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తికి లభ్యమయ్యే చివరి చికిత్స మూత్రపిండాల మార్పిడే! అయితే వీటి లభ్యతలో ఎన్నో సమస్యలు. అదేవిధంగా గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, కళ్ళు, పిత్తాశయము వంటి అవయవాల విషయాలలో కూడా ఇదేకథ! వ్యాధులు పెరుగుతున్న కొద్దీ అవయవాల మార్పిడి అవసరం కూడా పెరుగుతున్నది. అయితే ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వమే ఏదైనా విధాన ప్రకటన చేద్దామంటే నమ్మదగిన గణాంకాలు లభ్యం కావడం లేదు. ఒక అంచనా ప్రకారం భారతీయులలో ప్రతి పదిమందిలో ఒకరు తీవ్రమైన మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. అదికూడా డయాలిసిస్ కాని, మూత్రపిండ మార్పిడి కాని అవసరమైన స్థితిలో ఉన్నారు. ఏ నిమిషంలోనైనా ఇలాంటి వారు కనీసం ఐదు లక్షల మంది ఉంటున్నారు. అయితే వీరిలో కనిష్ఠస్థాయిలో కేవలం 6 వేలమందికి కిడ్నీలు లభ్యమవుతున్నాయి. మరో 30 వేలమంది డయాలసిస్ ఖర్చు భరించే స్థితిలో ఉన్నారు. అంటే దానర్థం మిగిలిన దాదాపు 4.65 లక్షలమంది అకాల మృత్యువుకు గురవుతున్నారనేకదా! అదే మరణించిన వారి నుండి సేకరించిన మూత్రపిండాలను మార్పిడి చేస్తే ఈ అకాలమరణాలను కొంతవరకు



నివారించవచ్చు కదా! అదేవిధంగా జీవించి ఉన్న వ్యక్తుల నుండి జీవకణాలు (మూలకణాలు), రక్తము వంటి వాటిని సేకరించడం కూడా!

ప్రతిరోజు మన దేశంలో ఎంతో మంది శరీర అవయవాలు సరిగా ఉండగానే మరణిస్తున్నారు. అయినా ప్రపంచంలో అవయవదానాల్లో మన దేశం అట్టడుగున ఉన్నది. గణాంకాలలో చెప్పాలంటే మన దేశంలో అవయవదానం ప్రతి పది లక్షల మందికి 16 మంది కూడా చేయడంలేదు. ఇదే బ్రిటన్‌లో 27గాను, అమెరికాలో 20-25గాను, స్పెయిన్‌లో 35గాను ఉన్నట్లు తెలుస్తున్నది. మన దేశంలో ప్రతి సంవత్సరం 25 వేల మందికి అవయవాల మార్పిడి అవసరం అవుతున్నది కానీ వందమంది కన్నా తక్కువ మంది ముందుకొస్తున్నారు. మనదేశంలో ప్రతి సంవత్సరం సరాసరి లక్షకు పైగా తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో

డా. సుభద్ర మీనన్
భారతీయ ప్రజారోగ్య సంస్థలో హెల్త్ కమ్యూనికేషన్ ప్రొఫెసర్, e-mail : subhadra.menon@phfi.org

ఎక్కువశాతం మంది 'బ్రెయిన్ డెడ్' గా మిగులుతున్నారు. అలాంటి వారి అవయవాలు దానం చేసినా ఎంతో మందిని కాపాడవచ్చు.

**సమర్థవంతమైన ప్రతిస్పందన నేటి అవసరం**

యథార్థానికి ఒక మనిషి అవయవాన్ని దానం చేయడమన్నా మరొకరికి అమర్చడమన్నా అత్యంత క్లిష్టమైన వైద్య మరియు న్యాయపరమైన ప్రక్రియ. ఎక్కువగా మనుషుల ఆదర్శాలపై ఆధారపడి ఉంటుంది. మరణించిన వారి నుండి శరీర భాగాలను వేరు చేయడమంటే ఆ వ్యక్తి వారసులు, బంధువులు సహకరించాలి. మరోవిధంగా చెప్పాలంటే మరణించిన వ్యక్తి ఆశయాలను, ఆదర్శాలను గౌరవించడమన్నమాట. అయితే దురదృష్టవశాత్తూ మన దేశంలో దయనీయమైన పేదరికం ఈ అవయవ మార్పిడి కార్యక్రమాన్ని ఒక వ్యాపారంగా మార్చివేసింది. అదే సమయంలో మరోకోణంలో అవయవమార్పిడి ఖరీదైన వ్యవహారం కావడంతో ఈ ఖర్చు భరించలేని పేద బాధితులు అకాల మరణాలకు గురవుతున్నారు. దీనికి సమర్థులైన వైద్యులు దొరకడం కూడా ఒక సమస్యే! దీనికి తోడు చట్టపరమైన ఆటంకాలు ఎన్నో! ఈ నేపథ్యంలో సరైన దిశలో ముందుకు సాగవలసిన ఎందరో మేధావులు నిప్పుకోడిలాగ తలను ఇసుకలో పాతేసుకుని ఉంటున్నారు. ఫలితంగా మన దేశంలో ఈ పవిత్ర కార్యానికి తగినంత స్పందన లభిచడంలేదు.

**ఒకదాత కనీసం ఐదుగురి ప్రాణాలను తన అవయవదానంతో కాపాడవచ్చు. కానీ ఈ యజ్ఞంలో నిజాయితీగా పాల్గొంటున్న సంస్థలు అతికొద్ది.** ఎంతమేరకు ఈ అవయవ దానానికి అవసరం ఉన్నదో సరైన అంచనాలు లేవు సరికదా, ఉన్న కొద్దిలో ఆటంకాలు అనంతం. ప్రజలలో అవగాహనలేమి ప్రత్యేకించి 'బ్రెయిన్ డెడ్' స్థితిని సరిగ్గా గుర్తించడంలో లోపం కూడా ఈ సమస్యకు కారణమవుతున్నది. డాక్టరు ఒక వ్యక్తికి బ్రెయిన్‌డెడ్ అని ప్రకటించినా, బంధువులకు ఇంకా గుండెకొట్టుకుంటూనే ఉన్నది కదా అనే సందేహం ఇలా ఎన్నో కోణాలు. **తన శరీరావయవాలను దానం చేయడం ఏమనిషికైనా అతను చేయగల ఉత్తమోత్తమ దానం ఆదర్శంకూడా.** అయినప్పటికీ దీనిని ఎన్నో నియమ నిబంధనలతో చేయవలసి వస్తుంది.

**చట్టపరమైన రక్షణలు ఏర్పాటు**

దాదాపు రెండు దశాబ్దాల క్రితం అంటే 1994లో భారత పార్లమెంటు అవయవదానం పై ఒక సమగ్రమైన చట్టాన్ని చేసింది. ఈ మానవ అవయవాల మార్పిడి చట్టం (Transplantation of Human Organs Act - TOHA)అవయవాలను శరీరం నుండి తొలగించేటప్పుడు, నిల్వ రవాణా చేసేటప్పుడు మరొక వ్యక్తి శరీరంలో అమర్చేటపుడు అనుసరించాల్సిన మార్గదర్శకాలనను అణువణువునా నిర్వచించింది. ఈ చట్టం ఫిబ్రవరి 1995 నుండి జమ్ముకాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మినహా దేశమంతటా అమలులోకి వచ్చింది. ఈరెండు రాష్ట్రాలలో ఇలాంటి చట్టాలు అప్పటికే అమలులో ఉన్నాయి. ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం పవిత్రమైన ఈ అవయవాదానం వ్యాపారాత్మకంగా మారకుండా చూడటమే! అవయవాలను శరీరం నుండి ఎవరు వేరు చేయాలి, వారికి ఉండవలసిన అర్హతలు అనుభవం ఏమిటి, ఎలా నిల్వ / రవాణా చేయాలి, ఈ పనులు చేసే, మరియు అవయవాలను మార్పిడి చేసే ఆసుపత్రుల నియంత్రణ, అటువంటి ఆసుపత్రుల రిజిస్ట్రేషన్, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన శిక్షలు జరిమానాలు మొదలైన అంశాలన్ని ఈ చట్టంలో పొందుపరచబడి ఉన్నాయి. తర్వాత కాలంలో ఈ THOA చట్టానికి 2011లో సవరణ చేసి ఎముకలు, చర్మము, గుండెకవాటాలు, కార్నియా, గుండె, లివరు, పిత్తాశయం, మూత్రపిండాలు వంటి వాటి విషయాలుతో కూడా విస్తృతమైన రక్షణ చర్యలు పొందుపరిచారు. మరొకసారి 2013లో ఈ చట్టాన్ని సవరించి అవయవాల అక్రమ రవాణాను అరికట్టే మార్గదర్శకాలను కూడా చేర్చారు.

మొత్తం మీద తగిన చట్టపరమైన రక్షణలు అందుబాటులో ఉన్నాయి. అయినా మన దేశ సామాజిక పరిస్థితులలో సామాజిక చట్టాలను తు.చ. తప్పక అమలు చేయడం అత్యంత కష్టం, దాదాపు అసాధ్యంకూడా! కనుకనే THOA అవయవాల అక్రమ రవాణాను సమస్యగా అరికట్టలేకపోయింది. అంతేకాదు, ఎన్నో క్లిష్టమైన అంశాలు సామాన్యుల అవగాహనకు దూరంగా ఉన్నాయి. ఉదాహరణకు 'బ్రెయిన్ డెడ్' కేసులలో అలాగ ప్రకటించడానికి ప్రభుత్వం కొన్ని ఎంపిక చేసిన పెద్ద ఆసుపత్రులను వాటిలోని సీనియర్ వైద్యులను గుర్తించింది. అలా గుర్తించబడ్డ ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించబడిన రోగుల శరీరాలనుండి కొన్ని అవయవాలను విడిగా తీసి అవసరమైన వారికి అమర్చి వారిని పునర్జీవితులను చేయవచ్చు. అయితే ఇలాంటి బ్రెయిన్ డెడ్ కేసులలో పైన చెప్పినట్లు గుండె ఇంకా కొట్టుకుంటునే ఉన్నది కదా అని రోగికి సంబంధికులు సందేహపడవచ్చు. **ఇలా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులను 48 గంటల వరకూ గుండె పనిచేస్తూనే ఉంటుంది. అవయవదానానికి ఈ 48 గంటలు అత్యంత ప్రధానమైనవి.** అయితే రోగి సంబంధికులు దీనిని కారుణ్యమరణంగా వాదించవచ్చు. అలా శరీర భాగాలు అవసరమైన రోగి బంధువుల దృష్టితో చూస్తే ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంటుంది. ముందుగా ధ్రువీకరించబడిన అధికారి బ్రెయిన్ డెడ్ ప్రకటన చేయాలి. తర్వాత అలా మృతి చెందిన వ్యక్తి బంధువులు అవయవదానానికి అంగీకరించాలి. తర్వాత చట్ట ప్రకారం రాత కోతలన్నీ పూర్తవ్వాలి. ఇదంతా ఆ రాష్ట్రంలోని సంబంధిత అధికారి సమక్షంలో జరగాలి. **ఇలా ఒక వ్యక్తిని బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించడానికి గుర్తించబడిన నలుగురు వైద్యుల బృందం (అందులో ఒకరు తప్పనిసరిగా న్యూరాలజిస్ట్ ఉండాలి) అవసరమైన పరీక్షలన్నీ ఒకసారి చేసి మరో ఆరు గంటల తర్వాత మరొక్కసారి తిరిగి చేయాలి. ఆ తర్వాతనే బ్రెయిన్‌డెడ్ ప్రకటన చేయాలి. అపుడే అలా మృతి చెందిన వ్యక్తి అవయవాలను మరో వ్యక్తికి మార్చవచ్చును. ఇదంతా నిర్దేశిత 48 గంటలలోనే పూర్తవ్వాల్సి ఉంటుంది.**

## అవగాహన ఆచరణ - ఆదర్శం

చాలా మంది నిపుణులు ఈవిధానాన్ని సత్వరమే మరింత సులభతరం చేయాలని వాదిస్తున్నారు. మన భారతీయ చట్టాలు ఇంతటి పవిత్రమైన బాధ్యత వాణిజ్యరూపం తీసుకోకుండటానికి పూర్తి నిజాయితీతో కృషిచేస్తున్నప్పటికీ, నిర్దేశిత విధానాన్ని అనుసరించడానికి పుణ్యకాలం కాస్తా హరించుకుపోతున్నది. ఇది చాలా తీవ్రమైన ఆటంకం. ఏమంటే ఒక్కోక్కసారి దాత గ్రహీత రోగుల ఆరోగ్యపరిస్థితిని బట్టి సమయం చాలా తక్కువగా ఉండవచ్చు. మన 120 కోట్ల జనసంద్రంలో అతి సూక్ష్మశాతం మాత్రమే ఇటువంటి అవయవ దానానికి తమ అంగీకారిన్ని తెలియచేస్తున్నారు.

ఈ మధ్యకాలంలో మీరెప్పుడైనా ఆకట్టుకునే ప్రకటనను కానీ ప్రచారాన్ని కానీ ఈ అవయవ దానంపై చూశారా? సమాచారం, అవగాహన అనేవి ఎల్లపుడు అత్యంత ప్రాముఖ్యత కలవి. ఈ దిశగా ఒక్క ప్రతిభావంతమైన అవగాహన కార్యక్రమం లేకపోవడం చాలా దురదృష్టకరం. కొంతలో కొంత రక్తదానాన్ని గూర్చి నేత్రదానాన్ని గూర్చి అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ అవి కూడా సమాజంలోని అట్టడుగు స్థాయికి చేరడంలేదు. మనలో ఎంతమందికి తమ మెదడు మృతి తో చనిపోయిన బంధువులు అవయవాలను మరొక కష్టంలో / అవసరంలో ఉన్న వ్యక్తికి అందచేయడంలోని సంతృప్తి అనుభవైక వేద్యము? ఎంతమంది ఇలాంటి ఆదర్శాలకు కట్టుబడతారు? ఎముకమజ్జను దానం చేయడం రక్తదానంమంత సులభమని మనలో ఎంతమందికి తెలుసు? ఒకవేళ తెలిసినా ఎంతమంది ముందుకు వస్తున్నారు? మృతి చెందిన వారి అవయవదానం సరే, బ్రతికున్న వారి అవయువాల దానంలోనే ఉన్నది చిక్కంతా, మార్పిడి చేయదలచినఅవయవాలకు సంబంధించి రక్తకణాల దానం వంటి వాటికి ఆపరేషన్లు అవసరంలేకపోయినా పదిసార్లు ఆసుపత్రి చుట్టూ తిరగాలి. మూలకణాల దానం సమయంలో అట్టి కణాల సంఖ్యను పెంచడానికి వాడే మందు డిఎన్ఎ టెక్నాలజీతో తయారయ్యే 'ఫిల్గ్రాస్టిమ్'కు సైడ్ఎఫెక్ట్స్ ఎక్కువ కనుక అవగాహన అత్యంత కీలకం. ఒకసారి ప్రజలకు ఇలాంటి విధానాలను గూర్చిన సమగ్ర అవగాహన వస్తే ఇక సమస్య ఉండదు. అవగాహనను సమాజంలోని అన్ని వర్గాలకు పంచి అకాల మరణాలను నివారించడానికి కాకపోతే ఈ అంశంపై ఇన్ని లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దేనికి?

నేత్రదానం విషయానికి వస్తే ఇది అంత క్లిష్టమైనది కాదు కనుక చనిపోయిన వ్యక్తి ఒక ఉదాత్త ఆశయంతో పత్రాలపై సంతకాలు చేసి ఉండవచ్చుకానీ అతను మరణించాక దుఃఖములో ఉన్న అతని బంధువులను కార్నియా తీసుకు వెళ్తామని అడిగితే వ్యవహారం తలక్రిందులుకావచ్చు. మరణించిన కొద్ది గంటలలోనే కార్నియాను తీయవలసి ఉంటుంది. ఆ నిర్ణీత సమయం దాటితే అది వృథా ప్రయాస



అవుతుంది. ఖచ్చితమైన సమాచారం ఏదీ లేదు కానీ , అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం మన దేశంలో సుమారుగా 12 మిలియన్ల మంది అంధులు ఉన్నారు. వారిలో దాదాపు రెండు మిలియన్ల మందికి కార్నియా అమరికతో చూపు వచ్చే పరిస్థితి ఉన్నది. అయితే ఒక అంచనా ప్రకారం సంవత్సరానికి ఒక లక్ష కార్నియాలు అవసరమైతే కేవలం 20వేల మందికి మాత్రమే అందుతున్నాయి. మిగిలిన లోటును దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో మరణిస్తున్నవారిలో కేవలం ఒకశాతం మంది కార్నియాలతో పూరించవచ్చు. అయితే కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ అంధత్వ నివారణ సంస్థ వారి అంచనాల ప్రకారం 2011-12 సం.లో దేశవ్యాప్తంగా కేవలం 49 వేల నేత్రాల సేకరణ మాత్రమే జరిగింది. మూత్ర పిండాలు, కాలేయం, గుండెలమార్పిడి లో కూడా ఇదే పరిస్థితి.

కేంద్రరాష్ట్రాల మధ్య ఆరోగ్య విషయాలకు సంబంధించి ఎన్ని వైషమ్యాలున్నా, కొన్ని రాష్ట్రాలు ప్రజలకు ప్రయోజనం చేకూర్చుడానికి విశేష కృషి చేస్తున్నాయి. వాటిలో తమిళనాడు ఒకటి. విస్తృతమై ఏర్పాట్లు, కేంద్రీకృత నమోదు విధానం ద్వారా ఆ రాష్ట్రం ప్రతి పదిలక్షల మంది ప్రజలకు నేత్రదానం 0.8శాతం చొప్పున సాధించింది. అనేకమంది నిపుణులను సంప్రదించి అనేక సదస్సులను నిర్వహించి తుదకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ధిష్ఠమైన మార్గాన్ని గుర్తించి వేగంగా అవయవాదానం జరిగేటట్లు ఏర్పాటు చేసింది. నేడు మరణించిన వారి నుండి అవయవ సేకరణలో తమిళనాడు దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. కేరళ కూడ ఇదే మార్గంలో ముందడుగు వేస్తున్నది.

మొత్తం మీద ఈ అంశంలో ఎంతో కృషి జరిగినా, గమ్యం చేరడానికి ఇంకా ఎంతో దూరం ప్రయాణించాల్సి ఉంది. పగటికల అనుకున్నా సరే, ఏ ఒక్క పౌరుడు కూడా సరైన సమయంలో అవయవ దానం జరగక మరణించే స్థితి రాకూడదు. ఇందుకు తగిన విధానాలు, వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలలో ఆదర్శాలు కూడా సజీవంగానే ఉన్నాయి. కావాలిసందల్లా వ్యవస్థను చైతన్యవంతం చేయడమే! ఈలక్ష్యం కేవలం కలగా మాత్రమే మిగలకూడదని కోరుకుందాం. ■




## గ్రామ చైతన్యం



నాగాలాండ్‌లోని గరిఫెమ గ్రామం మన దేశంలోని మొట్టమొదటి పొగాకు రహిత గ్రామంగా ఘనత వహించింది. గ్రామసభ తీసుకున్న ఒక నిర్ణయం ప్రకారం, గ్రామంలో ఎవరైనా పొగాకును గానీ, పొగాకు ఉత్పత్తులను గానీ అమ్మినా, సరఫరా చేసినా లేదా మద్యం తాగి గ్రామ శాంతికి భంగం కలిగించినా వెయ్యి రూపాయల జరిమానా విధిస్తారు. అదేవిధంగా బీడి, పాన్, వక్కపొడి లేదా పొగలేని పొగాకును బహిరంగంగా వినియోగిస్తే రూ. 500లు జరిమానా విధిస్తారు.

ఇదిలా ఉంటే మధ్యప్రదేశ్‌లోని హర్దాజిల్లా భున్నాస్ గ్రామ ప్రజలు మరొక సంచలన తీర్మానాన్ని చేశారు. అదేమిటంటే గ్రామంలో ఎవ్వరైనా బహిరంగ మలవిసర్జన చేస్తే ప్రభుత్వం అందచేస్తోన్న వివిధ సేవలు



రాయితీలను ఆపేస్తారు. అదనంగా వందరూపాయల జరిమానా కూడా ఉంటుంది. గ్రామ పంచాయితీ కార్యదర్శి మనీష్ వ్యాస్ మే 31న ఈ మేరకు గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలియచేశారు. తీర్మానం అమలును పర్యవేక్షించడానికి ఒక నిఘా సంఘాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. గ్రామంలో ఉన్న జనాభాకు 323 ఇళ్ళు ఉన్నాయని ,దీనిలో 273 ఇళ్ళలో ఇంతకు ముందే మరుగుదొడ్లు, ఉన్నాయనీ, మిగతా వారికి 'మలయుద్ధ' పథకం క్రింద మరుగుదొడ్లను నిర్మించారని వ్యాస్ తెలియచేశారు. జిల్లాను సంపూర్ణంగా ఈ అమర్యాదకరమైన అలవాటు నుండి విముక్తి చేయడానికి **మలయుద్ధ** పథకాన్ని ప్రారంభించినట్లు జిల్లా పంచాయితీ అధికారి గణేశ్ శంకర్‌మిశ్రా తెలియచేశారు.

## యువ చైతన్యం

సుప్రసిద్ధ సాఫ్ట్‌వేర్ నిపుణుడు ప్రణవ్ మిస్త్రీ అత్యంత ఆకర్షణీయమైన అమెరికన్ శామ్‌సంగ్ కంపెనీలో పరిశోధక విభాగం డైరక్టర్ పదవిని వదలి ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూచనల ప్రకారం దేశంలో శాస్త్ర సాంకేతిక ఉన్నతికి కృషి చేయడానికి దేశానికి తిరిగి వచ్చారు. గుజరాత్‌లోని పలన్‌పూర్ జిల్లాలోని ఒక చిన్న పట్టణానికి చెందిన మిస్త్రీ గతంలో మైక్రోసాఫ్ట్, గుగూల్, సిఎంయు, నాసా, యునెస్కో మరియు జపాన్‌సైన్స్ & టెక్నాలజీ వంటి ప్రపంచస్థాయి సంస్థలలో అనేక ఉన్నత పదవులలో సేవలందించారు. వేరబుల్ టెక్నాలజీ, అగ్‌మెంటెడ్ రియలిటీ, శాంసంగ్ స్మార్ట్‌వాచ్ వంటి ఉత్కృష్ట ఆవిష్కరణలు ఆయనవే! భారతదేశం గడచిన దశాబ్దంలోనే సూపర్‌పవర్‌గా రూపొంది ఉండాల్సింది. కాని నిర్వహణ సరిగా లేక కుదరలేదు అనేది అయన అభిప్రాయం.




## సౌర విమానం



ప్రపంచంలో మొట్ట మొదటి సౌరశక్తి విమానం ఆకాశంలో విహారించడానికి సిద్ధంగా ఉంది. బోయింగ్ 747 పరిమాణంలో ఉండే ఈ 'సోలార్ ఇంపల్స్' లోహ విహంగం బరువు మూడుటన్నుల కన్నా తక్కువ, గత సంవత్సరం అమెరికా ప్రయోగించిన సాంకేతికంగా ఉన్నతంగా ఉండే ఈ విమానాన్ని వచ్చే సంవత్సరం స్విట్జర్‌లాండ్‌లోని పేరిన్ విమానాశ్రయం నుండి ప్రయోగిస్తామని రూపకర్తలు బెట్రండ్ పికార్ట్ ఆండ్రీ బోర్స్ బేర్గేలు తెలిపారు.

## నెల్సన్ మండేలా అవార్డు



నెల్సన్ మండేలా స్మృతి చిహ్నంగా జాతి వివక్షతకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషిని గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి ఒక అవార్డును నెలకొల్పింది. ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి బాన్‌కిమూన్ ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేవలం ఉపన్యాసాలు, ఉత్సవాలు చేసేవారికి కాక జాతుల మధ్య వివక్షతను రూపుమాపటానికి యదార్ధంగా కృషి చేసేవారికే ఈ అవార్డును ప్రతి సంవత్సరం అందచేస్తామని చెప్పారు.

## జూన్ ఒకటి ప్రపంచ పాల దినోత్సవం



ఇకపై ప్రతి సంవత్సరం జూన్ ఒకటవ తేదీని 'ప్రపంచ పాలదినోత్సవంగా' నిర్వహిస్తారు. ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ ఐక్యరాజ్యసమితిలోని ఆహార వ్యవసాయ విభాగం (ఎఫ్ఎఓ) పాలద్వారా లభించే పౌష్టిక విలువల గురించి అన్ని దేశాల ప్రజలలో అవగాహనను మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నట్లు వెల్లడించింది. వివరాలను ఇంటర్నేషనల్ డైరీ సమాఖ్యవారి వెబ్‌సైట్‌లో చూడవచ్చును.


## ప్రపంచ శాంతి సూచిక



ప్రపంచ శాంతి సూచిక తాజానివేదిక ప్రకారం గుర్తించిన 162 దేశాల జాబితాలో మన దేశం 143వ స్థానంలో ఉన్నది. దక్షిణాసియా ప్రాంతంలో భూటాన్, మొత్తం సూచికలో ఐస్‌లాండ్ అత్యంత ప్రశాంతమైన దేశాలుగా మొదటిస్థానాన్ని ఆక్రమించాయి. తర్వాతి స్థానాలలో వరుసగా డెన్మార్క్, ఆస్ట్రియా, న్యూజిలాండ్, స్విడ్జర్లాండ్, ఫిన్లాండ్, కెనడా, జపాన్, బెల్జియం, నార్వేలు ఆక్రమించాయి. మన దక్షిణ ఆసియా ప్రాంతంలో మన దేశం ఐదవ స్థానంలో ఉన్నది. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఇంతవరకు అత్యంత హింసాపూరిత దేశంగా పేరుగాంచిన ఆఖరు స్థానంలో ఉండే ఆఫ్ఘనిస్తాన్‌ను తాజా నివేదికలో సిరియా తోసిరాజన్నది. దేశాలలో అంతర్గతంగా జరిగే ఘర్షణలు ఆయా దేశాలు మిలిటరీ పై చేసే వ్యయాల ఆధారంగా ఈ సూచిని రూపొందిస్తారు. జాబితా అడుగు నుండి సిరియా ఆఫ్ఘనిస్తాన్, దక్షిణ సూడాన్, ఇరాక్, సోమాలియా, సుడాన్, మధ్యఆఫ్రికా రిపబ్లిక్, కాంగో, పాకిస్తాన్, ఉత్తరకొరియాలున్నాయి. మన పొరుగు దేశం పాకిస్తాన్ 154వ స్థానంలో ఉన్నది. ఇలాంటి హింసాత్మక చర్యల వల్ల ఈ దేశాలన్నీ 2013 వ సంవత్సరంలో మొత్తం 9.8 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన సంపదను కోల్పోయాయి. ఉగ్రవాద చర్యల కారణంగా 2013 వ సం.లో 17,800 మంది చనిపోయారు. ఈ నివేదిక ప్రకారం ఆఫ్ఘనిస్తాన్ తర్వాత నేరపూరిత తత్వం మన దేశంలోనే అధికం.

శాంతియుత దేశంగా మొదటిస్థానంలో నిలిచిన ఐస్‌లాండ్ దేశానికి ఇటీవలి వరకు అసలు రక్షణ దళాలు /మిలిటరీ కూడా లేవు. అయితే 20 మిలియన్ అమెరికన్ డాలర్ల బడ్జెట్‌తో 2008లో ఏర్పాటు చేసిన దళాన్ని కూడా ఇటీవలి పొదుపు చర్యలలో రద్దుచేశారు.

## వ్యవసాయ నిపుణుడు రాజారావుకు అంతర్జాతీయ పురస్కారం



హరితవిప్లవం తర్వాత అంతటి స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా గోధుమ దిగుబడి 200మిలియన్ టన్నుల అధికంగా రావడానికి విశేష కృషి చేసిన మన దేశంలో జన్మించిన వ్యవసాయ శాస్త్రవేత్త సంజయ్‌రాజారాంకు ప్రపంచ ఆహార పురస్కారం లభించింది. డా. రాజారాం చలికాలంలో పండే గోధుమ వంగడాలలో సంకరజాతులను ఆవిష్కరించి, ఈ ఘనత సాధించి 2.5 లక్షల డాలర్ల బహుమతిని గెల్చుకున్నారు. ఈ పురస్కారాన్ని అంతర్జాతీయంగా వ్యవసాయ రంగంలో నోబెల్ బహుమతిగా పరిగణిస్తారు. ఈ పురస్కారాన్ని అందచేసే సంస్థ అధ్యక్షుడు కంబోడియా లోని అమెరికన్ రాయబారి కెన్నెత్ ఎం.క్విన్ తన ప్రశంసాపత్రంలో ప్రముఖ నోబెల్ బహుమతి గ్రహీత నార్మన్‌బోర్లాగ్‌తో కలిసి మెక్సికోలో పనిచేసి మొత్తం ఆరు ఖండాలలోని 61 దేశాలకు 480 సంకరజాతి అధిక దిగుబడినిచ్చే గోధుమ వరంగడాలను రాజారాం ఒక్కడే అందచేశారని శ్లాఘించారు. ఈ పురస్కారాన్ని డా. బోర్లాగ్ 1986లో ప్రారంభించారు.

## జ్ఞానపీఠ్ అవార్డు



ప్రముఖ హిందీ కవి కేదారనాథ్‌సింగ్ 49వ జ్ఞానపీఠ్ పురస్కారం 2013 గెలుచు కున్నారు. హిందీ భాషలో ఈ అవార్డు పొందిన వారిలో ఈయన 10వ వ్యక్తి. ఉత్తరప్రదేశ్ బలియాలో జనించిన 80 సం.రాల కేదారనాథ్ అనేక కవితలు, వ్యాసాలు కథలు రాశారు. ఈ అవార్డు క్రింద ఆయనకు కేంద్రప్రభుత్వం 11 లక్షల రూపాయలను, ఒక జ్ఞాపికను అందచేస్తుంది.

*యోజన సంపాదకవర్గం*

# విజ్ఞాన విపంచి




ప్రాతూరి పోతయ్యశర్మ

1. ఐఎన్ఎస్ హరిహంత్ వివరాలేవి?
(ఎ) భారతదేశం నిర్మిస్తున్న 6000 టన్నుల, 111 మీటర్ల, జలాంతర్గామి (బి) 83 మెగావాట్ల యురేనియం రియాక్టర్ విద్యుచ్ఛక్తితో పనిచేస్తుంది (సి) 110 మంది ఇండియన్ నావికాదళం వారు దీన్ని నడిపిస్తారు (డి) పైవన్నీ

2. స్టాట్యుటరీ లిక్విడిటీ రేషియోని ఆర్‌బిఐ, 14-6-2014నుండి ఎంతకు తగ్గిస్తున్నట్లుగా ప్రకటించింది?
(ఎ) 24% (బి) 22.5%
(సి) 26% (డి) 28%

3. ప్రస్తుతం భారతదేశం నుండి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ గవర్నర్‌గా ఎవర్ని నియమించారు ?
(ఎ) పి. చిదంబరం (బి) అరుణ్‌జైట్లీ
(సి) రవికాంత్ (డి) అరవింద్‌మాయారాం

4. తెలంగాణా రాష్ట్ర సరిహద్దులేవి?
(ఎ) ఆంధ్రప్రదేశ్ (బి) కర్ణాటక, మహారాష్ట్ర
(సి) చత్తీస్‌ఘడ్ (డి) పైవన్నీ

5. తెలంగాణా రాష్ట్ర వివరాలేవి?
(ఎ) జనాభా 3.53కోట్లు * (బి అక్షరాస్యతరేటు : 67.22* (సి) తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు అధికార భాషలు (డి) పైవన్నీ ( * 2011 జనాభా లెక్కల ప్రకారం)

6. 2014లో హాకీ వరల్డ్‌కప్ ఎక్కడ నిర్వహించారు?
(ఎ) దిహేగ్ (బి) కైలాలంపూర్
(సి) మనిలా (డి) బాంకాక్

7. 12 జూన్, 2014 నుండి ఎక్కడ ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీ ప్రారంభించారు?
(ఎ) బ్రెజిల్ (బి) రష్యా
(సి) కతార్ (డి) జర్మనీ

8. 2022లో ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ ఎక్కడ నిర్వహిస్తారు?
(ఎ) న్యూయార్క్ (బి) కతార్
(సి) మాడ్రిడ్ (డి) లిస్‌బాన్

9. హిమాలయ పర్వతాలలో పుట్టే నదులు ఏవి?
(ఎ) సింధు, బ్రహ్మపుత్ర (బి) గంగ
(సి) సాల్వీన్ & మెకాంగ్ (డి) పైవన్నీ

10. హిమాలయాల్లో జనించే ప్రముఖ 5 నదుల పరివాహక ప్రాంతంలో నివసించే 1.3 బిలియన్ల మంది, ఎన్ని దేశాలలో నివశిస్తున్నారు?
(ఎ) 12 (బి) 50 (సి) 25 (డి) 30

11. "టాయిలెట్‌ఫస్ట్, టెంపుల్ లేటర్' మరుగుదొడ్డి ముందు తర్వాత దేవాలయం) అనే స్ఫూర్తి ఇచ్చిందెవరు?
(ఎ) బిందేశ్వర్ పాఠక్ (బి) నరేంద్రమోడి
(సి) ఎల్.కె. అద్వానీ (డి) నితిన్ గడ్కరీ

12. నూతన ఆంధ్రప్రదేశ్ వివరాలు ఏవి?
(ఎ) 13 జిల్లాలతో ఆవిర్భవించింది (2014లో) (బి) సుమారు రూ. 15,691కోట్లు లోటు బడ్జెట్‌తో ప్రారంభమైతుంది. (సి) అప్పుల భారం సుమారు రూ. 85,000 కోట్లు (డి) పైవన్నీ

13. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) "ది బాల్లడ్ ఆఫ్ రీడింగ్ గోల్" : ఆస్కార్ వైల్డ్ (బి) 'ది రిపబ్లిక్' : ప్లేటో (సి) 'ది లైట్ హౌస్' : వర్జీనియా వోల్ఫ్ (డి) పైవన్నీ

14. జయ జయహే తెలంగాణ జనని జయకేతనం అనే గీతాన్ని రాసిందెవరు?
(ఎ) దాశరథి (బి) అందెశ్రీ (అందెయల్లన్న)
(సి) డా. సి. నా.రెడ్డి (డి) కాళోజి

15. నల్లధనం మీద వేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం చైర్మన్ ఎవరు?
(ఎ) జస్టిస్ ఎం.బి. షా (బి) జస్టిస్ అరిజిత్ పసాయత్ (సి) రాజేంద్ర మల్‌లోథా (డి) పి. సదా శివన్

16. 16వలోకసభలో ప్రతిపక్ష పార్టీలేవి వారి సీట్లెన్ని?
(ఎ) కాంగ్రెస్ (ఐ):44 (బి) ఎఐఎడిఎంకె : 37 (సి) టిఎంసి : 34& బిజెపి:20 (డి)పైవన్నీ (అన్నీ కలిపి 91 సీట్లు)

17. ప్రస్తుతం మరియు గతంలో లోక్‌సభలో 'లీడర్ ఆఫ్ అపోజిషన్" లేనిది ఎప్పుడెప్పుడు?
(ఎ) 1969 వరకు లోక్‌సభలో అపోజిషన్ లీడర్ లేదు (బి) 1980 నుండి 1989 మధ్య కాలంలో ఇలాంటి పరిస్థితి వచ్చింది
(సి) అపోజిషన్ లీడర్ కావాలంటే లోక్‌సభలో కనీసం 10% సీట్లు రావాలి. (ప్రస్తుతం కాంగ్రెస్‌కి 44 సీట్లు మాత్రమే? (డి) పైవన్నీ

18. నరేంద్రమోడీ ప్రమాణస్వీకారానికి వచ్చిన సార్క్ దేశాల నేతలు ఎవరు?
(ఎ) పాకిస్తాన్ : నవాజ్ షరీఫ్ (బి) ఆఫ్ఘనిస్తాన్ : హమీద్ కర్జాయ్ (సి) శ్రీలంక : మహేంద్రరాజపక్షే (డి) పైవన్నీ

19. యెర్సినియా పెస్టిస్ పరాన్నజీవి వల్ల వచ్చే వ్యాధి ఏది?
(ఎ) ప్లేగ్ (బి) మలేరియా
(సి) పోలియో (డి) డెంగ్యూ

20. పరమాణురియాక్టర్ల ప్రమాదం వల్ల బహిర్గతం అయ్యే రేడియో ఐసోటోప్‌లు ఏవి? ఇతర వివరాలేవి?
(ఎ) అయోడిన్ – 131 (బి) సీసియం – 137
(సి) ఫైకుషిమారియాక్టర్ల నుండి వెలువడిన రేడియోధార్మిక కిరణాలు సగటున 10 కన్నా తక్కువగా ఉంది. (డి) పైవన్నీ

21. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర రేఖ పొడవు ఎంత? (కిలో మీటర్లలో)
(ఎ) 932 (బి) 972 (సి) 1062 (డి) 1152

22. ఏజ్ ఆఫ్ హాలోగ్రాం" ను ఏ పర్యాయపదాలతో వాడుతున్నారు?
(ఎ) ఏజ్ ఆఫ్ షాడోస్ (బి) ఎరా ఆఫ్ సిమ్యులేషన్ (సి) ఏజ్ ఆఫ్ ఇన్‌స్టాంటైనిటి (లేక) లిక్విడ్‌మోడర్నిటి (డి) పైవన్నీ (ప్రస్తుతం మనం ఉన్న సామాజిక వ్యవస్థకి వాడుతున్నారు)

23. పెట్రో పోరోషెంకో ఏ దేశ రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
(ఎ) కజకిస్తాన్ (బి) ఉక్రెయిన్
(సి) ఉజ్‌బెకిస్తాన్ (డి) తుర్క్‌మెనిస్తాన్

24. ఇటీవల బంగారం ధర బాగాపడిపోవటానికి గల కారణాలేమిటి?
(ఎ) యుఎస్ ఎకానమీ శక్తివంతంకావటం
(బి) ధనాన్ని షేర్లలో పెట్టుబడిగా పెట్టడం
(సి) భారతదేశ రూపాయి బలపడటం, ఆర్‌బిఐ బంగారం దిగుమతి సరళతరం చేయడం
(డి) పైవన్నీ

25. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా ప్రకారం, మ్యూచువల్ ఫండ్స్‌లో ఆస్తుల విలువ ఎన్నికోట్ల రూపాయలను దాటింది?
(ఎ) 5 లక్షల కోట్లు (బి) 10 లక్షలకోట్లు
(సి) 6 లక్షల కోట్లు (డి) 12 లక్షలకోట్లు

26. అండమాన్ నికోబార్ – జావా –సుమాత్రా సబ్ డక్షన్ జోన్ లో వచ్చే భూకంపాల వలన ఏ విపత్తు రావచ్చును?
(ఎ) సునామి (బి) అడవుల్లో మంటలు
(సి) పర్వతాలు ప్రేలుట (డి) తుఫాన్లు

27. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) STH : స్టార్ ట్రేడింగ్ హౌసెస్ (బి) CAD : కరెంట్ అకౌంట్ డెఫిసిటి (సి) GML: గోల్డ్ మెటల్ లోన్స్ (డి) పైవన్నీ

28. వికలాంగులకు అనుకూలంగా ఏటిఎంలలో ఏవి ఏర్పాటు చేయమని ఆర్‌బిఐ తెలిపింది?
(ఎ) బ్రెయిలీ కీపాడ్స్ (బి) టాకింగ్ ఏటిఎంలు, మాగ్నిఫైయింగ్, గ్లాస్‌లు (సి) ఏటిఎంలోనికి వెళ్ళటానికి రాంప్‌లు (డి) పైవన్నీ

29. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) హైదరాబాద్ & హైదరాబాదీన్ :కారెన్‌లియోనార్డ్ (బి) ఇన్‌సెర్చ్ ఆఫ్ లవ్ : ఎహ్‌సాన్ మషాద్ (సి) 'ఫిచ్ ఇట్' : దేవ్‌ప్రసాద్ (డి) పైవన్నీ

30. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 1.11.1956 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి : నీలం సంజీవ రెడ్డి (బి) నిజాం సంస్థానం యూనియన్‌లో విలీనం అయిన తర్వాత హైదరాబాద్ స్టేట్ ముఖ్యమంత్రి : ఎ.కె. వెల్లోడి (సి) 1952 ఎన్నికల తర్వాత హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి:బూర్గులరామకృష్ణారావు(డి) పైవన్నీ

31. ఆఫ్ఘనిస్తాన్ నేషనల్ మ్యూజియంలో ఉన్న బౌద్ధ బిక్షాపాత్ర వివరాలేవి?
(ఎ) దీన్ని గ్రీనిష్ – గ్రేగానైట్ రాయితో తయారు చేశారు (బి) 1.75 మీటర్ల డయామీటర్; ఎత్తు : 4 మీటర్లు; అంచుల దగ్గర 18 సెంటీమీటర్ల మందం (సి) 400 కిలోగ్రాముల బిక్షపాత్రపై, పెర్షియన్‌భాషలో, అరబ్బీలిపిలో బుద్ధుని జీవనయానం, ప్రవచనాలు రాసి ఉన్నాయి (డి) పైవన్నీ

32.టాల్ స్టాయ్ ఫార్మ్' వివరాలేవి?
(ఎ) దక్షిణ ఆఫ్రికాలోని జూహన్నాస్‌బర్గ్‌లో ఉంది (బి) 1910లో గాంధీ మహాత్ముడు ప్రారంభించాడు (సి) 1,100 ఎకరాల స్థలాన్ని హెర్మాన్ కల్లెన్ బాఛ్ ఉచితంగా ఇచ్చాడు (డి) పైవన్నీ

33. 'ది సబ్ స్టాన్స్ & దిషాడో' పుస్తకం (దిలీప్ కుమార్ గురించినది) ఎవరు రాశారు?
(ఎ) దుయ్ తారాసయ్యర్ (బి) జెకె రౌలింగ్
(సి) అరుంధతీరాయ్ (డి) అరవింద్ అడిగా

34. ఇజ్రాయిల్ నూతన అధ్యక్షుడెవరు?
(ఎ) షిమన్‌పెరెస్ (బి) రూవెన్ రివ్లిన్
(సి) గోల్డామీర్ (డి) వీరెవరూ కాదు

35. జిన్నా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఎక్కడుంది?
(ఎ) కాబూల్ (బి) కరాచి, పాకిస్తాన్
(సి) ఇస్లామాబాద్ (డి)పెషావర్

36. యుఎన్ హై కమిషనర్ ఫర్ హ్యూమన్‌రైట్స్ ఎవరు?
(ఎ) నావిపిళ్ళై (బి) బాన్‌కిమూన్
(సి) క్రిస్టినాలాగాడీ (డి) జియాంగ్ కిం

37. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) LIC : మేనేజింగ్ డైరెక్టర్ : S.B. మైనక్ (బి) గుజరాత్ ముఖ్యమంత్రి : ఆనందిబెన్‌పటేల్ (సి) సిక్కిం ముఖ్యమంత్రి : పవన్ కుమార్ ఛామ్లింగ్ (డి) పైవన్నీ

38. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) మార్గరెట్ థాచర్ – పవర్ & పర్సనాలిటి : జోనాథన్ ఐట్‌కెన్ (బి) 'కాపిటల్ వార్స్' : డానియల్ పింటో (సి) 'ఫ్రం ఇండియాటు పాలెస్టీనా...': గీతాహరిహరన్ (డి) పైవన్నీ

39.జపాన్ దేశ రాజధాని టోక్యోనగరం ఏదీవిలో ఉంది?
(ఎ) రంజిత్‌కుమార్(బి) గోపాల్ సుబ్రమణియన్
(సి) నాబాంటూకి (డి) ఎన్. రియో

40. క్యూబాదేశం, యుఎస్ఎ నుండి ఎప్పుడు స్వతంత్రం పొందింది?
(ఎ) 1914 (బి) 1902
(సి) 1945 (డి) 1919

41. బీహార్ నూతన ముఖ్యమంత్రి ఎవరు?
(ఎ) జితన్ రాంమాంజీ (బి) డి.వై. పాటిల్
(సి) నితీష్‌కుమార్ (డి) హరీష్ రావత్

42. భారతరాజ్యాంగం ఆర్టికల్ 76(1) ప్రకారం ఇటీవల ఎవర్ని అటార్నీ జనరల్‌గా నియమించారు?
(ఎ) నానీఫాల్కీవాలా (బి) ముకుల్ రోహత్గీ
(సి) కపిల్ సిబాల్ (డి) రాంజెత్‌మలానీ

43. 14వ సొలిసిటర్ – జనరల్‌గా ఎవర్ని నియమించారు?
(ఎ) రంజిత్‌కుమార్ (బి) గోపాల్ సుబ్రమణియన్
(సి) నాబాంటూకి (డి) ఎన్.రియో

44. భారతదేశంలో ఉన్న13మేజర్ ఓడరేవులున్నాయి. వాటిల్లో ఏది ఎక్కడుంది?
(ఎ) కాండ్లాపోర్ట్ : గుజరాత్
(బి) జవహర్‌లాల్‌పోర్ట్‌ట్రస్ట : ముంబయ్
(సి) మార్మగోవాపోర్టు : గోవా (డి) పైవన్నీ

45. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్ ?
(ఎ) వాంగ్ ఈ : చైనా (బి) నిషాదేశాయ్‌బిస్వాల్ :యుఎస్ఎ (సి) సెర్గీలవరోవ్ : రష్యా (డి) పైవన్నీ (ఆయా దేశాల నుండి వచ్చిన మంత్రి హోదా ప్రముఖులు)

46. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) డైమండ్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్ట్ : హైస్పీడ్ రైళ్ళు (బి) ప్రధానమంత్రి క్రిషిసించాయీయోజన : ఇరిగేషన్ (సి)ఈ – భాషామిషన్ : భారతీయ క్లాసికల్‌భాషల అభివృద్ధికోసం(డి) పైవన్నీ

47. 2019లో మహాత్మాగాంధీ 150 జన్మదినం సందర్భంగా ప్రారంభించబోయే పథకం ఏది?
(ఎ) స్వచ్ఛ భారత్‌మిషన్ (పారిశుధ్యంకోసం)
(బి) నేషనల్ స్పోర్ట్స్, టాలెంట్ సెర్చ్‌సిస్టం
(సి) నేషనల్ మదరసామోడ్రనైజేషన్‌ప్రొగ్రాం
(డి) నేషనల్ మారిటైం అథారిటీ

48. 'బ్రాండ్ ఇండియా' కోసం, నూతన కేంద్ర ప్రభుత్వం ఏవి చేయదల్చుకుంది?
(ఎ) ట్రెడిషన్, టాలెంట్ (బి) టూరిజం, ట్రేడ్ (సి) టెక్నాలజీ (డి) పైవటిలను ఉపయోగించుకోదల్చుకుంది

49. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) సాగర్ మాలాప్రాజెక్ట్ : ఓడరేవులకోసం (బి) గూడ్స్ & సర్వీసెస్‌టాక్స్ (జిఎస్‌టి) ప్రవేశపెట్టడం (సి) బేటీబచావో, బేటీ పఢావో : ఆడపిల్లలకోసం (డి) పైవన్నీ

50. ఇంటర్నేషనల్ కంపారిజన్ ప్రొగ్రాం (ఐసిపి) డేటా ప్రకారం, ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) పర్చేజింగ్ పవర్ పారిటి అంచనాల ప్రకారం 15.1 (2011లో) యుఎస్ డాలర్లు (బి) వరల్డ్ బ్యాంక్ దారిద్ర్యరేఖ : యుఎస్ డాలర్లు 2 (రోజుకి) (సి) 2011–12లో జాతీయ దారిద్ర్యరేఖ : రూ. 902 నెలకి ఒక్కొక్కరికి (డి) పైవన్నీ

51. దారిద్ర్యరేఖను ఎవరెవరు అంచనావేశారు?
(ఎ) సురేష్ టెండూల్కర్ కమిటి & సి రంగరాజన్ కమిటి (బి) ఎం.బి. షా కమిటి
(సి) కేల్కర్ కమిటి (డి) 15వ ఆర్థిక సంఘం

52. ట్రైకలర్ (త్రివర్ణ) రివల్యూషన్ (విప్లవం)లోగల అంశాలేవి?
(ఎ) సెకండ్ గ్రీన్ రివల్యూషన్ (వ్యవసాయ రంగం) (బి) వైట్ రివల్యూషన్ (పాల ఉత్పత్తి) (సి) శాఫ్రన్ ఎనర్జీరివల్యూషన్ (సోలార్ పవర్) & బ్లూరివల్యూషన్ (మత్స్యసంపద, మత్స్యకారుల సంక్షేమం) (డి) పైవన్నీ (ప్రధాన మంత్రి తెలిపినవి)

53. 2015నాటికి ఇండియా – చైనా మధ్య ద్వైపాక్షికవాణిజ్య లక్ష్యం ఎంత? (యుఎస్ బిలియన్ డాలర్లలో)
(ఎ) 50 (బి) 100 (సి) 150 (డి) 200

54. ఇండియా - చైనా ఫ్రెండ్లీ ఎక్ఛేంజ్ సంవత్సరం ఏది?
(ఎ) 2014 (బి) 1954
(సి) 1962 (డి) 1971

55. లోక్‌సభలో, సభ్యులు, అర్ధచంద్రాకారంలో, ఎన్ని వరసలలోకూచుంటారు?
(ఎ) 15 (బి) 20
(సి) 30 (డి) 40

56. 16వ లోక్‌సభ స్పీకర్ ఎవరు?
(ఎ) మీరాకుమార్ (బి) సుమిత్రా మహజన్
(సి) జిఎంసి బాలయోగి (డి) మావలంకర్

57.ఈజిప్ట్ నూతన అధ్యక్షుడు ఎవరు?
(ఎ) అబ్దెల్ ఫతా అల్‌సిసి (బి) మోహమ్మద్ మోర్సీ (సి) అబ్దుల్ అజీజ్ బౌతెఫ్లికా (డి) వీరెవరూకాదు

58. ఈ క్రిందివాటిల్లో ఏ దేశాన్ని నూతన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముందుగా సందర్శించారు?
(ఎ) భూటాన్ (బి) జపాన్ & బ్రెజిల్ (బ్రిక్స్) (సి) యుఎన్ జనరల్ అసెంబ్లీ, న్యూయార్క్ & ఆసియాన్ సదస్సు (డి) జి–20 దేశాల సదస్సు & సార్క్ సదస్సు

59. 16వ లోక్‌సభ స్పీకర్ ఎవరు?
(ఎ) మీరాకుమార్ (బి) సుమిత్రా మహాజన్
(సి) జిఎంసి బాలయోగి(డి) జిడి మావలంకర్

60. లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన భారత రాష్ట్రపతి ఎవరు?
(ఎ) నీలంసంజీవరెడ్డి (బి) విగిరి
(సి) జాకీర్‌హుసేన్(డి) ఫక్రుద్దీ ఆలీ అహమ్మద్

61. భారత నావికాదళాధిపతి ఎవరు?
(ఎ) ఆర్.కె. ధోవెన్ (బి) వైస్‌ఎడ్మిరల్ అనిల్‌చోప్రా (సి) సుశీల్‌కుమార్ (డి) బిక్రంసింగ్

62. నైరుతీ రుతుపవనాలు కేరళలో ప్రవేశించి, పశ్చిమతీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ, ఒక ముక్క విడిపోయి అధికభాగం తేమ శాతంతో ఏ దేశపు సముద్ర తీరాన్ని తాకుతాయి?
(ఎ) ఓమన్ (బి) సిరియా
(సి) ఇజ్రాయిల్ (డి) లెబనాన్

63. నైరుతి రుతుపవనాలు సాధారణంగా తమిళనాడులో ఏ ప్రాంతాన్ని తాకుతాయి?
(ఎ) కోయంబత్తూరు – కడలూరు
(బి) చెన్నయ్ (సి) ఎగ్మోర్ (డి) కరైకాల్

64. గంగానది జన్మస్థలం ఏది?
(ఎ) గంగోత్రి (బి) బదరీనాథ్
(సి) కేదరానాథ్ (డి) జోషిమఠ

65.ఎల్‌నినో ఎక్కడ నుండి ఎక్కడివరకు వ్యాపిస్తుంది?
(ఎ) పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో నీరు వేడెక్కుతుంది (బి) ఆవేడి నీరు ఇండోనేషియా వరకు ప్రవహిస్తుంది (సి) హిందూ మహాసముద్రం – పసిఫిక్ మహాసముద్రంలో వేడినీరు ప్రవహిస్తుంటుంది (డి) పైవన్నీ (పై ప్రాంతాలలో 120 మిలియన్ మంది కోరల్ రీఫ్‌ల మీద ఆధారపడి జీవిస్తున్నారు)

66. ఫైనాన్షియల్ స్టెబిలిటి & డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ ఎవరు?
(ఎ) ఆర్థికమంత్రి : అరుణ్‌జైట్లీ (బి) ఎస్ఇబిఐ చైర్మన్ : ఆర్‌కె సిన్హా (సి) ఫార్వార్డ్ మార్కెట్ కమిషన్ హెడ్ : రమేష్ అభిషేక్ (డి) పిఎఫ్ఆర్‌డిఏ చైర్మన్ : అనూప్ వాధ్వాన్

67. నూతన నేషనల్ సెక్యూరిటీ ఎడ్వయిజర్ ఎవరు?
(ఎ) అజిత్‌కుమార్ దోవల్ (బి) శివశంకర మీనన్ (సి) వి.కె. సింగ్ (డి) జె.జె. సింగ్

68. తెలంగాణ రాష్ట్రం నుండి ఎవరు ఎవరెస్ట్ శిఖరం అధిరోహించారు?
(ఎ) సాధనపల్లి ఆనంద్‌కుమార్ & మలావత్ పూర్ణ (బి) టెన్సింగ్ నార్గే (సి) ఎడ్మండ్ హిల్లరీ (డి) వీరెవరూ కాదు

69. పాలార్ బేసిన్ వివరాలేవి?
(ఎ) తమిళనాడులో చిన్న పులియూర్ గ్రామం, గుమ్మిడి పూండి దగ్గరుంది (ఇది చెన్నయ్‌కి 55 కి.మీ. దూరంలో ఉంది) (బి) 1,800 చదరపు కి.మీ విస్తీర్ణం (సి) పెట్రోల్ నిక్షేపాలున్నట్లు ఆధారాలు లభించాయి(డి) పైవన్నీ

70. కేంద్ర ప్రభుత్వ మంత్రుల సంఖ్య భారత రాజ్యాంగం ఆర్టికల్ 72 ప్రకారం (91వ రాజ్యాంగ సవరణ 2003 ప్రకారం) శాసనసభ్యులలో ఎంత శాతం ఉండాలి?
(ఎ) 15% (బి) 25%(సి) 40% (డి) 30%

71.ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 2014 : ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ ఫామిలీ ఫార్మింగ్ (బి) ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల ఫ్యామిలీ ఫార్మ్స్ (వ్యవసాయ క్షేత్రాలు) (సి) 2025 : నాటికి జీరో హంగర్ ఛాలెంజ్ సాధించాలి (డి) పైవన్నీ (ఆగస్టులో చెన్నయ్ ఫామిలి ఫార్మింగ్ సమావేశాలు నిర్వహిస్తారు)

72. బ్రిక్స్ సమావేశం జులై, 2014లో ఎక్కడ నిర్వహించనున్నారు?
(ఎ) రష్యా (బి) బ్రెజిల్
(సి) చైనా (డి) దక్షిణ ఆఫ్రికా

73. ప్రపంచ శాంతి సూచిలో మనదేశం యొక్క స్థానం (మొత్తం 162 దేశాల్లో)?
(ఎ) 143 (బి) 130 (సి) 161 (డి) 162

74. గూడ్స్ & సర్వీసెస్ టాక్స్ (జిఎస్‌టి) విధించడం వలన, భారతదేశ జిడిపి వృద్ధిరేటు 1 నుండి 2 శాతం పెరుగుతుందని చెప్పిన అసోసియేషన్ ఏది?
(ఎ) SIAM (బి) MAIT
(సి) CEAMA (డి) ITEM

75. భారతదేశ అభివృద్ధి 2014లో ఎంత ఉంటుందని ప్రపంచ బ్యాంకు తెలిపింది?
(ఎ) 5.5% (బి) 6%
(సి) 7% (డి) 8%

76. మే 2014లో భారతదేశ ఎగుమతుల వృద్ధి రేటు 12.4% ఉండటానికి గల కారణాలేవి?
(ఎ) ఇంజనీరింగ్ గూడ్స్ (బి) పెట్రోలియం ఉత్పత్తులు (సి) గార్మెంట్స్ (దుస్తులు) (డి) పై అన్నింటి ఎగుమతులు ఎక్కువ కావడం చేత

77. థార్‌ఎక్స్‌ప్రెస్ పాకిస్తాన్‌లో ఖోక్రపార్ నుండి బయలుదేరి, భారతదేశంలో ఎక్కడవరకు వస్తుంది?
(ఎ) మునబావో (రాజస్థాన్ (బి) ముజఫరాబాద్ (సి) శ్రీనగర్ (డి) అట్టారి

78. గంగోత్రి నుండి పశ్చిమ బెంగాల్‌లోని సుందర్‌బన్స్ వరకు గంగానది ప్రవహించే దూరం సుమారు ఎన్ని కి.మీలు?
(ఎ) 2500 (బి) 2000
(సి) 3000 (డి) 2600

79. అనాఫిలిస్ గాబియే దోమ ద్వారా సంక్రమించే వ్యాధి ఏది?
(ఎ) విరోచనాలు (బి) మలేరియా
(సి) ఎయిడ్స్ (డి) పోలియో

80. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) డైమండ్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్ట్ హైస్పీడ్‌రైళ్ళు (బి) అగ్రి రైల్ నెట్‌వర్క్ : పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తుల సత్వర రవాణాకోసం
(సి) ఈశాన్య రాష్ట్రాలలో రైల్ నెట్‌వర్క్ పెంచడం (డి) పైవన్నీ (రైల్వే సదుపాయాలు పెంచటంకోసం)

81. కార్ల్ లిన్నేయస్ పుట్టిన రోజు, మే 23, సందర్భంగా విడుదల చేసిన, క్రొత్తగా కనుగొన్న వన్యప్రాణుల్లో /జాతులు ఏవి?
(ఎ) డ్రాసీనా కావిసాకి (థాయ్‌లాండ్‌లో పెరిగే చెట్టు) (బి) ఎడ్వార్డ్‌సీల్లా ఆండ్రిల్లీ (సి) సాల్టూరియస్ ఎగ్జిమస్ (ఆస్ట్రేలియా) (డి) పైవన్నీ

82. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) శృతి ఇరానీ : హెచ్ఆర్‌డి శాఖ
(బి)ఉమాభారతి:జలవనరులు & గంగాకృష్ణా
(సి) నజ్మాహెప్తుల్లా : మైనారిటీస్ (డి) పైవన్నీ

83. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్ (మంత్రులు, శాఖలు)?
(ఎ) అశోక్ గజపతిరాజు : పౌరవిమాన యాన శాఖ (బి) రాంవిలాస్‌పాశ్వాన్ : ఫుడ్ & సివిల్ సప్లయిస్ (సి) మేనకగాంధి : స్త్రీ & శిశు అభివృద్ధి (డి) పైవన్నీ

84. 4056కి.మీ. పొడవున్న ఇండియా – చైనా సరిహద్దు (లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ ఏఏ రాష్ట్రాల నుండి పోతుంది?
(ఎ) జె & కె (బి) ఉత్తరాఖండ్
(సి) హిమాచల్ ప్రదేశ్ & సిక్కిం (డి) పైవన్నీ

85. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం, కొవ్వాడలో రానున్న ఎన్‌పిసిఐఎల్ వారి 10,000 ఎండబ్ల్యు న్యూక్లియర్ పవర్‌ప్లాంట్‌కి మొత్తం ఎన్ని ఎకరాల స్థలం కావాలి?
(ఎ) 3000 (బి) 1500
(సి) 500 (డి) 400

86. కేంద్ర ప్రభుత్వం ఎవర్ని నియమించే టపుడు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించాలి?
(ఎ) లోక్‌పాల్ (బి) సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సి) నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ & చైర్మన్ (డి) పైవన్నీ

87. సర్దార్ సరోవర్ డ్యాం ఎత్తు 17 మీటర్లు పెంచడం వల్ల, రిజార్వయర్ స్థాయిల ఎంతకు పెరుగుతుంది (మీటర్లలో)?
(ఎ) 138.72 (బి)121.92
(సి) 90 (డి) 95

88. నర్మద ట్రిబ్యునల్ అవార్డ్ ప్రకారం నర్మద నుండి గుజరాత్ కు ఎంత నీరు లభిస్తుంది? (మిలియన్ ఏకర్ ఫీట్లలో )
(ఎ) 7.5 ఇరిగేషన్ కోసం (బి) 1.0 తాగునీటికోసం (సి) 0.22 పరిశ్రమలకోసం (డి) మత్తం 9 ఎం.ఎ.ఎఫ్ )(పైవఅన్ని కలిపి)

89. నర్మద డ్యాం నిర్మాణం వ్యయం వివరాలేవి?
(ఎ) మొత్తం ఖర్చు : రూ. 39వేలకోట్లు
(బి) విద్యుశ్చక్తి ఉత్పత్తి : 1,.450 ఎండబ్ల్యు
(సి) డ్యాంపొడవు : 1.2 కిమీ (డి) పైవన్నీ (మొత్తం ఖర్చుని మధ్యప్రదేశ్, మహారాష్ట్ర గుజరాత్ పంచుకుంటాయి)

## జవాబులు ( జూలై 2014)

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 23 – బి | 45 – డి | 67 – ఎ |
| 2 – బి | 24 – డి | 46 – డి | 68 – ఎ |
| 3 – బి | 25 – బి | 47 – ఎ | 69 – డి |
| 4 – డి | 26 – ఎ | 48 – డి | 70 – ఎ |
| 5 – డి | 27 – డి | 49 – డి | 71 – డి |
| 6 – ఎ | 28 – డి | 50 – డి | 72 – బి |
| 7 – ఎ | 29 – డి | 51 – ఎ | 73 – ఎ |
| 8 – బి | 30 – డి | 52 – డి | 74 – ఎ |
| 9 – డి | 31 – డి | 53 – బి | 75 – ఎ |
| 10 – ఎ | 32 – డి | 54 – ఎ | 76 – డి |
| 11 – బి | 33 – ఎ | 55 – ఎ | 77 – ఎ |
| 12 – డి | 34 – బి | 56 – బి | 78 – ఎ |
| 13 – డి | 35 – బి | 57 – ఎ | 79 – బి |
| 14 – బి | 36 – ఎ | 58 – ఎ | 80 – డి |
| 15 – ఎ | 37 – డి | 59 – బి | 81 – డి |
| 16 – డి | 38 – డి | 60 – ఎ | 82 – డి |
| 17 – డి | 39 – ఎ | 61 – ఎ | 83 – డి |
| 18 – డి | 40 – బి | 62 – ఎ | 84 – డి |
| 19 – ఎ | 41 – ఎ | 63 – ఎ | 85 – ఎ |
| 20 – డి | 42 – బి | 64 – ఎ | 86 – డి |
| 21 – బి | 43 – ఎ | 65 – డి | 87– ఎ |
| 22 – డి | 44 – డి | 66 – ఎ | 89 – డి |

# జనమే జయం

పదహారవ లోక్‌సభ ఎన్నికలు పూర్తవటం, కేంద్రంలోను, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరికొన్ని రాష్ట్రాలలోనూ నూతన ప్రభుత్వాలు ఏర్పడడం అన్ని సజావుగా పూర్తయ్యాయి. అయితే ఈ ఎన్నికల మహాయజ్ఞంలో ప్రత్యేకమైన విశేషాలెన్నో చోటు చేసుకున్నాయి. ఈ విశేషాలను మా పాఠకుల దృష్టికి తీసుకురావడం ఈవ్యాసం లక్ష్యం.

లోక్‌సభలోని మొత్తం 549 నియోజకవర్గాలు ఎన్నికల్లో కేవలం 11 శాతం (59 మంది) మహిళలు మిగిలిన 89శాతం మంది పురుషులు ఎంపికయ్యారు. దేశ జనాభాలో 49శాతం మహిళలు కాగా వీరిలో 65శాతం మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొట్టమొదటిసారిగా ముస్లింవర్గానికి చెందిన నేతలు అతి తక్కువ మంది కేవలం 24 మంది మాత్రమే ఎంపికయ్యారు. గత లోక్‌సభలో వీరి సంఖ్య 30 , మొట్టమొదటి లోక్‌సభలో 21.

దేశ ఎన్నికల చరిత్రలో మొదటిసారిగా వామపక్షాలైన కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీలు కూకటివేళ్ళతో పెకిలించుకుపోయాయి. సిపిఐకి ఒక సీటు సిపిఎంకు 9 సీట్లు వచ్చాయి. రెండు పార్టీలు జాతీయ పార్టీలుగా గుర్తింపు నిలుపుకోవాలంటే కనీసం నాలుగు రాష్ట్రాలలో 6 శాతానికి తగ్గకుండా ఓట్లు పొంది ఉండాలి. కాని అదే ఇపుడు వారికి ప్రధాన సమస్య.

అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజ జిల్లాల్లోని మాలేగావ్ పోలింగ్ కేంద్రంలోని ఓటర్లు కేవలం ఇద్దరే! వారు భార్యభర్తలు., వాళ్ళిద్దరు ఓటు వేయగానే నూరుశాతం పోలింగ్ పూర్తయింది. ఇక గుజరాత్‌లోని 'గిర్'అటవీ ప్రాంతంలోని బనేజ్ గ్రామ పోలింగ్ కేంద్రంలో పూజారి మహంత్ దర్శన్‌దాస్ ఒక్కడే ఓటరు. ఐదుగురు పోలింగ్ సిబ్బంది తమ సరంజామాతో ఆ గ్రామానికి చేరుకోడానికి రాష్ట్ర రాజధాని నుండి రెండు రోజులు ప్రయాణం చేయవలసివచ్చింది. నియోజకవర్గాల వారీగా చూస్తే చిన్న నియోజకవర్గం లక్షద్వీప్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు కేవలం 47,972 మంది. అలాగే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి (హైదరాబాద్) లో 29,53,915 మంది.

అంధులైన ఓటర్ల కోసం మొదటిసారిగా ఓటింగ్ యంత్రాలపై బ్రెయిలీ లిపిలో అభ్యర్థులవివరాలు కుడివైపు అంటించారు. మధ్యప్రదేశ్‌లోని ఆమ్లు అనే గ్రామం భౌగోళికంగా నాలుగు దిక్కులు నాలుగు విభిన్నమైన అగర్, బరోడ్, సంసేర్, నల్‌ఖేడ్ అనే నాలుగు తహసిళ్లపాలన పరిధిలో ఉన్నది. ఫలితంగా 1200 మంది గ్రామ ప్రజలకు ఇద్దరు శాసనసభ్యులు ఇద్దరు పార్లమెంటు సభ్యులు ఉన్నారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో 2004లో సంతెమరహళ్లి నియోజకవర్గం నుండి ఎ.ఆర్.కృష్ణమూర్తికేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. అలాగే 1989 సాధారణ ఎన్నికలలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కొణతాల రామకృష్ణ కేవలం ఎనిమిది ఓట్ల మెజారిటీతో గెలిచారు.

మామూలుగా రాజ్యసభను పెద్దలసభ అంటాం అయితే 16వ లోక్‌సభలో మాత్రం 40 సంవత్సరాలకన్నా తక్కువ వయసున్నవారు కేవలం 71 మందే (13శాతం) అయితే, 55 సంవత్సరాల కన్నా ఎక్కువ వయస్సున్నవారు రూ. 47శాతం మంది.

16వ లోక్‌సభకు ఎంపికయిన అభ్యర్థులలో మూడవ వంతు మంది అనగా 186 మంది నేరచరితులు.

హిమాచల్ ప్రదేశ్‌లో పాఠశాల ఉపాధ్యాయుడుగా పదవీ విరమణచేసిన 97 సం.రాల శ్యామశరణ్ నెగీ మన దేశంలో మొదటి ఓటరు ఆ రాష్ట్రం చలిప్రదేశంకనుక పోలింగును గంట ముందుగా మొదలుపెట్టి ఒక గంట ముందుగా ముగించినందున అక్టోబరు 25,1951న జరిగిన మొదటి సాధారణ ఎన్నికలలో ఓటర్ల జాబితా ప్రకారం నెగీ మొట్టమొదటి ఓటరుగా రికార్డులకెక్కారు.

తాజాగా 2014 ఎన్నికల్లో ఓటర్లు 81.5 కోట్ల మంది వీరిలో పురుషులు 42.2 కోట్ల మంది మహిళలు 38.8కోట్ల మంది, ఇతరులు 28,341 మంది, ఈ ఎన్నికలలో మొదటిసారిగా స్త్రీ, పురుషులుకాని వారిని ఇతరుల విభాగంలో గుర్తించి ఓటరు కార్డులు జారీచేశారు. ఈ మొత్తం ఓటర్లలో 18-19సం.రాల మధ్య వయస్సువారు రూ. 2.33 కోట్ల మంది.

మొదటి సాధారణ ఎన్నికలలో మొత్తం ఖర్చు రూ. 10.45కోట్లు అయితే, ఇది క్రమేణా పెరుగుతూ 2009లో 847కోట్ల రూపాయలకు చేరింది. 2014 ఎన్నికలకు ఎంతకు చేరిందో ఇంకా సరిపోల్చాల్సి ఉన్నది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన 72సం.రాల హన్సురాం ఇప్పటికి 73సార్లు అసెంబ్లీ/లోక్‌సభ లకు పోటీ చేశాడు. కానీ ఒక్కసారి కూడా గెలవలేదు. 2014 ఎన్నికలలో ఆగ్రా, ఫతేపూర్ నియోజకవర్గాల నుండి పోటీ చేశాడు. ఆగ్రా జిల్లా ఖేరాగఢ్‌తాలూక రాంనగర్ నివాసి హన్సురాంకు మన రాజ్యాంగంపై ఉన్న పట్టు చూసి స్థానికులు ఆయనను అంబేద్కర్ అని పిలుస్తారు. అయితే అతను చదివింది ఏడవతరగతి వరకే.

ఇంతటి బృహత్తర కార్యక్రమం తర్వాత మన నూతన లోక్‌సభలో వివిధ పార్టీల బలాబలాలు:

కాంగ్రెస్ - 44, బిజెపి - 282, ఎస్.పి. - 05, బి.ఎస్.పి -0, సిపిఎం - 09, సిపిఐ - 01, ఎం.ఎల్. -02, ఎఐఎడిఎంకె-37, టిఎంసి - 34, డిఎంకె - 0, బిజెడి -20, టిడిపి -16, టిఆర్ఎస్ - 11, జెవిఎం (పి) -0, వైసిపి -09, ఆర్‌జెడి -04, జెడియు -02, ఆర్ఎల్‌డి -0, శివసేన -18, ఎంఐఎం -01, ఆర్ఎస్‌పి -01 అకాలీదళ్ - 04, జెఎంఎం -02, ఎన్‌సి -0, ఎన్‌సిపి -06, ఎఫ్‌బి -0, ఇతరులు -35. ■

# ఎన్నికల సంస్కరణలు

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌లో ఇటీవలే ఎన్నికల క్రతువు దిగ్విజయంగా ముగిసింది. VOX populi VOX die ప్రజావాక్కే దైవ వాక్కు అన్న చందాన కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. విజేతలెవరు? పరాజితులెవరు? అన్న విషయాన్ని పక్కన బెడితే, దాదాపు 81కోట్లమంది ఓటర్లుగల సువిశాల భారతదేశంలో అనేక వ్యవప్రయాసలకోర్చి, కట్టుదిట్టంగా ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించిన ఎన్నికల సంఘం, సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎంతైనా అభినందనీయులు. ప్రపంచ దేశాల ప్రశంసలను అందుకున్న మన ఎన్నికల నిర్వహణ పూర్తిగా సరైన పద్దతిలోనే జరిగిందా లేక ఏదైనా మార్పులు చేర్పులు సవరణలు అవసరమా అని చర్చించడానికి ఇదే సరైన సమయం.

**ధనస్వామ్యం :** ఎన్నికలను మనం ఎంత పకడ్బందీగా నిర్వహించినా నానాటికీ పెరిగిపోతున్న ధనప్రమేయాన్ని నిలువరించడంలో మాత్రం సఫలీకృతులం కాలేకపోతున్నాం. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం శాసనసభ్యుల ఎన్నికల వ్యయం గరిష్టపరిమితి 28 లక్షలు కాగా పార్లమెంటు సభ్యుల వ్యయ పరిమితి 70లక్షలు. అయితే కేవలం ఇంత మొత్తమే ఖర్చుచేసి విజయం సాధించిన వారు ఎవరూ లేరనడం సత్యదూరం కాదు. ఇంత విశాలమైన నియోజకవర్గాలున్న దేశంలో ఈ పరిమితి మరీ తక్కువ అని కొందరి వాదన. ఇటీవలే ఈ వ్యయాన్ని 20శాతం పెంచడం జరిగింది. అయితే ఈ విషయంలో ఎన్నికల సంఘం వాదన కొంత భిన్నంగా ఉంది. వారి లెక్కల ప్రకారం గత ఎన్నికలలో పోటీ చేసిన 75శాతం మంది అభ్యర్థుల ఖర్చు నిర్ణీత వ్యయంతో 50శాతం కూడా దాటలేదట. ఆశ్చర్యమేమంటే ఇదంతా కేవలం లెక్కల్లో చూపిన వ్యవహారం. లెక్కల్లో చూపని నల్లడబ్బు ప్రవాహం ఈ ఎన్నికల్లోనూ విపరీతంగా కొనసాగింది. ఎమ్మెల్యేకు కనీసం 10కోట్లు, ఎంపీకి కనీసం పాతిక కోట్లు ప్రధానపార్టీ అభ్యర్థులు ఈ ఎన్నికల్లో మన రాష్ట్రంలో ఖర్చుచేశారని అనధికార వర్గాల సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే రాను రాను బడా పారిశ్రామికవేత్తలు, నల్లధనకామందులే తప్ప ఎన్నికల బరిలో సామాన్యులెవరూ ఉండరు. ప్రభుత్వమే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని భరించడం దీనికి ఒక పరిష్కారం. అయితే ఇంత పెద్ద దేశంలో ఖజానాకు ఇది పెనుభారమయ్యే అవకాశం ఉంది. దీనికి ప్రత్యామ్నాయంగా అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సామాగ్రిని సరఫరా చేయడం, వారికి ప్రభుత్వ ప్రైవేటు టివిచానళ్ళలో ప్రచార సమయం కేటాయించడం, మరింత మంది ఎన్నికల వ్యయపరిశీలకులను నియమించి నిఘా పెంచడం, సంబంధిత చట్టాలకు మరింత పదును పెట్టి పరిమితికి మించి ఖర్చు పెట్టేవారిని ఎన్నికల బరిలో నుంచి బహిష్కరించడం లాంటి చర్యలు చేపడితే కొంత మార్పు ఉండవచ్చు.

అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. కేవలం అందరికంటే ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టినంత మాత్రాన ఎవరైనా అభ్యర్థి విజయం సాధించగలడంటే అది అపోహమాత్రమే. అభ్యర్థుల పరంగా చూస్తే వాళ్ళ వాదన భిన్నంగా ఉంది. **ఖర్చు పెడితే గెలుస్తామన్న గ్యారంటీ లేదుగాని, పెట్టకపోతే మాత్రం ఓడిపోతాం అన్నది వారి అభిప్రాయం. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలన్నీ ఒక దగ్గర కూర్చొని ఎన్నికల్లో డబ్బులు పరిమితికి మించిఖర్చు చేయం అని తీర్మానించుకుంటే అంతకన్నా మన ఎన్నికల వ్యవస్థకుమేలు మరోకటి ఉండదు.**

---

**తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి,** డైరెక్టర్, పత్రిక సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం, హైదరాబాద్

ఇక్కడ ఇంకో విషయం కూడా గమనించాలి. ఖర్చుపరిమితి అభ్యర్థులకే ఉంది గాని రాజకీయ పార్టీలకు లేదు. పార్టీలు కేవలం ఎంత ఖర్చుపెట్టారో ఎన్నికల సంఘానికి లెక్కలు చెబితే చాలు. ఆ డబ్బు ఎక్కడ్నించి వచ్చిందో ఆ వివరాలు కూడా వాళ్ళు చెప్పాల్సి ఉంటుంది. అయితే ఇక్కడే మర్మం దాగి ఉంది. రాజకీయ పార్టీలు అందుకునే విరాళాలకు సంబంధించి ఏకమొత్తంలో 20 వేల రూపాయలకు పైబడి ఎవరిచ్చారో వారి వివరాలుమాత్రం చెప్తేచాలు. 20వేలు కంటే తక్కువ మొత్తం ఇచ్చిన వారి వివరాలు చెప్పనవసరంలేదు. దీని కారణంగా వెయ్యికోట్లకు పైబడి నిధులున్న ఒక రాజకీయ పార్టీ తమ కందిన విరాళాలలో 89శాతం వాటా 20వేలు రూపాయలకన్నా తక్కువ మొత్తం ఇచ్చినవారిదే అని వెల్లడించింది. బహుశా ఇందువల్లే నేమో, సమాచార హక్కు కమిషన్‌వారు అన్ని పార్టీల నిధుల గురించి సమాచారం వెల్లడించాలని పట్టుబడితే, తాము ఆ పరిధిలోకి రామని అన్ని పార్టీలు ఏకతాటి మీదికి వచ్చి ఖరాఖండిగా చెప్పాయి. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందువల్ల ఒక మంచి వ్యక్తి గుర్తింపు పొందిన పార్టీలు టికెట్ ఇవ్వని కారణంగా గెలుపుకు దూరమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం వ్యవస్థలో స్వతంత్ర్య అభ్యర్థులెప్పుడు పార్టీ అభ్యర్థులతో పోలిస్తే సమానావకాశాలకు దూరంగానే ఉంటారు.

**ఓటుస్వామ్యం :** అంగబలం ఉపయోగించి ఎన్నికల్లో విజయాన్ని సాధించడం మన వ్యవస్థను పట్టిపీడిస్తున్న మరో అవలక్షణం. ఇప్పటికీ యుపి బీహార్‌లాంటి కొన్ని రాష్ట్రాల్లో కొన్ని చోట్ల బెదిరింపుల కారణంగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితి. పటిష్ఠమైన శాంతి భద్రతల వ్యవస్థ, నిష్పక్షపాత అధికారులు మాత్రమే ఈఅవలక్షణాన్ని సరిదిద్దగలగుతారు. **ఎన్నికలకు మూడు నెలలు ముందు జిల్లాలోని అధికారులను బదిలీ చేయాలనీ, ఎన్నికల సంఘం నుంచి పర్యవేక్షకులను నియమించడం వంటి చర్యలను చేపట్టినా, ఈ విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది.**

**పత్రికా స్వామ్యం :** ఎన్నికల సంఘం విధించిన అనేక పరిమితుల వల్ల కానీయండి, మరే ఇతర కారణాల వల్ల కానీ గతంలో వీధుల్లో జరిగే ఎన్నికల సందడి ఇప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రూపంలో ఏకంగా నట్టింటికి, పడకగదిలోకి చేరింది. దీనివల్ల వీధుల్లో కోలాహలం కాస్త తగ్గినా, ఈ మాధ్యమాల్లో ప్రచారం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో డబ్బున్న వాళ్ళే దీనివల్ల లబ్ధిపొందుతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేకానేక మార్గదర్శకాల నేపథ్యంలో ఎన్నికల సంఘం చెల్లింపు వార్తలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. చెల్లింపు వార్తలు లేదా పెయిడ్ న్యూస్ అంటే నగదు రూపేణా లేక వస్తు రూపేణా పొందే లబ్ధికిగాను, పత్రికలలో ప్రచురించే వార్తలు లేదా వ్యాఖ్యలు. రాను రాను ఎన్నికల్లో ఈ పెడధోరణి మరింత పెరిగే అవకాశం ఉంది. పత్రికల్లో అభ్యర్థులు లేదా పార్టీలు తమకు అనుకూలంగా వార్తలు రాయించి తద్వారా తమ విజయావకాశాలను మెరుగుపరుచుకునే విధానం మరింత ముందుకెళ్ళి అభ్యర్థులు లేదా పార్టీలు తమ రాజకీయ లబ్ధికోసం స్వంత పత్రికలు, స్వంత చానెళ్ళుపెట్టే స్థాయికి చేరింది.

అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ఈ చెల్లింపు వార్తలు నేరం కాదు. అయితే ఇందుకు అయ్యే ఖర్చును లెక్కగట్టి ఆమేరకు అభ్యర్థి వ్యయంలో చేరుస్తారు. రాజకీయ పార్టీల కెలాగూ గరిష్ఠపరిమితి అంటూ ఏమీ లేదు. కాబట్టి వారికి దీనివల్ల కలిగే ప్రమాదం ఏదీలేదు. ఇక ఎలక్ట్రానిక్ మీడియా విషయానికి వస్తే జిల్లా, రాష్ట్ర కేంద్రస్థాయిల్లో ఎన్నికల సంఘం మీడియా సర్టిఫికేషన్ & మానిటరింగ్ కమిటీలను నియమించడం జరిగింది. ఇవి అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో చేసిన ప్రచారాన్ని ముందే వీక్షించి అవి ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఉంటే అనుమతిస్తాయి. అయితే ఇక్కడకూడా పార్టీలు చేసే ప్రచార వ్యయానికి పరిమితి లేదు. అంటే కాకుండా ఏవి చెల్లింపు వార్తలో ఏవి కావో గుర్తించే నియమ నిబంధనలు కూడా సమగ్రంగా లేవు. బహుశా ఇంతటి క్లిష్టమైన అంశానికి నిర్దిష్ఠంగా నియమావళిని రూపొందించడం దాదాపు అసాధ్యమేమో.

చెల్లింపు వార్తల నేపథ్యంలో ఒక ముఖ్యమైన విషయం గురించి ప్రస్తావించాలి. ప్రసార సాధనాల పని ఓటరును ఫలానా అభ్యర్థి గెలుస్తున్నాడని ఊదరగొట్టి, లేదా సర్వే రూపంలో ఓటరును ప్రభావితం చేయటం. ఇది ఓటరు భావోద్వేగంతో ఆడుకోవడమే. ఎందుకంటే సాధారణంగా విజేత వైపు నిలబడడం మానవ నైజం. తాము ఓటు వేసిన అభ్యర్థి గెలవాలని ప్రతి ఓటరు ఆశిస్తాడు. దీని పర్యవసానంగా ఎవరైతే గెలుస్తారని మీడియా అపోహలు సృష్టిస్తుందో వారికే ఓట్లు వేయడం జరుగుతుంది. **అయితే ఓటర్లు, మరింత విజ్ఞతతో వ్యవహరిస్తే పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. తమకు సమర్థుడని తోచిన అభ్యర్థికి విజయావకాశాలు తక్కువగా ఉన్నా, అతనికే ఓటు వేయాలి. స్థూలంగా చెప్పాలంటే గెలిచినా ఓడినా ప్రతి ఓటుకు విలువ అనేది ఉండే వ్యవస్థరావాలి.** ఇది ప్రస్తుతం ఉన్న 'తొట్టతొలిగా తీరంచేరిన వాళ్ళు విజేతలు' అన్న విధానంలో కష్టసాధ్యమే. కొన్ని దేశాల్లో ఉన్నట్లు దామాషా పద్ధతి విధానాన్ని ఇక్కడ పరిశీలించవచ్చు. అప్పుడు బహుశా చెల్లింపు వార్తలు తమ ప్రాధాన్యతను కొంతమేర కోల్పోవచ్చు. ఏది ఏమైనా చెల్లింపు వార్తల విషయంలో ఎన్నికల సంఘం మరింత జాగరూకతతో వ్యవహరిస్తే ఈ విధానానికి స్వస్తి పలకవచ్చు.

**తక్కువ పోలింగ్ శాతం :** ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు 66 శాతం పోలింగ్ నమోదైంది. ఇది బహుశా రికార్డేమో. కానీ మనం మొత్తం దేశ జనాభాతో పోల్చి చూసుకుంటే అందులో 18 సంవత్సరాలు పైబడ్డవారెంత మంది, వారిలో ఓటర్లుగా పేరు నమోదు చేయించుకున్నవారెంతమంది, వారిలో ఓటు వేసింది ఎంతమంది? తక్కువ పోలింగ్ శాతం కారణంగా సమాన బలం కలిగిన నలుగురు అభ్యర్థులకు ఓట్లు సమానంగా చీలితే కేవలం 10శాతం ఓట్లతో విజేతలవడం మనం గమనించవచ్చు. అంటే 10శాతం ప్రజలెన్నుకున్న అభ్యర్థులు నూరుశాతం ప్రజల భవిష్యత్తును శాసిస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. **ఇందుకు ఎన్నికల సంఘం Systematic Voter Education and Electoral Participation Progamme (SVEEP) పేరుతో ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.** ఇందులో భాగంగా అనుభవజ్ఞులైన అధికారులను గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన నియోజకవర్గాలకు చైతన్యపరిశీలకులుగా పంపింది. దీని ఫలస్వరూపమే పెరిగిన ఓటింగ్ శాతం. అయితే ఇది మరింత పెరగాలి. నిర్బంధ ఓటింగ్ విధానం మన ప్రజాస్వామ్యానికి సరిపోదేమో కాని ఓటు వేసిన వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి కొన్ని రాయితీలు అందేవిధంగా పథకాలు రూపకల్పన చేస్తే కొంత ప్రయోజనం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటున్నది. ఇందుకు బహుశా ఓటరు నిర్లిప్తత, ఎవరికి ఓటు వేసినా ఒరిగేదేముంది అన్న భావన కారణం కావచ్చు. దీన్ని దూరం చేయటానికి ఎన్నికల సంఘం నోటా "పై వారెవరూ నాకిష్టం లేదు (None of the above)" అనే ఆప్షన్‌ను ప్రవేశపెట్టింది. **అయితే నోటాకి ఎన్ని ఓట్లు పడ్డా అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం ఉండకపోవడం వల్ల ఎక్కువ మంది ఈ ఆప్షన్‌ను వినియోగించుకోలేకపోతున్నారు. ఇందులో కొన్ని మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఉదా: అందుకు అభ్యర్థుల కన్నా నోటాకి ఎక్కువ ఓట్లు వస్తే తిరిగి ఎన్నికలు నిర్వహించడం ఆ ఎన్నికలకు ముందు నిలబడ్డ అభ్యర్థులను అందరినీ అనర్హులుగా ప్రకటించడం వంటివి.**


**సామాజిక అనుసంధాన వేదిక**

**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**

ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు

**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**

ఫేస్‌బుక్ అడ్రస్‌లో చూడవచ్చును.


**గమనిక**

**రచయితలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుసరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. రచయితలు గమనించగలరు. – *సీనియర్ ఎడిటర్*

**జమిలి ఎన్నికలు :** ఇటీవల సాధారణ ఎన్నికలతోపాటు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, సిక్కిం అసెంబ్లీలకు కూడా ఎన్నికలు ఒకే రోజు జరిగాయి. ఇందులో కొన్ని చిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఒకే పార్టీకి చెందిన పార్లమెంటు అసెంబ్లీ అభ్యర్థులకు పోలైన ఓట్లలో భారీ వ్యత్యాసాన్ని పరిణితి చెందిన ఓటరు విజ్ఞతతో ఇచ్చిన తీర్పుగా భావించాలో, లేక అసెంబ్లీ ఓటుకు పార్లమెంటు ఓటుకు తేడా గుర్తించలేక ఓటరు తారుమారుగా ఓటు వేశాడనుకోవాలో తెలియటం లేదు. రెండు ఎన్నికలు ఒకేసారి జరిగినపుడు అసెంబ్లీ అనుకొని పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేసే ఆస్కారం ఉంది. ఇందుకు ప్రత్యామ్నాయం విడివిడిగా ఎన్నికలు నిర్వహించటమే. అయితే ఇది ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి సందిగ్ధతకు తావులేకుండా ఒకేచోట కాకుండా దగ్గరలో పార్లమెంటు, శాసనసభ్యులకు వేర్వేరు పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను ఎన్నికల సంఘం చేపట్టవలసి ఉంది.

**ఇవిఎంలు : కొన్ని చోట్ల ఇవిఎంల కారణంగా కూడా ఓటరు తాము వేయదల్చుకున్న అభ్యర్థికీ ఓటు పడిందో లేదో తెలియక అయోమాయానికి గురవుతున్నాడు. ఇందుకు విరుగుడుగా ఇటీవల ఎన్నికల సంఘం ప్రయోగాత్మకగా మిజోరంలో** voter variable paper audit trail (VVPAT) **పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇందులో ఓటు వేసిన తర్వాత మన ఓటు ఎవరికి పడిందో చెప్పే ముద్రిత రశీదు** (printed receipt) EVM **నుంచి వస్తుంది. దీనివల్ల ఏవిధమైన అనుమానాలకు ఆస్కారం ఉండదు. ఈపద్ధతిని వీలైనంత త్వరగా దేశమంతా ప్రవేశపెట్టాలి.**

ఏతావాతా మన ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో అక్కడక్కడా కొన్ని లొసుగులున్నప్పటికీ ప్రజాభిప్రాయాన్ని ప్రతిఫలించటంలో మాత్రం దాదాపు ప్రతిసారీ సఫలీకృమవుతుంది. అయితే పైన పేర్కొన్న కొన్ని సూచనలు సలహాలలో ఈ ప్రక్రియ మరింత పారదర్శకంగా మారుతుందనడంలో సందేహం లేదు. ■

# నాయకత్వ లక్షణాలు

అనుచరులను ముందుకు తీసుకు వెళ్ళగల ధీరోదాత్తుడే నాయకుడు, నాయకుడుగా రాణించాలంటే ఎన్నో ప్రత్యేకతలు కల్గి ఉండాలి. అనుచరులలో నమ్మకాన్ని సృష్టించుకోగల్గాలి. నాయకత్వం లక్షణాలను కొన్నింటిని తెలుసుకుందాం.

- తనకుగల విజ్ఞానం, వృత్తిపైగల సంపూర్ణ అవగాహన ఆధారంగా చెక్కుచెదరని సాహసం కలిగి ఉండాలి. ఆత్మవిశ్వాసం, సాహసంలేని నాయకుడిని తెలివైన అనుచరులు ఎవరూ ఆమోదించరు.
- స్వయం నిగ్రహం గల నాయకుడే ఇతరులను అదుపు చేయగలుగుతాడు. తనను తాను అదుపు చేసుకోలేనివాడు ఇతరులను ఏమాత్రం అదుపు చేయలేడు. స్వయం నిగ్రహంగల నాయకులను తెలివైన అనుచరులు ఆదర్శంగా తీసుకుంటారు.
- న్యాయ దృష్టి నాయకుడికి పెద్దబలం. న్యాయబద్దత, హేతుబద్దతలేని నాయకులను అనుచరులు ఏమాత్రం గౌరవించారు.
- స్థిరనిర్ణయాలు తీసుకోగల్గాలి నాయకుడు. తరచు నిర్ణయాలు మార్చే వారికి తమ మీద తమకే నమ్మకం ఉండదు. అందువల్ల ఇతరులను జయప్రదంగా ముందుకు తీసుకువెళ్ళలేడు.
- నాయకుడు స్పష్టమైన ప్రణాళికలు రూపొందిచగల్గాలి. రూపొందించిన ప్రణాళికను చిత్తశుద్ధితో అమలు పరచగల్గాలి. ఉహాజనితంగా, ప్రణాళికలు లేకుండా ప్రాయోగిక సాధ్యాలను అంచనావేసుకోకుండా ముందుకు సాగే నాయకుడు చుక్కాని లేని ఓడలాంటి వాడుగా ఉంటాడు. అతని ప్రయాణం మధ్యలో ఆగిపోతుంది.
- నిస్వార్ధంగా కష్టపడి పనిచేసే అలవాటు ఉన్నవారు మంచి నాయకులు అవుతారు. అనుచరులకు కావాల్సిన దానికిమించి పనిచేయడానికి సంసిద్ధత కలిగి ఉండాలి.
- మర్యాదపూరకమైన వ్యక్తిత్వం కలిగి ఉండాలి. ఎవరిని నిర్లక్ష్యంగా చూడకూడదు. అజాగ్రత్తగా ప్రవర్తించేవారు నాయకులు కాలేరు. నాయకుడు అనుచరుల గౌరవాన్ని పొందగల్గివుండాలి. మర్యాదతో కూడిన వ్యక్తిత్వపు లక్షణాలన్నీఉన్నతంగా ఉన్న నాయకుడినే అనుచరులు గౌరవిస్తారు. అతని మాటకు విలువనిస్తారు.
- నాయకుడికి అవగాహన, సానుభూతి ఉండాలి. విజేతలయిన నాయకులకు అనుచరుల పట్ల సానుభూతి ఉండడమేగాక వారిని, వారి సమస్యలను అర్థం చేసుకోగల నైపుణ్యం ఉంటుంది.
- నాయకత్వ స్థానానికి సంబంధించిన వివరాలపై పూర్తి అధీకృత సమాచారం, సంపూర్తి అవగాహన ఉండాలి. అప్పుడే సమర్థుడైన నాయకునిగా అనుచరులు గుర్తిస్తారు.
- బాధ్యతలను స్వీకరించే మనస్తత్వం ఉండాలి. అనుచరులు చేసిన పొరపాట్లకు, తప్పులకు బాధ్యతస్వీకరించగల స్వభావంగలవారు విజయపథం వైపు దూసుకుపోయేనాయకులవుతారు. ఈ బాధ్యతలను ఇతరులపైకి నెట్టే ధోరణి ఉంటే అతడు నాయకుడిగా కొనసాగలేడు.
- అనుచరుడు తప్పుచేసి అసమర్థుడిగా ముద్రవేయించుకుంటే నాయకుడు ఆ ఓటమి తనదిగా భావించగలగాలి.
- సమిష్టికృషి వైపు నాయకుని దృష్టిఉండాలి. కలసిపనిచేసే సంస్కృతిని తన అనుచరులకు అలవాటు చేయగల్గాలి. నాయకత్వానికి పవర్‌కావాలి. పవర్‌కావాలంటే అనుచరుల సహకారం అవసరం.

**రెండు రకాల నాయకత్వం**

- నాయకత్వం రెండు రకాలుగా ఉంటుంది. తొలిరకం నాయకత్వం చాలా ప్రతిభావంతమైనది. అనుచరుల అభీష్టంమేర నాయకునిగా ఎన్నుకోబడడం.
- బలవంతంగా నాయకులయినవారు విజేతలుకాలేకపోయారన్నది చరిత్ర చెబుతున్న నిజం. నియంతలు, రాజులు ఈ కోవకు చెందినవారు. వీరంతా ఓటమి పాలయి అదృశ్యం అయిపోయారు. అంటే బలవంతంగా నాయకులయినవారిని సుదీర్ఘకాలం జనం ఆమోదించరు.
- బలవంతంగా నాయకులయిన నెపోలియన్, ముస్సోలిని, హిట్లర్ వంటి వారు ఇందుకు ఉదాహరణలు. జనం ఎన్నుకున్న నాయకులు చిరకాలం విజేతలుగా ఉంటారు.

---

**సి.వి. సర్వేశ్వర శర్మ**
ప్రెసిడెంట్, కోనసీమ సైన్సు పరిషత్ – అమలాపురం.

- బలవంతపు నాయకత్వాన్ని తప్పనిసరిగా అంగీకరించవచ్చు. అది తాత్కాలికమే. వారు ఆ స్థితిలో ఇష్టపడి ఉండలేరు.
- ఇంతవరకు చర్చించిన నాయకత్వ లక్షణాలను అలవరచుకున్నవారు తిరుగులేని నాయకులుగా ఎన్నెన్నో విజయాలు సాధించగలుగుతారు.

**పరాజయానికి కారణాలు :**

- ఏవిధంగా ఉంటే నాయకుడిగా రాణిస్తారో తెలుసుకోవడమే కాదు ఏ విధంగా ఉండకూడదో కూడా తెలుసుకోవాలి.
- **అసమర్థ కార్య నిర్వాహణ :** సమర్థుడైన నాయకుడు కార్యనిర్వాహణ ప్రతిభావంతంగా చేయగల్గుతాడు. నిజమైన నాయకునికి ఏపని చెయ్యడానికైనా ఖాళీలేకపోవడం ఉండదు. ఎవరైతే అత్యవసర సమయాల్లో ప్రణాళికలు మార్చవలసి వస్తే దానిమీద దృష్టి నిలపడానికి ఖాళీ లేదని చెబుతారో వారు నాయకులుగా అసమర్థులవుతారు. సమర్థనాయకులు విజయం లక్ష్యంగా పెట్టుకుని తెలివైన అనుచరులతో సమాలోచనలు జరిపి వారి సహకారంతో వెంటవెంటనే చర్యలు తీసుకోగలుగుతారు.
- నాయకుడు అత్యవసర పరిస్థితులలో ఎటువంటి పనిచేయడానికి వెనుకాడడు. అసమర్థ నాయకుడు కొన్ని పనులు చేయడానికి ఇష్టపడక వెనుకాడతారు. నిజమైన నాయకుడు అనుచరులందరికిసేవకునిగా ప్రవర్తిస్తాడు. అసమర్థనాయకుడు అనుచరులకు బాస్‌గా ఫీలవుతాడు.
- అనుచరులు పోటీదారులవుతారని భయపడుతూ ఉంటారు. కొంతమంది నాయకులు తమఅనుచరులు ఎవరైనా తమను తొలగించి ఆస్థానంలోకి వారు వచ్చేస్తారని భయపడుతూ ఉంటారు. నిజమైన నాయకుడు తమ అనుచరుల్లోని వారిని నాయకులుగా తయారు చేసి వారి ద్వారా ఒకే సమయంలో అనేక ప్రాంతాల్లో తమ నాయకత్వ సమర్థతను చాటుకోగల్గుతారు.
- సమర్థులయిన నాయకులు సులువుగా తమ అనుచరులకు ప్రాముఖ్యత ఇచ్చి తక్కువ శ్రమతో ఎక్కువ పేరు తెచ్చుకుంటారు. అనుచరుల సహాయంతో బహుముఖంగా సేవలు అందించ గల్గుతారు. వారి సహాయం లేకుండా తానొక్కడు అన్ని సేవలు అందించలేడని అతడికి తెలుసు.
- **సమస్యలను ముందుగా ఊహించలేకపోవడం :** ముందుగా ఊహించలేని నాయకుడు అత్యాయిక పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించలేరు. ప్రణాళికలు వెంట వెంటనేరూపొందించుకుని అనుచరులకు మార్గదర్శక విధానాలు చెప్పలేరు.
- **స్వార్థ చింతన :** సమిష్టికృషివల్ల సాధించిన విజయాలన్నింటికితనే కారకుడని చెప్పుకుంటాడు. అసమర్థనాయకుడు. నిజమైన నాయకుడు ఇటువంటి ప్రగల్భాలు పలుకడు. విజయానికి సమిష్టికృషి కారణమనుకుంటాడు. విజయానికి కారకులు అనుచరులని చెబుతాడు.
- **అమితప్రవర్తన :** అనుచరులు అమితంగా ప్రవర్తించే నాయకుడిని గౌరవించారు. ఏరూపంలో అమిత ప్రవర్తన ఉన్నా నాయకుడితోపాటు అతని అనుచరులు కూడా ఎక్కువకాలం విజేతలుగా నిలువలేరు.
- **అవిశ్వాసము :** ఒక నాయకుడికి ఉండకూడని తొలిలక్షణం అవిశ్వాసం. తన అనుచరుల పై నమ్మకం లేనివాడు నాయకుడిగా మనలేడు. పై అధికారులను దిగువస్థాయిలో పనిచేసే వారిపై నమ్మకము లేని వ్యక్తి నాయకునిగా పనికిరాడు. నమ్మకం అనేది చాలా శక్తివంతమైనది. నమ్మకం లేకపోవడం అనే లక్షణం మనిషిని అన్నిరంగాల్లోను పరాజితునిగా చేస్తుంది.
- నాయకుడు తన ఆధిపత్యాన్ని అదర్శించాడు. సమర్థుడైన నాయకుడు అనుచరులను ప్రోత్సహించి పనిచేయిస్తాడు. అసమర్థనాయకుడు భయపెట్టి పనిచేయించడానికి ప్రయత్నిస్తాడు.
- బలవంతంగా నాయకులయిన వారు తమ అధికారంతో అనుచరులను శాసించి పనిచేయించడానికి ప్రయత్నిస్తాడు. అది నిజమైన నాయకుని లక్షణం కాదు.
- అసమర్థ నాయకులు తమకు బిరుదులిచ్చి అనుచరులు గౌరవించాలని ఎదురుచూస్తాడు. సమర్థనాయకులు ఇటువంటి ఆలోచనలకు దూరంగా ఉంటారు.
- సమర్థనాయకుడు ఎవరు అనుచరులుగా జేరాలనుకున్నా ద్వారాలు తెరచి ఆహ్వానిస్తారు. ఎటువంటి నిబంధనలు నిర్దేశించరు. అసమర్థనాయకులు ఇతరులను త్వరగా ఆమోదించారు ఆహ్వానించరు. జేరాల్సివస్తే ఎన్నో నిబంధనలు పెడతారు.

**గుర్తుంచుకోండి**

- రాజకీయంలో ఎప్పటికప్పుడు కొత్త నాయకులు కావాలి. కొంత మార్గదర్శక విధానాలు తెలిస్తే నాయకుడుగా రాణిస్తారు.
- బ్యాంకింగ్ వ్యవస్థలో పలు సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయి. ఇచట కూడా ఉద్యోగిగా నాయకత్వ పాత్ర నిర్వహించాల్సి ఉంటుంది.
- పరిశ్రమలు కొత్త కొత్తవి రూపం పోసుకుంటున్నాయి. వీటిని ప్రగతి పథం వైపు తీసుకు వెళ్ళాలంటే సమర్థులయిన నాయకులు అవసరం.
- రకరకాల మతాలు ఉన్నాయి. ప్రజల్లో విశ్వాసం గెలుచుకుని తాము చేపట్టిన వృత్తిలో రాణించాలంటే మంచి నాయకత్వ లక్షణాలు అవసరం.
- న్యాయవ్యవస్థ, వైద్య, విద్యారంగాలలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. విద్యార్హత పొందడం వేరు సమర్థవంతంగా వృత్తి నిర్వహణ కొనసాగించడం వేరు.
- సమర్థత గల నాయకులు నేడు మనకు ఎంతో అవసరం. అందుకే యువతకు మార్గదర్శకంగా ఉంటుందనే ఉద్దేశ్యమే ఈ వ్యాసలక్ష్యం. ■

# గ్రామసభల సాధికారత

"గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు" అన్నారు గాంధీజీ. మన దేశం వ్యవసాయాధారిత దేశం కాబట్టి, దేశనాయకులంతా గ్రామాభివృద్ధి గూర్చి అధికంగా కృషి చేయాలని భావించేవారు. గ్రామ స్వరాజ్యం గురించి గాంధీజీ కలలుకన్నారు. అందుకే గ్రామాలు చిన్న గణతంత్ర రాజ్యాలు అనికూడా అన్నారు గాంధీజీ.

ఒక రోజు ఒక అధ్యయన బృందం ఒక గ్రామంలో అడుగుపెట్టింది. ముందుగా వారిని ఆకట్టుకున్నది ఆ గ్రామ పారిశుద్ధ్యం. ఇక లోతుగా అధ్యయనం ప్రారంభమైంది. గ్రామంలో ఓటు హక్కున్న ప్రతి ఒక్కరు, ఆ గ్రామానికి చెందిన పద్దెనిమిది కమిటీల్లో ఏదో ఒక దాన్లో సభ్యులుగా ఉన్నారు. అంటే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం ఉంది. అక్కడ మద్యం దుకాణాలు లేవు. బడి బయటి పిల్లలు ఒక్కరూ లేరు. బ్యాంకు పొదుపు పథకాల్లో అందరూ చేరి ఉన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు బాగా జరుగుతున్నాయి. అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రతి ఇంటికీ మంచి నీటి సరఫరా పథకం. వంద శాతం అక్షరాస్యత, ఇంటిపన్ను, విద్యుత్ పన్నుల వసూలు ఆ గ్రామానికి అదనపు ఆభరణాలు. బాలకార్మికులక్కడ లేనే లేరు. ఇంతటి అభివృద్ధి సాధించాలంటే ఎంతటి  అకుంఠిత దీక్ష, శ్రమ కావాలి? ఎటువంటి ప్రణాళికలుండాలి? ఎంత పకడ్బందీగా అమలు జరగాలి? ఆ గ్రామానికి రాజీవ్ గాంధీ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు లభించింది. అంతేనా? గూగుల్ గ్రామ పంచాయతీ పురస్కారం కూడా లభించింది. ఆ గ్రామం వరంగల్ జిల్లా, గీసుకొండ మండలానికి చెందిన గంగదేవిపల్లి.

ఈ గ్రామ విజయం దేశానికి ఆదర్శంగా నిలవడానికీ కారణం ఏమిటి? ఆ గ్రామంలో గ్రామసభ సక్రమంగా జరగడం, నిర్దేశిత ప్రణాళికల ఆధారంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగడం. గ్రామసభ నిర్ణయాల అమలుకు ఇంత శక్తి ఉందాని దేశం యావత్తూ ఆశ్చర్యపోయింది.

రాజ్యాంగంలోని 73, 74వ సవరణతో ఓటుకు అర్హులైన ప్రతి పౌరుడు/పౌరురాలు ప్రభుత్వ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం కలిగింది. ప్రజాస్వామ్య దేశంలో ఇలా పరిపాలనా వికేంద్రీకరణ జరగడం వలన క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయి. ఆగష్టు 2006లో ప్రణాళికా సంఘం, పదకొండవ పంచవర్ష ప్రణాళిక ద్వారా, గ్రామసభకు సంబంధించి కొన్ని మార్గనిర్దేశిక సూత్రాలను నిర్దేశించింది.

**ప్రజలకు, ప్రభుత్వానికీ మధ్య పారదర్శకతను, బాధ్యతాయుతమైన పరిపాలనను ఇనుమడింపజేసేదే గ్రామసభ అని చెప్పవచ్చు. (ఆర్టికల్ 243 (రాజ్యాంగం 73వ సవరణ)**

ఆంధ్రప్రదేశ్ లో చాలా గ్రామాలు కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నాయి. రాజకీయ పరమైన నైరాశ్యం, ఆర్థిక, సామాజిక సమస్యలతో సతమతమౌతున్నాయి. నీరు, ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం...ఇలా ఎన్నో విషయాల్లో ఇబ్బందులు ఉన్నాయి. పథకాలున్నప్పటికీ సరైన సరఫరా విధానాలుండవు. ఆరోగ్య కేంద్రాలున్నప్పటికీ సరైన సదుపాయాలుండవు. విద్యాలయాలున్నప్పటికీ మౌలిక సదుపాయాలుండవు. అన్నీ ఉంటాయి. కానీ వాటి నిర్వహణ తీరు బావుండదు. ఇటువంటి పరిస్థితులను అధిగమించి, భారత ప్రభుత్వపు ఉత్తమ గ్రామ పురస్కారాలను అందుకున్న గ్రామాలు గ్రామసభల ప్రాముఖ్యతను చాటి చెపుతున్నాయి.

**గ్రామసభ లక్ష్యాలు:**

- ప్రజా సమస్యలు తెలుసుకోవడం, నిర్ధారించడం, విశ్లేషణ, పరిష్కారం.
- ప్రజల అవసరాలను తెలుసుకోవడం.
- వనరుల వినియోగం.
- సామాజిక అభివృద్ధిపై దృష్టి సారించడం.
- పేదరిక నిర్మూలనకు కృషి చేయడం.

---

**విజయభాను కోటె,** ఫ్రీలాన్స్ రచయిత్రి

- స్థానిక ప్రభుత్వాన్ని బలోపేతం చేయడం.
- ప్రజలే ప్రత్యక్షంగా పథక రచనలలో పాల్గొనడం.
- నిర్ణయాధికారాలను ప్రజల చేతికి ఇవ్వడం.

ఆర్టికల్ 243 (డి) (గ్రామసభకున్న అధికారాలను తెలియజేస్తుంది.

**అమలుతీరు**

గ్రామసభలు ప్రతి రాష్ట్రంలోనూ బాగా అమలు జరుగుతున్నాయా? మన రాష్ట్రంలో ఎలా అమలు జరుగుతున్నాయి? అని ప్రశ్నిస్తే వీటి అమలు సరిగ్గా లేదనే సమాధానం వినిపిస్తుంది. గ్రామాల్లో చైతన్యం లోపించింది. గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీ లేదా ప్రభుత్వం బాధ్యత మాత్రమే అనీ, తమ వంతు సహకారం అవసరం లేదనీ ప్రజల అభిప్రాయం. ప్రభుత్వ విధానాల గూర్చి, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గూర్చి, ప్రభుత్వ పథకాల గూర్చి గానీ ప్రజలందరూ తెలుసుకోరు. కొందరు రాజకీయ నాయకులు, స్థానిక నాయకులు మాత్రమే తెలుసుకుంటారు.

**కారణాలు**

**అవగాహనా లోపం:** (ప్రజలు/ నిర్వహణాధికారులు) ప్రజలకు గ్రామసభల ప్రాముఖ్యత పట్ల అవగాహన లేదు. అలాగే నిర్వహణాధికారులకు కూడా సమగ్రమైన అవగాహన లేదు. ఇందుకొరకు ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ చాలా కృషి చేస్తోంది. ప్రజలకు, అధికారులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

**నామమాత్రపు నిర్వహణ:** చాలా చోట్ల గ్రామసభ నామమాత్రంగా నిర్వహించబడటమూ, లేదా కొన్ని వివరాలతో ముగియడం రివాజుగా మారింది.

**అమలు చేయడంలో నిర్లక్ష్యం:** తీసుకున్న నిర్ణయాలను అమలు జరపడంలో నిర్లక్ష్యం లేదా జాప్యం కారణంగా, గ్రామసభకు వెళ్ళాలన్న ఆసక్తి ప్రజల్లో కలగడం లేదు.

**ముందుగా ప్రజలకు సమాచారం అందించకపోవడం:** గ్రామ సభ నిర్వహణకు ప్రభుత్వం నిర్దేశించిన సూత్రాలున్నప్పటికీ, వాటికి అనుగుణంగా సభ నిర్వహణ జరగడం లేదు. ప్రజలకు ముందుగా సమాచారం అందించడంలోనూ, **గ్రామ పరిస్థితులకనుగుణంగా గ్రామసభను ప్లాన్ చెయ్యకపోవడం వలన హాజరు తక్కువగా ఉంటుంది.**

**ఐకమత్యం కరువవడం :** వీటి వలన గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించడం కుదరడం లేదు. సభ్యులంతా ఒక్క మాటపై నిలబడలేనపుడు నిర్ణయాలు తీసుకోవడం కష్టమౌతుంది.

**గ్రామసభ ప్రాముఖ్యత**

- 2009-10 ని గ్రామసభ సంవత్సరంగా పాటించారు.
- గ్రామపంచాయతీ వ్యవస్థకు ఒక వాచ్ డాగ్ లా పనిచేస్తుంది గ్రామసభ. ప్రజా సంక్షేమాన్ని సాధించగల గొప్ప పనిముట్టు ఇది.

**ఉత్తమగ్రామాలుగా వివిధ పురస్కారాలు అందుకున్న గ్రామాలు:**

**గంగదేవిపల్లి- వరంగల్ జిల్లా**

- గంగదేవిపల్లి 2007లో దేశంలోనే ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. గ్రామీణ భారత అధ్యయనం, పరిశోధనా అకాడమీ ఈ అవార్డును అందించింది.
- గంగదేవిపల్లి అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా నిర్మల్ గ్రామ్ పురస్కార్ అందుకుంది.
- వరంగల్ జిల్లాలో నాలుగుసార్లు ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది.
- గ్రామంలోని కుటుంబాలన్నీ చిన్న మొత్తాల పొదుపులో చేరినందుకు 1999లో కలెక్టర్ ప్రత్యేక అవార్డు అందించారు.
- కెనడా, బంగ్లాదేశ్‌ల నుంచి స్వచ్ఛంద సంస్థలు వచ్చి గంగదేవిపల్లి గ్రామస్వరాజ్యాన్ని అధ్యయనం చేశాయి. తమిళనాడు, పాండిచ్చేరి, రాజస్థాన్ బృందాలూ వచ్చాయి. జిల్లాకు వచ్చే ఐఏఎస్ శిక్షణార్థులంతా ఈ గ్రామం గురించి చదవాల్సిందే!
- ఆంధ్ర బ్యాంక్ వారు ఈ గ్రామాన్ని "పట్టాభి ఆదర్శ గ్రామం అభివృద్ధి ప్రణాళిక" క్రింద దత్తత తీసుకొన్నారు.

**పాండురంగపురం- కర్నూలు జిల్లా**

- ఇక్కడి ఉన్నత పాఠశాల నుండి ఖో ఖో, కబడ్డీలకు జాతీయస్థాయిలో ఆటగాళ్ళు ఎంపిక అవుతారు.
- ఇక్కడ పాండురంగస్వామి ఆలయం, పోతులూరి బ్రహ్మేంద్రస్వామి ఆలయం చాలా ప్రసిద్ధిగాంచాయి.
- ఈ గ్రామంలో పది కమిటీలు ఉన్నాయి. ప్రతి కమిటీ ఒక పనిని తీసుకుంటుంది. ఆ పని యొక్క కార్యక్రమాలన్నింటినీ సక్రమంగా అమలుపరుస్తుంది.
- శుభ్రతకు ఈ గ్రామం ఒక గొప్ప ఉదాహరణ.
- గ్రామానికి ప్రత్యేకంగా వాటర్ ప్యూరిఫయింగ్ ప్లాంటు ఉంది.
- అన్ని వీధులకూ పక్కా రోడ్లు ఉన్నాయి.
- 2007లో నిర్మల్ ఆదర్శ గ్రామ పురస్కారం, 2008లో శుభ్రం అవార్డు, 2009లో నంది రైతు సమాఖ్య పురస్కారం, 2010లో గూగుల్ గ్రామ పంచాయితీ పురస్కారం లభించడం వలన ఈ గ్రామం వార్తల్లోకి వచ్చింది.
- ప్రజల ఐకమత్యానికి ఈ గ్రామం గొప్ప ఉదాహరణ.
- శ్మశానాన్ని కూడా చాలా బాగా తయారుచేసుకున్న ఊరిది.

**అంకాపూర్- నిజామాబాద్ జిల్లా**

- తెలంగాణా రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్

మండలానికి చెందిన అంకాపూర్ గ్రామం, ప్రగతి పథం లో నడుస్తున్న మరో ఆదర్శగ్రామం. దీన్ని మినీ యు ఎస్ ఏ అంటారు. ఈ గ్రామ రైతులు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చెయ్యడం మాత్రమే కాదు, ఉత్తమ విత్తనాలను కూడా ఉత్పత్తి చేస్తారు.

- ICAR, ICRISAT మరియు International Rice Reserarch Institute ల ద్వారా ఉత్తమ ఆదర్శ గ్రామంగా గుర్తించ బడింది ఈ గ్రామం.
- ఇక్కడ అక్షరాస్యతా శాతం 95%
- ఇక్కడ వంద స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి.
- పన్నులు కట్టడం లో వంద శాతం నిబద్ధత కలిగిన గ్రామం.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే ఆదర్శ గ్రామం పురస్కారం లభించింది.

**మేడేపల్లి- ఖమ్మం జిల్లా**

- నిర్మల్ పురస్కారం, పరిశుభ్రత అవార్డు, గూగుల్ అవార్డు, నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న గ్రామంగా గుర్తింపు వంటి ఘనతలెన్నో మేడిపల్లి సొంతమయ్యాయి.
- ప్రతి సమస్యనూ గ్రామంలోనే పరిష్కరించుకోవడం వీరికి అలవాటు.
- ప్రస్తుతం మహిళలే ఈ గ్రామాన్ని ప్రగతి మార్గాన నడిపిస్తున్నారు. ఇక్కడి సర్పంచ్, ఉప సర్పంచ్, మొత్తం 11 మంది వార్డు మెంబర్లు, వీఆర్‌ఓ, ఇద్దరు వీఆర్ఏలు,అందరూ మహిళలే!

గంగదేవిపల్లి, పాండురంగాపురం లకు వినూత్న పద్ధతుల ద్వారా నీటి సరఫరా చేస్తున్నందుకు అవార్డు లభిస్తే, జేగూరుపాడుకు ఆరోగ్య పరంగా, పారిశుద్ధ్య పరంగా సాధించిన అభివృద్ధికి గాను అవార్డు లభించింది.

**మానవ వనరుల వినియోగం ఎక్కడైతే సక్రమంగా జరుగుతుందో, అక్కడ అభివృద్ధి తథ్యం!** స్థానిక స్థాయిలో అభివృద్ధికి గ్రామసభలు మార్గం సుగమం చేస్తాయి. కేంద్ర విధి విధానాలను వికేంద్రీకరణ చేసి, ప్రజల సమక్షంలోకి పాలనను తీసుకురావడం పారదర్శకతకు మొదటి మెట్టుగా చెప్పవచ్చు. వీటన్నింటికీ గ్రామసభ ఒక అత్యుత్తమ ఉపకరణంగా భావించవచ్చు. మన దేశంలో కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో గ్రామసభలు బాగా విజయవంతం అయ్యాయి. ఈ విజయాలకు కారణం పారదర్శకత, అమలు ప్రక్రియలే! ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగుపర్చుకోవడం జరిగింది. **ప్రజలే ప్రత్యక్షంగా పరిపాలనలో పాల్గొనడం వల్ల గ్రామ స్వరాజ్యాలుగా అవి భాసిల్లుతున్నాయి.** గ్రామసభల విజయం వలన స్వయం ఆధారిత గ్రామాలు తయారౌతాయి. అన్ని ప్రాంతాలకూ ఆదర్శంగా నిలుస్తాయి. తమ అమలు విధానాలను వివిధ ప్రాంతాలకు తెలియజేయడం ద్వారా మార్గదర్శకమవుతాయి. ■

# మీకు తెలుసా ?

## ఉమ్మడి సాధన - క్రౌడ్ సోర్సింగ్

ఈ ఉమ్మడి సాధన లేదా క్రౌడ్ సోర్సింగ్ అనే పదాన్ని మొదటగా 2005లో జెఫ్ హోవె, మార్క్‌రాబిన్సన్‌లు ఉపయోగించారు. సంప్రదాయ విధానాలకు భిన్నంగా ఇంతవరకు కొద్దిమంది నిపుణులు మాత్రమే చేయగలిగిన ప్రత్యేక కార్యక్రమాలను / లక్ష్యాలను సామూహిక శక్తితో సాధించడం దీని లక్ష్యం. అభిప్రాయసేకరణ, నిధుల సేకరణ, సేవలను విస్తృతంగా అందచేయడం మొదలైన కార్యక్రమాలను అంతర్జాలం సహాయంతో చేయడంగా ఈ క్రౌడ్‌సోర్సింగ్‌ను నిర్వచించవచ్చు.

ఒక్క తల పనిచేసే చోట పెక్కు తలలుంటే మేలు అనేది దీని ఉద్దేశ్యము. తక్కువ వ్యవధితో విభిన్న నైపుణ్యాల ప్రయోజనాన్ని పొందేందుకు కంపెనీలు సాధారణంగా ఈ ఉమ్మడి సాధన ను అనుసరిస్తుంటాయి. ఈ విధానాన్ని ముఖ్యంగా అత్యంత క్లిష్టమైన సమ్మిళితమైన ప్రాజెక్టుల నిర్వహణలో ఉపయోగిస్తుంటారు. శ్రమ విభజన విధానంలో ఇలాంటి ప్రాజెక్టులను నిర్వహిస్తుంటారు. ఇలాంటి ప్రాజెక్టులలో పాలుపంచుకునే వారికి సాధారణంగా ఆత్మసంతృప్తి తప్ప వేరే ప్రయోజనం ఉండదు.

## యూరోక్లియర్

అంతర్జాతీయ ఆర్థిక సేవలకోసం ముఖ్యంగా సెక్యూరిటీ బాండ్ల ఆస్తుల సేవలకోసం 1968లో బెల్జియంలో ఈ వ్యవస్థ ఏర్పడింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 90 దేశాలకు ఈ సంస్థ తన సేవలను అందిస్తున్నది. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక సేవల ఈ సంస్థ వార్షిక టర్నోవర్ 500 ట్రిలియన్ యూరోలు. దీని వద్దనున్న వివిధ కష్టమర్ల ఆస్తులమొత్తం విలువ 23 ట్రిలియన్ యూరోలు.

మన దేశం అధికంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 2012వ సం.నుండి యూరోక్లియర్‌తో లావాదేవీలు ప్రారంభించింది. అయితే ఈ సభ్యత్వానికి మన విదేశీ మారక నియంత్రణ చట్టంలో కొన్ని సవరణలు చేయవలసి ఉంటుంది.

*యోజన సంపాదకవర్గము*

# జనాభా నియంత్రణ - సామాజిక బాధ్యత

**ప్రపంచ జనాభా 1981 జులై 11నాటికి 50కోట్లకు చేరిన సందర్భాన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 1989లో ఒక తీర్మానం ద్వారా ప్రతి ఏడాది జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరపాలని నిర్ణయించింది.** జనాభా పెరగుదలవల్ల అంతర్జాతీయంగా ఉత్పన్నమయ్యే సమస్యలపట్ల అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుతారు.

ప్రపంచ జనాభాలో ఆరోవంతు జనాభా కలిగి రెండవ స్థానంలో ఉన్న భారతదేశం త్వరలో చైనా జనాభాను అధిగమించవచ్చన్న విశ్లేషణలు కొంతమేర ఆందోళన కలుగచేస్తోంది. 2.5శాతం భూమి మాత్రమే కలిగి ఉన్న భారతదేశం జనాభాను స్థిరీకరించడంలో కొద్దిమేర విజయం సాధించినప్పటికీ, ఇంకా సాధించాల్సింది ఎంతో ఉంది. జాతీయ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని 1952లోనే అమలులోకి తీసుకువచ్చిన మొట్టమొదటి దేశం భారతదేశం అయినప్పటికీ జనాభాను నియంత్రించడంలో ఇతర దేశాలతో పోల్చినపుడు ఇంకా వెనుకబడేఉన్నాము. ప్రభుత్వపరంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రజల నుండి ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడం జనాభా పెరగడానికి ప్రధాన కారణం కుటుంబ నియంత్రణ పథకం అమలులో వివిధ రాష్ట్రాల మధ్య ఎంతో వ్యత్యాసం ఉంది. ప్రస్తుతం 120కోట్లు పైగా ఉన్న దేశ జనాభాలో 55శాతం మందిని 2016 నాటికి బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలు కలిగి ఉంటాయని ప్రణాళికా సంఘం అంచనా.

జనాభాలోనూ, జనాభా వృద్ధిలోనూ రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య ఎంతో తేడా ఉందని దీనిని బట్టే తెలుస్తుంది. సగటు ఏడాది జనాభా వృద్ధిరేటు 1980 దశకంలో 2.2శాతం ఉంటే 2011 నాటికి 1.6శాతానికి తగ్గింది. ఇదే వార్షిక వృద్ధిరేటు. కేరళలో 0.41శాతం ఉంటే బీహార్‌లో 2.24శాతంగా ఉంది. మొత్తం సంతానోత్పత్తిరేటు



1981లో 3.6శాతం ఉండగా 2009లో 2.6శాతానికి తగ్గింది. కాని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లలో ఈ రేటు ఇంకా 3శాతం పైగానే ఉంది. దీంతో రాష్ట్రాలమధ్య జనాభా పెరుగుదల వృద్ధిరేట్లలో ఎంతో వ్యత్యాసం కనబడుతోంది. పరిస్థితి ఇలానే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జనాభా 150 కోట్లు దాటి చైనా జనాభాను అధిగమించే అవకాశాలు ఉన్నాయని గణాంకాలు సూచిస్తున్నాయి.

**బాల్యవివాహాలు, చిన్న వయస్సులోనే గర్భధారణ**

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 20-24 సంవత్సరాల వయస్సుగల మహిళల్లో 47శాతం మంది 18 ఏళ్ళకే వివాహం చేసుకున్నారు. 18 ఏళ్ళ లేదా 18 ఏళ్ళ లోపు వివాహం చేసుకుంటున్న రాష్ట్రాల్లో బీహార్ 69శాతం, రాజస్థాన్ 65.2శాతం, మధ్యప్రదేశ్ 57.3శాతం, ఉత్తరప్రదేశ్ 58.6శాతంతో అగ్రస్థానంలో ఉన్నాయి. వివాహమైన ఏడాదిలోపే గర్భంధరించాలని ఎక్కువ మంది కోరుకుంటున్నారు. 20-24 సంవత్సరాలు ఉన్న ప్రతి అయిదు మందిలో ఒకరు 18 ఏళ్ళలోపు మొదటి సంతానాన్ని కన్నవారు ఉన్నారు. ప్రతి ఏడుగురిలో ఒకరు యుక్తవయస్సులోనే గర్భం ధరిస్తున్నారు. ప్రతి 10 మందిలో నాలుగు మాతృత్వ మరణాలు 15-24 సంవత్సరాల

**పాముల రత్నాకర్**

అసిస్టెంట్ డైరెక్టర్, పత్రిక సమాచార కార్యాలయం, భారతప్రభుత్వం e-mail : pamularatnakar@gmail.com

మధ్య మహిళల వికావడం, మరీ ముఖ్యంగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మైనార్టీ మహిళలుఎక్కువగా ప్రమాదంలో ఉండటం దురదృష్టకరం. పిల్లలకు పిల్లలకు మధ్య ఎడం పాటించడంలో ఐదుశాతం కంటే తక్కువలో షెడ్యూల్డ్ తెగలు, 8శాతం కంటే తక్కువలో షెడ్యూల్ కులాల మహిళలు ఉన్నారు. వీరితో పోల్చినపుడు మిగతా మహిళలు బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించడంలో 15శాతం ఎక్కువగా ఉన్నారు.

గర్భనిరోధక పద్ధతులను పాటించే వారి సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఆశించిన మేర లేదు. ప్రతి అయిదు మంది మహిళల్లో ముగ్గురు మాత్రమే గర్భనిరోధక పద్ధతులు అవలంభిస్తున్నారు. ఈ విధంగా గర్భనిరోధక విధానాలు పాటించే వారి సంఖ్య ప్రతి ఏడాది ఒక్కశాతం మాత్రమే పెరుగుతున్నదని గణాంకాలు తెలుపుతున్నాయి. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనార్టీలు, నిరక్షరాస్యులు పేదలు, యువకులు, చాలా తక్కువ స్థాయిలో గర్భనిరోధక పద్ధతులు పాటిస్తున్నారు. ఆధునికగర్భనిరోధక పద్దతుల అమలు అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రాల్లో 40 శాతం ఉంటే దక్షిణాది రాష్ట్రాల్లో 60శాతం ఉన్నాది. అక్షరాస్యతా శాతం పెరుగుతున్నప్పటికీ నేటికీ 80శాతం మహిళలే కుటుంబ నియంత్రణ చేయించుకుంటున్నారు. ఈ విషయంలో పురుషుల్లో మరింత అవగాహన రావాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ప్రపంచంలో మరి ఏ దేశంలోనూ లేని విధంగా ప్రతి ఏడాది భారతదేశంలో జనాభా పెరుగుతూనే ఉంది. అదేవిధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగు దశాబ్దాల నుండి మరణాలు రేటు గణనీయంగా తగ్గుముఖం పట్టింది. 1951లో 25.1శాతం గా 1991 నాటికి 9.8 శాతంగా నమోదైంది. మెరుగైన వైద్య సౌకర్యం జీవన ప్రమాణాలు పెరగడంతో మరణాల రేటు తగ్గుముఖం పట్టింది. పైన పేర్కొన్న అంశాలన్నీ జనాభా పెరుగుదలకు దోహందం చేస్తున్నాయి. ఖచ్చితంగా చెప్పవచ్చు.

ఇదేసమయంలో ప్రపంచ స్థాయిలో జనాభా పెరుగుదల గణనీయంగా తగ్గుముఖం పట్టింది. పట్టణీకరణ విద్యావకాశాలు మెరుగవడం, మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడం, శిశు మరణాలు తగ్గడం లాంటి కారణాలతోపాటు చిన్న కుటుంబం అన్న భావన కలగడం ప్రధానంగా చెప్పకోవచ్చు.

**1901 నుండి జనాభా లెక్కలు**

భారతదేశంలో మొదటిసారిగా 1901లో జనాభా లెక్కల సేకరణ జరిగింది. అపుడు 23 కోట్లకు పైగా ఉన్న దేశ జనాభా 2011 నాటికి 121 కోట్లకు పైగా చేరుకొంది అయితే 1911 – 21 మధ్య జనాభా సంఖ్య తగ్గడం గమనార్హం. ఈ దశాబ్దకాలంలో పెరుగుదల కన్నా జనాభా తగ్గడం విశేషం కారణాలు ఏమైనప్పటికీ ఆ తరువాత దశాబ్దిలలో జనాభా పెరుగుదల గణనీయంగా నమోదైంది.

90వ దశకం నుండి దేశ జనాభా పెరుగుదలలో కొంతశాతం తగ్గుదల కన్పించడం ఒక విశేషం. ప్రభుత్వం జనాభా నియంత్రణకు చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొంతమేర సఫలీకృతం కావడంతో 1981లో 24.66శాతంగా ఉన్న జనాభా పెరుగుదల క్రమంగా 91 నాటికి 23.87 శాతానికి 2001 నాటికి 21.54 శాతానికి 2011 నాటికి 17.70 శాతానికి చేరింది. అయినప్పటికి ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో, ఒరిస్సాతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు నిరక్షరాస్యులు కావున ఇంకా బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి.

కౌమార యుక్తవయస్సులో ఉన్న బాలికలను పాఠశాలలు / కళాశాలలకు వెళ్లే విధంగా ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పించేవిధంగా చర్యలు చేపట్టినపుడు సత్ఫలితం వస్తాయి. అదేవిధంగా ఆధునిక గర్భనిరోధక పద్ధతులు అందరికీ మరింత అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ప్రతి ఒక్కరూ చిన్న కుటుంబం ప్రాధాన్యతను గుర్తించే విధంగా ప్రోత్సహించాలి. బాల్య వివాహాలను నిషేదించినప్పటికీ, ఇప్పటికీ అనేక ప్రాంతాలలో జరుగుతూనే ఉన్నాయి. ప్రజల్లో అవగాహన కల్పించి యువతీ, యువకులకు ఉపాధి మార్గాలు కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. మరో ప్రధానమైన అంశం ఏమిటంటే ఇంతవరకు స్త్రీ, పురుషుల ప్రాతిపదికన తీస్తున్న జనాభా లెక్కలలో 2011 సం. నుండి స్త్రీ, పురుషులు కాని ఇతరులను ప్రత్యేకవర్గంగా చూపడం మొదలైంది.

1901 నుండి ప్రతి 10 సంవత్సరాలకు జరిగిన జనాభా గణాంకాల వివరాలు

| గణాంకాలు సేకరించిన సం. | మొత్తం జనాభా | పెరిగినజనాభా | శాతం |
|---|---|---|---|
| 1901 | 238396327 | – | – |
| 1911 | 252093390 | 13697063 | 5.75 |
| 1921 | 251321213 | 27656025 | –0.31 |
| 1931 | 278999238 | 27656025 | 11.00 |
| 1941 | 318660580 | 39683342 | 14.22 |
| 1951 | 361088090 | 42420485 | 13.31 |
| 1961 | 43934771 | 77682873 | 21.51 |
| 1971 | 548159652 | 108924881 | 24.28 |
| 1981 | 683329097 | 135169445 | 24.66 |
| 1991 | 846421039 | 163091942 | 23.87 |
| 2001 | 1028737436 | 182316397 | 21.54 |
| 2011 | 1210854977 | 182117541 | 17.70 |

# వ్యవసాయ వృద్ధికి - మార్పులకు సమతుల్యత

అంతర్జాతీయ స్థాయిలో వాతావరణానికి సంబంధించిన చర్చల్లో భారత్ మొదటినుండీ అనుసరిస్తున్న వైఖరి ఒకటే - వ్యవసాయరంగానికి సంబంధించిన ఏ చర్చయినా దానిలో సానుకూల మార్పులు తెచ్చేదిశగా ఉండాలి తప్పితే, దానిని నిరుత్సాహపరిచే దిశగా సాగకూడదనీ, వ్యవసాయరంగం చాలా ప్రధానమైన రంగం కావడం వల్ల ఉద్గారాల తగ్గింపు అనేది చర్చనీయాంశం కానేకాదనీ ప్రభుత్వం భావిస్తున్నది. దాన్ని తగ్గిస్తే జనజీవనం మీద దుష్ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందనేది దాని భావన. ఇది నిజమేనా ? ఈ రంగంలో అభివృద్ధికీ, సానుకూల మార్పులకూ, తగ్గింపునకు మధ్య సమతుల్యత సాధించే అవకాశం ఏమైనా ఉందా? అనేక విషయాలను చర్చించడమే ఈ వ్యాస లక్ష్యం.

**వ్యవసాయం-వాతావరణం :**

దశాబ్దాలుగా పారిశ్రామికీకరణ జరిగిన తరువాత కూడా భారతదేశం వ్యవసాయ దేశంగానే మిగిలిపోయింది. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం మీద ఆధారపడిన ప్రజలశాతం తగ్గగా, 1980-2011 మధ్య మన దగ్గర వ్యవసాయం విపరీతంగా పెరిగినట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉంటే స్థూలజాతీయోత్పత్తిలో(జిడిపి) వ్యవసాయరంగం వాటా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తగ్గుతూ వచ్చింది. జిడిపి సూచనలకు భిన్నంగా భారత ఆర్థిక వ్యవస్థలో విధాన నిర్ణయాల్లో ఇది చాలా కీలక పాత్ర పోషిస్తున్నది. దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో సగం వ్యవసాయరంగానిదే. జనాభాలో మూడింట రెండువంతులమందికి ఉపాధికల్పిస్తోంది. కానీ చాలాకాలంపాటు మన ద్రవ్యోల్బణానికి మన ఆహారోత్పత్తులే ప్రధాన కారణమయి, పేదరికం మరింత పెరగడానికికూడా దోహదం చేసింది.

వ్యవసాయోత్పత్తులను భారీగా ఎగుమతిచేస్తున్న దేశంగా ఒకవైపు భుజకీర్తులు తగిలించుకుంటూ, మరొకవైపు పప్పుధాన్యాలు, వంటనూనెలవంటి నిత్యావసర దినుసులను దిగుమతి చేసుకుంటున్నాం.ఆహారోత్పత్తుల్లో స్వయం సమృద్ధి అనేది కనుచూపుమేరలో ఉన్న లక్ష్యమే అయినా సునిశితంగా చూస్తే ఆహార భద్రత ఇప్పటికీ మనకు ఓ సవాలే.

వాతావరణమార్పులు మనకు ఎక్కువ. అవి తీవ్రంగా ఉన్నప్పుడు చూపే దుష్ప్రభావం వ్యవసాయంలో నిరాశా నిస్పృహలను మరింత పెంచుతుంటుంది. మనదేశంలోని మొత్తం సాగుయోగ్యమైన భూమిలో 70 క్షామపీడిత ప్రాంతం, 12 శాతం వరదలపాలు, 8శాతం తుఫానులకు అర్పితం. అదీగాక ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ దిగుబడికూడా తగ్గుతుంటుంది. ముఖ్యంగా వరి పంటకాలం తక్కువ కావడంతో ఆసియా దేశాల్లో ఈ పరిణామం ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల ప్రభావంతో అధిక దిగుబడినిచ్చే గోధుమ గంగామైదాన ప్రాంతాల్లో సగానికి సగం పడిపోయే ప్రమాదముంది. అలాగే జొన్న 2020నాటికి 2-14 శాతం వరకు తగ్గవచ్చు. ఇక 2050, 2080 నాటికి పరిస్థితులు మరీ దారుణంగా ఉంటాయి. ఇప్పటికే ఆహారంలో అభద్రత ఎదుర్కొంటున్న వారు 25కోట్లమంది ఉన్నారు. భూమి, నీరు, విద్యుచ్ఛక్తివంటి వనరులు తగ్గుతున్న పరిస్థితుల్లో ఆహారోత్పత్తుల్లో స్థిరత్వం సాధించడం ఒక సవాలే !

వాతావరణంలో మార్పులకు ఈరంగం ఎక్కువ ప్రభావితం అవుతుండడంతో, దేశం మొత్తంమీద ఉద్గారాలలో దీనివాటా 17.6శాతంగా ఉన్నది. ఎరువుల ఉత్పత్తి, విద్యుచ్ఛక్తి వంటి వ్యవసాయ సంబంధమైనవి పరిశ్రమలను కూడా కలుపుకుంటే గ్రీన్‌హౌస్ వాయువుల్లో (జిహెచ్‌జి) దీనివాటా 30శాతంమేర ఉంటుంది.

**వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన ఉద్గారాలు**

పశుగణాలు............................212.10

వరిసాగు.................................69.87

నేల నిర్వహణ............................ 3.40

నూర్పిళ్ళ తర్వాత మొదళ్ళ కాల్చివేత...... 6.61

ఎరువుల నిర్వహణ........................ 2.44

మొత్తం..................................334.41

**వ్యవసాయ విద్యుత్‌వినిమయం: పరోక్ష ఉద్గారాలు**

విద్యుత్ వినిమయం....................130.63

**అశ్విన్ కె. స్వెయిన్**

ప్రొఫెసర్, సియుటిఎస్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రెగ్యులేషన్ & కాపిటేషన్, న్యూఢిల్లీ, e-mail : ashwini@qswiniswain.net

ఇతరత్రా ఇంధనాల వినిమయం........ 33.66

ఎరువుల ఉత్పాదనలో ఇంధనం......... 20.57

మొత్తం................................... 184.86

రెండూకలిపి మొత్తం ................... 519.27

అందువల్ల ఒక ఆర్థిక కార్యకలాపాలకింద దీన్ని చూస్తే ఇది ఉత్పాదకలో తక్కువగా, కర్బనాల (కార్బన్) తీవ్రతలో అత్యధికంగా ఉంటున్నది. ఇది స్థిరత్వానికి దారితీసే పరిణామం మాత్రం కాదు.

**వర్తమాన వ్యూహాలు :** కర్బనాల స్థాయిని తగ్గించడానికి మనం విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, రవాణారంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మరి ఇదే ప్రాధాన్యత వ్యవసాయరంగానికి ఇస్తున్నామా ?

వాతావరణ మార్పులకు సంబంధించిన జాతీయ కార్యాచరణ సమితి స్థిర వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడంలో భాగంగా ఒక జాతీయ బృందాన్ని నియమించింది(ఎన్ఎంఎస్ఎ). పంటలు, పశుగణాలకు సంబంధించి వాతావరణ మార్పులకు తగినట్లుగా భారత వ్యవసాయరంగానికి చెందిన ఉత్పాదక వ్యవస్థలో మార్పులు తీసుకురావడం దీని ఉద్దేశం. దీని లక్ష్యాలలో కొంతమేర విజయం సాధించినా, పరిష్కారాల అన్వేషణలో విఫలమైంది. వనరులను సమర్థవంతంగా ఉపయోగించగల టెక్నాలజీని ప్రోత్సహించే క్రమంలో వ్యవసాయరంగంలోని అవాంఛనీయ పరిస్థితులకు స్వస్తి చెప్పలేక పోయింది. నీటి వినియోగసామర్థ్యాన్ని ప్రోత్సహించి, రసాయనిక ఎరువుల విశృంఖలవినియోగాన్ని విస్మరించింది. అసలు ఈ వ్యూహాలన్నీ చాలామటుకు కొత్త టెక్నాలజీని కొనుగోలుచేయగల స్తోమతున్న కామందులకు పనికివచ్చేవిగా ఉన్నాయితప్ప చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులోకి తెచ్చేటట్లుగా లేవు.

ఈ వ్యూహాలన్నీ కొత్త సాంకేతిక వినియోగానికి ఉద్దేశించినవే అయినా దీన్ని ఎలా నిర్వహించాలన్న దానిపై స్పష్టత లేదు. రుణాలు పొందాలన్నా, పెద్ద సంఖ్యలో ఉండే సన్నకారు, మధ్యతరగతి రైతులు ఈ సాంకేతికతను అందిపుచ్చుకునే రుణ సౌకర్యాలు, బీమావంటి అంశాల్లో స్పష్టత లేదు. వ్యవసాయ విధానాన్ని అందరికీ విడమర్చి చెప్పగల మానవ, సంస్థాగత సామర్థ్యాలుకూడా కొరవడ్డాయి. ఇటువంటి అనిశ్చిత వ్యూహాలు వ్యవసాయరంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించలేకపోయాయి.

ఇక నీరు, విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తగ్గించే వ్యూహాలదీ ఇంచుమించు ఇదే పరిస్థితి. వ్యవసాయ రంగంలో గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పరిశీలనలోకి తీసుకుంటే డిమాండ్‌ను తగ్గించడమే తరుణోపాయమని తోచింది. మరో సంకుచిత నిర్ణయం–వ్యవసాయ పంపుసెట్ల సామర్థ్యాన్ని పెంచితే సరిపోతుందన్నారు. అంటే ఇప్పుడున్న సెట్లను తొలగించాలి. వాటి స్థానంలో అత్యధిక రేట్లు చెల్లించి కొత్తవి తెచ్చిపెట్టాలి. పోనీ వీటి ఉపయోగంలో ఏమయినా విద్యుచ్ఛక్తి ఆదా అవుతుందా ! ఏమో! లక్ష్యం అయితే కనుచూపుమేరలో కనిపించడంలేదు.

గతానుభవాలనుబట్టిచూస్తే, 1కోటి 85లక్షల పంపుసెట్లను దేశవ్యాప్తంగా మార్చడం అంత తేలిక పనిగా కనిపించడం లేదు. ఒకవేళ డిమాండ్‌నుబట్టి విద్యుచ్ఛక్తి సరఫరాను నియంత్రించే విషయంలో విజయం సాధించినా, విద్యుచ్ఛక్తి పొదుపు మాత్రం గగనకుసుమమే. కొత్తపంపులు తక్కువ విద్యుచ్ఛక్తితో ఎక్కువ నీరుతోడగలవు. కానీ రైతులకు మొదట కావలసింది విద్యుచ్ఛక్తి కాదు, నీరు. అది అందినంత లోతుకు పోయి తోడాలి. లోతుకుపోయే కొద్దీ పంపుసెట్ల సామర్థ్యం పెంచాలి. విద్యుచ్ఛక్తి వినిమయం కూడా పెరుగుతుంది.

**కర్తవ్యమేమిటి? :** మరిప్పుడేం చేయాలి? పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా తక్కువ వనరులతో అభివృద్ధి స్థిరంగా ఉండేటట్లు చూసుకోగలగాలి. ఆది జరగాలంటే మన వ్యవసాయంలో వాతావరణానికి అనుకూలించే ప్రగతి వ్యూహాలను మనం సిద్ధంచేసుకోవాల్సి ఉంటుంది. అది జరగాలంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ, పర్యావరణ రంగాలు విడివిడిగా కాక సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది.

**పశుగణాల నిర్వహణ :** విధానపత్రాల్లో ఎక్కువ కనిపించకపోయినా కలవరపడాల్సిన అంశంఒకటుంది. అది వ్యవసాయరంగంలోని ఉద్గారాలలో 40శాతం పశువులకు సంబంధించినవి. పశుగ్రాసం, మందలో పశువుల సంఖ్య తగ్గింపు, పునరుత్పత్తి పద్ధతుల సక్రమ నిర్వహణవంటి చర్యలద్వారా ఉద్గారాలను తగ్గించవచ్చు. పశుసంపదనూ పెంచవచ్చు.

**జలమే బలం :** వ్యవసాయానికి నీరే ఆధారం. ఇప్పుడే సేద్యానికి నీరు తక్కువగా ఉంది. ముమ్ముందు ఇంకా తగ్గుముఖం పడుతుంది. అదీకాక అస్తవ్యస్త సేద్యపు విధానాలతో ఉద్గారాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. దీనికి పరిష్కారం–బిందు లేదా తుంపర నీటితో సాగుచేయడం ఒక పద్ధతి కాగా వర్షాధారిత సాగుమరొకటి. మూడోది–భూగర్భ జలసంపదను పెంచుకోవడం. అలాగే పంపుసెట్ల సామర్థ్యంకూడా. దీనివల్ల ఉత్పాదకత దెబ్బతినకుండా నీటికొరత సమస్యను అధిగమించవచ్చు. పరోక్షంగా వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అలాగే వరద నీటి సాగుద్వారా విడుదలయ్యే మిథేన్ వాయువు ఉద్గారాల సంఖ్యకూడా తగ్గుతుంది.

**పాతపద్ధతులకే పోదాం :** అభివృద్ధికి ఆధునికీకరణే తారకమంత్రమైనా కొన్ని పాత పద్ధతులను పునరుద్ధరించడం పలు విధాలా శ్రేయస్కరమనిపిస్తుంది. భూమి చదునుచేయడంలో కానీ, పంటమార్పిడిలో కానీ, గడ్డినికుళ్ళ బెట్టడంలో కానీ పాతపద్ధతుల వల్ల నీరు, ఎరువులవంటి వనరులు ఆదా అవుతాయి. అదనపుకూలీ

భారాన్ని తట్టుకోలేక రైతులు వీటికి స్వస్తి చెబుతున్నా, వీటివల్ల బహుళ ప్రయోజనాలను అందరూ అర్థం చేసుకోవాలి. నూర్పిళ్ళు అయిన తర్వాత కుప్పలు తగలబెడుతుంటారు. దానితో వాతావరణం కలుషితం అవుతుంది. అలాకాక దానిని కప్పిఉంచితే అది మళ్ళీ ఎరువుగా సాగుకు పనికొస్తుంది. అలాగే కొన్ని రకాల చెట్లు పెంచితే నత్రజని ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు.

**వ్యవసాయ విధానాల పునరేకీకరణ :** క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రోత్సాహకాలద్వారా ఇటువంటి చర్యల అమలుకు ఉపక్రమించాలి. వ్యవసాయ విద్యుచ్ఛక్తి, ఎరువులవంటి విషయాల్లో మన దేశం అందిస్తున్న సబ్సిడీలు ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ అవి లోపభూయిష్టంగానే ఉంటున్నాయి. అందువల్ల వ్యవసాయంలో ప్రోత్సాహకాలను, పొదుపుకు సంబంధించి ఆహార సేకరణ, సబ్సిడీ విధానాలనన్నింటినీ పునరేకీకరించాల్సిన అవసరముంది. వాతావరణ అనుకూల విధానాలవల్ల ఈ రంగంలో ఉద్గారాలు తగ్గడమే కాక, ఉత్పత్తికూడా పెరుగుతుంది.

## శ్రద్ధాంజలి



యోజన సంపాదకులు శ్రీమతి ఆర్.అనురాధ మృతికి ప్రచురణల విభాగం తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తోంది. ఒక సమర్థ అధికారిగా, క్యాన్సర్ వ్యతిరేక ఉద్యమకారిణిగా సేవలందించారు. భారత ప్రభుత్వ సమాచార సేవా అధికారిగా ఆమె తన వృత్తిపరమైన జీవితంలో ఎంతో నైపుణ్యతను ప్రదర్శించి అధికారుల, సిబ్బంది మనస్సులను ఆకట్టుకున్నారు. ప్రచురణల విభాగంలో ఆమె లేని లోటు తీర్చలేనిది. అనురాధ ఆత్మకు శాంతి కలగాలని ప్రచురణల విభాగం శ్రద్ధాంజలి ఘటస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది.

*యోజన సంపాదకవర్గం*

*16వ పేజీ తరువాయి...*

## ఎన్నికల సంస్కరణలు - నిన్న - రేపు

ఖర్చులు లెక్కలు తీసుకొనే అధికారాలు మాత్రమే వున్నదికానీ, ఖర్చులను నిశితంగా పరిశీలించే అధికారాలు లేవని వాదించారు. చవాన్ వాదనతో సుప్రీంకోర్టు ఏకీభవించలేదు. మరియు భారత ఎన్నికల సంఘానికి నిశితంగా పరిశీలించడానికి దానికున్న అధికారాలను సమర్థించింది. ఖర్చులు వివరాలు అవాస్తవాలని తేలితే ఎన్నికయిన వ్యక్తిని ఖాళీ చేయించే అధికారాలను సమర్థించింది. ప్రస్తుతం భారత ఎన్నికల సంఘం చర్య అమల్లో వుంది.

**భవిష్యత్:** పౌర సమాజం ఏం చేయగలదో పైన ఉదహరించిన పౌర సమాజాల చర్యల ద్వారా స్పష్టమయింది. గత్యంతరం లేనప్పుడు అది న్యాయసహాయాన్ని తరచుగా కోరుతూ అది చేయగలిగినదంతా చేయడానికి ప్రయత్నిస్తుంది. అయినప్పటికీ కార్యనిర్వాహకశాఖ మరియు శాసనశాఖ రాజకీయ వ్యవస్థలోని ప్రభావాన్నంతా ప్రయోగించి ఎన్నికల విధానంలో మెరుగైన పరిస్థితుల్ని తెచ్చేందుకు చేసే ప్రయత్నాల్ని అడ్డుకుంటునే వున్నాయి. రాజకీయ వ్యవస్థ మొత్తం కుటిలమయింది కాదు. ఏదో తెలియని భావం యదాతథస్థితిని గురించిన జ్ఞానం ఏ రకమయిన మార్పులనయినా నిరోధిస్తున్నట్లుంది.

కేంద్ర ప్రభుత్వంలో ఒక కొత్త రాజకీయ నిర్వహణ అధికారంలో వుండి ఏప్రిల్, మే 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఉగ్రూతలూగించే ప్రచారాల్లో ఎన్నికల సంస్కరణల గురించి చాలా ప్రకటనలు వెలుగుచూశాయి. రాజకీయాలను నేరమయం చేయడమనే అంశం ఎక్కువగా ఆకర్షించింది. ప్రస్తుత ప్రధానమంత్రి కొత్తగా ఎన్నికయిన లోక్‌సభ్యులపై అపరిష్కృతంగా వున్న క్రిమినల్ కేసుల్ని ఒక సంవత్సర కాలంలో పరిష్కరించమని, సుప్రీంకోర్టును కోరతానని తన ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అందువల్ల నిరపరాధులు, అపరాధ భావం నుంచి ఉపశమనం పొందితే శిక్షించబడినవారు లోక్‌సభ సభ్యత్వం కోల్పోతారు. అలా దేశం లోక్‌సభను అపరిష్కృత నేరరోపణ వున్న సభ్యుల నుంచి రక్షించగలుగుతుంది.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు సందేహాలను భయాలను పోగొట్టే వార్తలను మోసుకురాలేదు. 2014 లోక్‌సభలో 186 మంది సభ్యులు వారిపై అపరిష్కృత క్రిమినల్ కేసులు వున్నట్టు అఫిడివిట్‌లలో పేర్కొన్నారు. 125 మంది క్రిమినల్ కేసులువున్న వ్యక్తులను సభ్యులుగా కలిగిన 2004 లోక్‌సభ, 162 మంది 2009 లోక్‌సభ మాదిరే ఇది కూడా మతిపోగొట్టింది. 2015 జూన్ 3 నాటికి కొత్తలోక్‌సభకు ఒక సంవత్సరం పూర్తవుతుంది. అక్కడ అతుడు లేదా ఆమెకు వ్యతిరేకంగా అపరిష్కృతంగా క్రిమినల్ కేసులు వున్న ఒక్కరు కూడా లోక్‌సభలో కూర్చోకుండా వుంటే కొత్త ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆయన ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చినట్టుగా అవుతుంది. ■

# మన జలవనరులు

ఆంధ్రప్రదేశ్ నదులకు నిలయం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ విభజించబడి తెలంగాణా నూతనంగా ఒక రాష్ట్రంగా ఏర్పడింది. ఇప్పుడు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు జలవనరులకు సక్రమంగా, వివాదరహితంగా వినియోగించుకుని ఇరు రాష్ట్రాల ప్రజలకు అందచేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ తరుణంలో ఇరు రాష్ట్రాల్లో జలవనరుల పరిస్థితి ఏలా వుంది పరిశీలిస్తే.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంతరాష్ట్ర నదులుగా, కృష్ణా, గోదావరి నదులు, పెన్నా, తుంగభద్ర వంశధార నదులు వున్నాయి. మధ్యతరహా నదులలో నాగావళి, వంశధార వీటి జన్మస్థలి ఒరిస్సా. ఒరిస్సాలో జన్మించిన బహుద, మహేంద్రతనయ, నౌపడ, పూంది, వంశధార, నాగావళి పరీవాహక ప్రాంతం రాష్ట్రంలో ఒకటి రెండు జిల్లాలకే పరిమితం. తెలంగాణా రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులు. వాటిలో కొన్ని ఉపనదులు. మూసి, మంజీరా ఉపనదులు ఉన్నాయి. ఈ నదులు పడమర నుంచి తూర్పువైపుకు ప్రవహిస్తున్నాయి.

జలవనరులకు వర్షాలే ఆధారం. అందుచేత నాలుగు నెలల పాటే నదుల్లో నీరు వడివడిగా పరిగెడుతుంది. సంవత్సరంలో నాలుగు నెలల్లో కురిసే వర్షాలు మీదనే మిగిలిన ఎనిమిది నెలల జలసంపద ఆధారపడి వుంటుంది. వర్షాలు బాగా కురిస్తే సంవత్సరం పొడవునా వర్షాలు వల్ల ఆ రోజుల్లో జలవనరులు వడివడిగా పరిగెడుతాయి. చెరువులు జల సంపదతో కలకలలాడుతాయి.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జలసంపద

ఆంధ్రప్రదేశ్‌లో 2746 టి.ఎమ్.సి.ల నీరు లభిస్తున్నది. వీటిని వివిధ ప్రాజెక్టుల కింద తాగునీరు, సాగు నీరు అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇది 2011.929 టి.ఎం.సి.ల వరకూ లభ్యమవుతోంది..

గోదావరి నదిలో 1480 టి.ఎమ్.సి.లలో 720 టి.ఎమ్.సి.ల నీరు వినియోగించబడుతుంది. అయితే 113 టి.ఎమ్.సి. నీరు అమలులో వున్న ప్రాజెక్టులకు వినియోగింప బడుతోంది. గోదావరిలో మిగులు జలాలు 647 టి.ఎమ్.సి.ల నీరు సముద్రం పాలు అవుతుంది.

కృష్ణాడెల్టా పథకం ద్వారా 4,89,792 హెక్టార్ల భూములకు నీరు అందుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం 1855 సంవత్సరంలో ప్రారంభమయింది. ఏలేరు ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఉభయ గోదావరి జిల్లాలో 2077 హెక్టార్ల భూమికి నీరు అందుతోంది. నారాయణపురం ఆనకట్ట వల్ల 15095 హెక్టార్ల భూమి, నాగావళి ఆనకట్ట వల్ల 15861 హెక్టార్లు, వంశధార ప్రాజెక్టు వల్ల 67,469 హెక్టార్లు, కెసి కాలువ ద్వారా 1,07,845 హెక్టార్లు, శ్రీశైలం కుడి కాలువ ప్రాజెక్టు క్రింద 62617 హెక్టార్లు, నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద 4,42,803 హెక్టార్లు తుంగభద్ర ప్రాజెక్టు క్రింద 74,744 సోమశిల ప్రాజెక్టు వల్ల 20,965 హెక్టార్లు, పెన్నారు డెల్టా క్రింద 68,855 హెక్టార్లు ఆయకట్టుకు నీరు లభిస్తోంది. ఈ పొలాలు అన్ని పంటలతో ఈనాడు కలకలలాడుతున్నాయి. కొన్ని వివిధ దశలలో వున్నాయి

వివిధ నదులపై భారీ నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మాణం జరుగుతాయి ఈప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే వాటి పేర్లకు ఎదురుగా ఉదహరించిన హెక్టార్లకు నీరందించవచ్చు. ఛాగల్‌నాడు ఎత్తిపోతల పథకం 14,412, పోలవరం ప్రాజెక్టు క్రింద 2,91,859, పులిచింతల ప్రాజెక్టు 3,05,856, పుష్కర ఎత్తిపోతల పథకం 75,271 హెక్టార్లు, సోమశిల 1,67,540, శ్రీశైలం కుడిగట్టు కాలువ 1,78,067 తాడిపూడి ఎత్తిపోతల పథకం 34,406, తారకరామతీర్థసాగరం 10,000 తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కాలువ 47,227 తెలుగు గంగ 1,88,791, తోటపల్లి బ్యారేజ్ 74,462, వంశధార ప్రాజెక్టు రెండవ దశ 25,204, వెలిగొండ 17,252 హెక్టార్ల ఆయకట్టుకు నీరు అందిస్తున్నారు.

### మధ్యతరహా ప్రాజెక్టులు ద్వారా ఆయకట్టు కల్పన

ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 40 నదులలో కోస్తాంధ్రలో 35 మధ్యతరహా నదులు ఉన్నాయి. ఈ నదులపై మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి, ఈ దిగువ ఉదహరించిన విధంగా హెక్టార్ల ఆయకట్టును కల్పించడం జరిగింది.


**సిద్దాని నాగభూషణం**

ఫ్రీలాన్స్ జర్నలిస్టు

| ప్రాజెక్టు పేరు | ఆయకట్టు (హెక్టార్లలో) |
|---|---|
| ఆంధ్ర రిజర్వాయరు | 2870 |
| ఆరనియార్ | 2352 |
| భైరివానితిప్ప | 4875 |
| బుగ్గవంక | 2613 |
| కంబంచెరువు | 2553 |
| గాజులదిన్నె | 9863 |
| జల్లేరు రిజర్వాయరు | 1813 |
| కనుపూరు కాలువ | 6837 |
| డెంకాడ | 2106 |
| లోయర్ సగిలేరు | 5208 |
| కృష్ణాపురం | 2169 |
| పాలేరు – బిట్రగుంట | 2962 |
| పంప రిజర్వాయరు | 5028 |
| సుబ్బాగెడ్డ సాగర్ | 3817 |
| స్వర్ణముఖి | 4113 |
| తాటిపూడి | 4868 |
| అప్పర్ పెన్నారు | 5232 |
| అప్పర్ సగిలేరు | 2150 |
| వట్టివాగు | 8923 |
| వీరరాఘవుని కోట | 2179 |
| వెంగళరాయసాగర్ | 9309 |
| ఎర్రకాలువ రిజర్వాయర్ | 4939 |
| యోగివేమన రిజర్వాయర్ | 5213 |

ఈ దిగువ ఉదహరించిన మధ్యతరహా ప్రాజెక్టులు నిర్మాణ దశలలో వున్నాయి. అవి పూర్తయితే ఆయా ప్రాజెక్టుల పేర్లకు ఎదురుగా ఉదహరించిన హెక్టార్లు ఆయకట్టుకు నీరందించవచ్చు.

| ప్రాజెక్టు పేరు | ఆయకట్టు హెక్టార్లలో |
|---|---|
| భూపతిపాలెం | 4897 |
| జంఝావతి | 9971 |
| కనుపూరు కాలువ | 7074 |
| కొవ్వాడ కాలువ రిజర్వాయరు | 6070 |
| మద్దిగెడ్డ | 1052 |
| మద్దులవలస | 14650 |
| ముసురుమిల్లి | 9163 |
| సూరంపాలెం | 6265 |
| స్వర్ణముఖి | 4128 |
| వెలిగల్లు | 9712 |
| విజయరామ్ ఆనకట్ట | 4339 |
| ఎర్రకాలువ | 9996 |
| తారకరామ తీర్థసాగర్ | 10000 |

**తెలంగాణలో జలసంపద**

తెలంగాణా ప్రాంతంలో మొదట్లో నదుల నుంచి నేరుగా చానళ్ళ ద్వారా నీటిని పొలాలకు పంపి సాగు చేసేవారు. తరువాత పాలకులు నీటిని నిల్వచేసే కార్యక్రమానికి ప్రాముఖ్యాన్ని ఇచ్చి చెరువుల ఏర్పాటు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో ఖానాపూర్ ఛానల్, మానేరు, పాలేరు, వైరా, ఫతేనగర్, పోచారం, లక్కవరం, పాకాల చెరువుల నిర్మాణాలు చేసి సాగుకు దోహదం చేయడం జరిగింది. పూర్వపు హైదరాబాద్ సంస్థానంలోని నిజాం ప్రభుత్వం నదీజలాలను వినియోగానికి కృషి ప్రారంభించింది. నిజాం ప్రభుత్వం నిజాం సాగర్, పోచారం, ఉస్మాన్‌సాగర్, దిండి, పాలేరు, వైరా ప్రాజెక్టులను నిర్మించడం జరిగింది. అప్పట్లో నల్లగొండ జిల్లాలో మూసీ నదిపై 18 చిన్న ప్రాజెక్టులను నిర్మించారు.

నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి జలాల వినియోగం కోసం ప్రాజెక్టులు త్వరితంగా అమలు చేయడానికి నీటి పారుదల శాఖను 1898 సంవత్సరంలో ఏర్పాటు చేసింది.

1898 – 1925 సంవత్సర మధ్య కాలంలో ఈ శాఖ అమలు చేయడం వల్ల 7000 ఎకరాలు సాగులోకి వచ్చింది. ప్రతి ఏడూ 9 లక్షల రూపాయల ఆదాయం వచ్చేది. తరువాత కూడా కొన్ని ప్రాజెక్టులు అమలు అయ్యాయి. అందులో చెప్పుకోదగినవి నిజాంసాగర్ జలవిద్యుత్ పథకం.

జనాభా పెరుగుదల జలాల వినియోగం పెరగటం వల్ల నిజాం ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో చెరువులు తవ్వకాన్ని ప్రోత్సహించింది. చెరువుల ఏర్పాటు ద్వారా ఆయకట్టుకు నీళ్ళు అందించేందుకు కృషి జరిగింది. చిన్న చిన్న నదులకు అడ్డంగా ఆనకట్టలు నిర్మించే కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**తెలంగాణాలో భారీ ప్రాజెక్టుల నిర్మాణం**

జనాభా పెరగటం వల్ల ఆహార ఉత్పత్తులు అవసరం ఎక్కువ కావటం వల్ల నదులపై ఆనకట్టల నిర్మాణం అవసరమవుతుంది. నదులపై భారీ నీటిపారుదల పథకాల నిర్మాణం జరిగింది. 1923 సంవత్సరంలో గోదావరి నదిపై నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. దీని వల్ల 91264 హెక్టార్ల ఆయకట్టుకు నీరు లభిస్తున్నది. తెలంగాణా జీవన దాయనిగా రూపుదిద్దుకున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద 3,32,896 హెక్టార్లకు నీరు అందుతోంది. ఈ ప్రాజెక్టుకు భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. అలాగే కడం ప్రాజెక్టు క్రింద 26,832 హెక్టార్లు, 1954 సంవత్సరంలో నిర్మాణం ప్రారంభించి పూర్తిచేసిన మూసీప్రాజెక్టు క్రింద 12,728 హెక్టార్లు, 1981 సంవత్సరంలో ప్రారంభించిన జూరాల క్రింద 41279. అలాగే 1946 సంవత్సరంలో నిర్మాణం అయిన ఆర్‌డిఎస్ ప్రాజెక్టు క్రింద 33744 హెక్టార్ల ఆయకట్టు వుంది.

కృష్ణానదిలో నిర్మించిన నాగార్జున సాగర్ ద్వారా కృష్ణా జలాలు ద్వారా తెలంగాణా ప్రాంతంలో పొలాలకు నీరు అందుతున్నాయి.

నాగార్జున సాగర్ ఎడమగట్టు కాలువ క్రింద 358321 హెక్టార్ల ఆయకట్టు నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఆయకట్టు అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా 21,769 హెక్టార్లు, గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 15699 హెక్టార్లు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుల వల్ల 41359 హెక్టార్లు, సింగూరు ప్రాజెక్టు 16187 – మొత్తం మీద తెలంగాణా ప్రాంతంలో ఆయకట్టు కల్పించారు. నల్లగొండ జిల్లాలో 131 ఎత్తిపోతల పథకాలు అమలు వల్ల 30330 ఎకరాలు ఆయకట్టు లభించింది. తెలంగాణాలో కొన్ని భారీ నీటిపారుదల ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. ఆ ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశలలో వున్నాయి. ఆ ప్రాజెక్టులు పూర్తి అయితే వాటికి ఎదురుగా చూపిన ఆయకట్టు కల్పించబడుతుంది.

1. అలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు – 1,09,265 హెక్టార్లు.
2. భీమా ఎత్తిపోతల పథకం – 82,151 హెక్టార్లు.
3. దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకం – 36,826 హెక్టార్లు.
4. ఎస్.ఆర్.ఎస్.పి. వరద ప్రవాహ పథకం – 89,031 హెక్టార్లు.
5. గోదావరి ఎత్తిపోతల పథకం – 2,02,343 హెక్టార్లు.
6. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం – 1,01,171 హెక్టార్లు.
7. లెండి ఎత్తిపోతల పథకం – 24,924 హెక్టార్లు
8. నెట్టంపాడు ఎత్తిపోతల పథకం – 80,937 హెక్టార్లు.
9. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు – 41,359 హెక్టార్లు.
10. సంగంబండ ప్రాజెక్టు (భీమా) – 82,151 హెక్టార్లు.
11. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (రెండవ దశ) – 64,712 హెక్టార్లు.
12. ఎల్లంపల్లి ప్రాజెక్టు – 9,996హెక్టార్లు.

**తెలంగాణాలో అమలవుతున్న మధ్యతరహా ప్రాజెక్టులు**

తెలంగాణా ప్రాంతంలో వివిధ మధ్యతరహా ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ఆయకట్టు భూములు కలకలలాడుతాయి. ప్రాజెక్టుకు ఎదురుగా ఉదహరించిన ఆయకట్టు విస్తీర్ణం.

| ప్రాజెక్టు | హెక్టార్లు |
|---|---|
| 1. కోయల్ సాగర్ | 4856 |
| 2. కొమరం భీం | 9915 |
| 3. మాతాడివాగు | 1619 |
| 4. మోడిగుంటవాగు | 5500 |
| 5. పెద్దవాగు (జగన్నాధపురం) | 6070 |
| 6. పాలెం వాగు | 4100 |
| 7. పెద్దవాగు | 6705 |
| 8. దాలివాగు | 2428 |
| 9. సుద్దవాగు | 5666 |

ఈ ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి అయితే తెలంగాణాలో పొలాలలో పచ్చదనం విలసిల్లుతుంది. మొదట్లో తెలంగాణా ప్రాంతం వర్షాధారం మీదనే సాగు అవుతుండేది. తెలంగాణా రాష్ట్రంలో సాగుకోసం వర్షాధారం మీదనే కాకుండా చెరువుల ఏర్పాటుకు కృషి జరిగింది. వర్షాలు రావటం ఆలస్యమయినా చెరువులలో నీటి ద్వారా సాగు అవుతూ ఉండేది. ప్రభుత్వ ప్రోత్సాహం ప్రజల సహకారంతో తెలంగాణాలో 20,172 చెరువులు ఉండేవని 1951 సంవత్సరం హైదరాబాద్ రాష్ట్ర లెక్కల ప్రకారం 2007 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 11,216 చెరువులు ఉండేవి. వాటి క్రింద 129504 హెక్టార్ల ఆయకట్టు ఉండేది.

1955–58 సంవత్సరంలో 11,29,620 హెక్టార్ల భూమికి చెరువుల క్రింద ఆయకట్టు కూడా విస్తరించింది. 2006–09 సంవత్సరం నాటికి 6,11,669 హెక్టార్ల భూమికి చెరువుల క్రింద ఆయకట్టుకు చేరుకుంది.

ప్రభుత్వం ప్రోత్సాహం వల్ల రైతుల చొరవ వల్ల తెలంగాణాలో 20172 చెరువులు ఏర్పాటు అయ్యాయి. 1951 సంవత్సరం లెక్కల ప్రకారం తేలింది. 2007 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 11216 చెరువులు ఉండేవి, వాటి క్రింద 12,95,049 హైక్టార్ల సాగు అవుతూ ఉండేది.

అప్పటి లెక్కల ప్రకారం హైదరాబాద్ రాష్ట్రం మొత్తం మీద 18198 చెరువులున్నాయి. ఇందులో ఖమ్మం జిల్లాలో 3600 చెరువులు, 1500 చెరువులు వెల్‌గండవ్ (వరంగల్), నల్లగొండలో 2500 చెరువులు, ఇంధూరు (నిజామాబాద్) 2000 చెరువులు వున్నాయి. మానవ నిర్మితమైన చెరువులు 5000 వరకు ఉండేవి.

మొదట్లో నదుల ప్రవాహాలు వల్ల భూగర్భ జలసంపద పుష్కలంగా లభిస్తుండేది. అయితే ప్రాజెక్టులు నిర్మాణం వల్ల ఉపరితల వినియోగం ఎక్కువ కావటం వల్ల భూగర్భజల సంపద తరిగిపోతున్నది.

రెండు రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్ విడిపోయినా ఇరు రాష్ట్రాల ప్రజలు జలాలు వినియోగించడంలో పలు జాగ్రత్త లు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జనాభా పెరిగే కొద్ది తలసరి నీటి లభ్యత తగ్గిపోతున్నది. గృహావసరాల్లో, పరిశ్రమల్లో నీరు వృథా చేయకుండా జాగ్రత్త వహించాలి.

వినియోగం పెరిగే కొద్దీ ప్రకృతి ప్రసాదించిన నీరు తగ్గిపోతున్నది. దాంతో జల సంక్షోభం పరిస్థితులు ఏర్పడుతాయి. వర్షపు నీరు సముద్రం పాలు కాకుండా ఉండేటందుకు వర్షపు నీటికి అడ్డుకట్టలు వేసి జలాశయాలు నిర్మించాలి. మెట్ట ప్రాంతాలలో, ఏజెన్సీ ప్రాంతాలలో అయితే చెక్‌డ్యాములు నిర్మించాలి.

నీటిని పొదుపుగా వాడే విషయంలో ప్రజలను, రైతులు విజ్ఞానవంతులుగా రూపుదిద్దాలి. వ్యవసాయంలో నీటిని పొదుపుగా వాడటంలోనే గాక నీటి ఉత్పాదకను పెంపొందించాలి. అప్పుడే నానాటికి తరిగిపోతున్న జల సంపదను పెంపొందిస్తేనే అభివృద్ధి సుసాధ్యం. ■

# పడవ ఆసుపత్రులు

అసొంలో నదుల మధ్య ఉండే దీవులవాసులకు పడవ రోజువారీ జీవితంలోఒక భాగం. నిత్యావసరాలు తెచ్చుకోవాలన్నా, విద్యా, వైద్యం వంటి అత్యవసర సేవలు పొందాలన్నా వారికి పడవలే ప్రధాన సాధనం. అయితే ఇటీవల కాలంలో ఒక పడవకు మాత్రం విపరీతమైన ఆదరణ ఏర్పడింది. ప్రజలందరూ ఉత్కంఠతో ఒక పడవ రాకకోసం ఎదురు చూస్తుంటారు. అదే పడవ ఆసుపత్రి ప్రజలు ముద్దుగా ఆశాకిరణం అని పిలుచుకునే ఈ పడవ గ్రామతీరానికి చేరడంతోటే పొలోమని ప్రజలందరు దాని చుట్టూ చేరుతారు. ఈశాన్య ప్రాంత విధాన పరిశోధన అధ్యయనాల కేంద్రం (సెంటర్ ఫర్ నార్త్ ఈస్ట్ స్టడీస్ & పాలసీ రీసెర్చ్), సి –ఎన్ఈఎస్) కేంద్రంవారు ఈ పడవ ఆసుపత్రి కార్యక్రమాన్ని 2005లో ప్రారంభించారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజలు ఆసుపత్రులకు రాలేకపోతే ఆసుపత్రులనే ప్రజల వద్దకు తీసుకువెళ్ళడం అన్నమాట. అత్యంత దయనీయంగా ఉన్న ఇలాంటి దీవుల ప్రజల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి ఈ ఆసుపత్రులను ఈ సంస్థ ప్రారంభించింది. ఈ పథకానికి లభించిన ఆదరణను చూసి దీనిని కేంద్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ఒక ప్రధానకార్యక్రమంగా చేర్చింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రుల సేవలు ఆ రాష్ట్రంలోని 13 జిల్లాలకు అందుతున్నాయి. ఈ కార్యక్రమం ఏంతమేరకు విజయవంతమైందనేది ప్రజల స్పందనను బట్టి తెలుస్తుంది. మొదట్లో తమ గ్రామానికి వచ్చిన పడవను అనుమానంగా చూసేవారు. వృద్ధులైతే ఒకటి రెండు సార్లు వచ్చి తరువాత ఆగిపోతుందిలే, ఇలాంటివి ఎన్ని చూడలేదు అని భావించేవారు. గౌహతికి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్బరి జిల్లాలోని బాలేశ్వర్ సపొరి గ్రామానికి చెందిన అమియాబేగం మొదట్లో మాకు ఈ ఆసుపత్రి మీద అంతవిశ్వాసం కలిగేది కాదు, పెద్దవాళ్ళు కూడా ఇది తాత్కాలికం అనే అనుకునేవారు కాని, వైద్యులు ఈ పడవలో మందులతో సహా మళ్ళీ మళ్ళీ రావడంతో మాకందరికి గురికుదిరింది అంటున్నారు. అమీయా స్నేహితురాలు షమా అయితే మొదట్లో గర్భిణీలు పురుష వైద్యులతో పరీక్షలు జరిపించుకోవడానికి సంశయించే వారు కాని ఆ వైద్యులు, నర్సుల అంకితభావం చూసిన తరువాత ఇపుడు మాకు ఎలాంటి అనుమానాలు లేవు అన్నారు. అవసరమైతే ప్రధాన ఆసుపత్రికి వెళ్లడానికి పడవ టిక్కెట్‌కు పది రూపాయలు తప్ప మరెలాంటి ఖర్చు గ్రామస్తులకు ఉండదు.

మొదట్లో ఈ పడవ ఆసుపత్రులను సంచార వైద్య శిబిరాల రూపంలో నిర్వహించేవారు. క్రమంగా ఆశాకార్యకర్తల సహకారంతో ప్రసవాలను కూడా నిర్వహించే స్థాయికి ఈ ఆసుపత్రులు చేరాయి. మాతా శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ వ్యాధి నిరోధక టీకాల రోజులలో ఈ పడవలు తప్పనిసరిగా గ్రామాలకు వెళతాయి. జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం గణాంకాల ప్రకారం ఈ పడవ ఆసుపత్రులు 2008 నుంచి ఇప్పటి వరకు 13,316 వైద్య శిబిరాలను నిర్వహించి 60 వేలకు పైగా గర్భవతులకు, 16 వేల మంది బాలింతలకు, లక్షా 23 వేల మంది బాలలకు ఆరోగ్య రక్షణ కల్పించారు. ఈ సేవల విస్తరణలో భాగంగా ప్రపంచంలో నదులలో ఉన్న అతిపెద్ద దీవి అయినా బ్రహ్మపుత్ర నదిలోని మజులిలో ఒక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు.

మా గ్రామానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఇక్కడికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది ఈ ఆరోగ్య ఉపకేంద్రం 15 గ్రామాలకు సేవలందిస్తోంది. వీటిలో 14 గ్రామాలు నదుల పక్కనే ఉన్నాయని అంటారు, మజులిదీవిలోని సముగురి గ్రామవాసి దేబశ్రీదాస్ ముఖ్యంగా వానాకాలంలో నదులు పొంగుతున్నపుడు కూడా రంచనుగా వచ్చే ఈ పడవ ఆసుపత్రులను ఆ గ్రామాలవారు నిజంగా వరప్రసాదమే అంటారు జోర్‌హాట్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సి – ఎన్ఇఎస్ సంస్థ ప్రతినిధి రితురేఖ బారువా, ఈ ప్రాంతాల్లో సమాచారాన్ని అందించడం క్లిష్టమైన విషయం. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రసవాలు వంటి సమయంలో మహిళలు దూరంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లలేరు. కనుక మేమే ప్రసవాలను కూడా నిర్వహిస్తున్నాము అని బారువా చెప్పారు. అసొంలో మాతృమరణాలే భారీగా ప్రతి లక్ష జననాలకు 328గా రికార్డు అవుతున్నాయి.

దీవులలో అక్షరాస్యత తక్కువగానూ, మూఢాచారాలు అధికంగాను ఉన్నప్పటికీ ఈ పడవ ఆసుపత్రుల ద్వారా కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారు. చిన్న వయస్సులో బాలికల వివాహాల నిరోధం, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారని ఆసుపత్రి వైద్యుడు మిన్హాజుద్దీన్ అహ్మద్ అన్నారు. ఈ ప్రజలకు తరచుగా వచ్చే ఇతర అనారోగ్యాలు, నీటి కాలుష్యం వల్ల వచ్చే వ్యాధులకు కూడా సమర్థవంతంగా వైద్య సేవలందిస్తున్నారు. అసొంలో బ్రహ్మపుత్ర నదిలోని 2500 దీవులలో నివసించే 30 లక్షల మంది ప్రజలకు రోజువారి జీవితం ఎంతో క్లిష్టమైంది. ఈ కష్టాలను కొన్నింటిని ఈ పడవ ఆసుపత్రులు పంచుకుంటున్నాయి. సిఎన్ఇఎస్ సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి దీపాంకర్ దాస్ ఎండలు, వానలు రెండూ తీవ్రంగా ఉన్నపుడు ఈ సేవలు కష్టమవుతున్నాయని, నీటి లోతు కనీసం నాలుగు అడుగులు లేకపోతే పడవ వెళ్ళలేదని అలాంటి సమయాల్లో పేద గ్రామస్తులు వైద్య సేవల కోసం పది కిలోమీటర్లు నడిచి వెళ్ళాల్సి వస్తోందని చెప్పారు. అదేవిధంగా ఎన్నోసార్లు ఈ పడవ ఆసుపత్రులు నదుల మధ్యలో తుపానుల్లో చిక్కుకుని ఇబ్బంది పడ్డాయని అన్నారు. ఆరోగ్య సేవ లందడం ఒకపుడు అందనిమాని పండు, కాని నేడు ఈ పడవ ఆసుపత్రుల సేవలవల్ల మేము ఆరోగ్యకరంగా జీవించగలుగుతున్నామని అంటున్నారు డిబ్రుగడ్ జిల్లా వాసి అంజనాదాస్. ■

**అజేరా పర్వీన్ రెహమాన్**
ఫ్రీలాన్స్ రచయిత్రి

# భారతీయ లౌకిక వాదంలో - కులం, రిజర్వేషన్లు

అసలు లౌకిక వాదం అంటే ఏమిటి? ఈ ఆలోచన భారతీయ సామాజిక జీవిత విధానంలో అనాది కాలం నుండి వున్నప్పటికి దీని తాలూకు వివరణ మాత్రం యూరోపియన్ దేశాల ప్రభావం మూలంగా ఆంగ్లేయ విద్య ద్వారా అర్థం చేసుకోవడం జరిగింది. లౌకికవాదం అంటే మతంతో మానవ జీవితానికి సంబంధించిన అంశం. చర్చి అధికారం లేనిది. మతం తాలూకు నీడలు లేని ప్రభుత్వ యంత్రాంగం మనిషి తన జీవితానికి సంబంధించిన నమ్మకాలను మత ఆలోచనలు వ్యక్తిగత జీవితంలో ఆచరించాలే తప్ప బహిరంగంగా ప్రభుత్వాల ద్వారా అమలు చేయటానికి వీలు లేనిది. క్రూసేడ్ యుద్ధాల మానవ హరణం తరువాత ఆ దేశాలు అనుభవంతో గ్రహించిన ఆచరణ యోగ్యమైన ఒక గొప్ప మానవ విలువ ఈ లౌకికవాదం. మరి భారత దేశంలో ఈ ఆలోచన ఇటీవలే వచ్చిందా? ఎంతో కాలంగా వున్నదా అన్నది ప్రశ్న. బ్రిటిష్ వారితో పోరాటం చేస్తున్న రోజుల్లో ఈ దేశ గొప్పతనాన్ని చాటడానికి యూరోపియన్ వారికంటే గొప్ప సంస్కృతి ప్రజాస్వామ్య విలువలు మాకూ వున్నాయని చాటడానికి ప్రయత్నించిన జాతీయ చరిత్రకారులు కొంత చరిత్రను ప్రతిపాదించారు. దానిలో మన దేశచరిత్ర యావత్తూ లౌకిక వాదంతో ముడిపెట్టబడి ఉందని మనలను పరిపాలించిన రాజులంతా 'మతసామరస్యాన్ని' పాటించారని చెప్పటానికి ప్రయత్నించారు. ఇందులో ఎంత నిజమో ఎంత కల్పనో యిప్పుడు అప్రస్తుతమైనా లౌకిక వాదానికి వారిచ్చిన అర్థం అన్ని మతాలను సమానంగా చూడటం అన్నది. అసలు గందరగోళం యిక్కడే ప్రారంభమైంది. ఈ గందరగోళాన్ని కాస్తముందుకు తీసుకుపోయి రాజ్యాన్ని యీ మూసలో వివరించటం ద్వారా మన జాతీయ నాయకులు మొత్తం సమస్యని జటిలం చేశారు. మన జాతీయ వేదాంతి డా? రాధాకృష్ణన్ లౌకిక వాదమంటే సర్వ ధర్మ సమభావన అని చెప్పారు. ఈ ఆలోచనను మొదట్లో ఎవరూ తీవ్రంగా గుర్తించకపోయినప్పటికీ తరువాత కాలంలో అందరూ దీన్ని సమర్థిస్తూ వచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ మాత్రం లౌకిక వాద నిర్వచనానికి కట్టుబడి చాలావరకు తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎక్కడా మతప్రస్తావన గానీ, మత ఆలోచనలనుగానీ తీసుకురాకుండా ఒక ఆదర్శ లౌకికవాదిగా బతకటానికి ప్రయత్నించారు. మిగతా రాజకీయ నాయకులు చాలామంది హిందువులైతే ముస్లింల గురించి మాట్లాడి, ముస్లింలు అయితే హిందువుల సోదర భావం గూర్చి వల్లిస్తూ లౌక్యాన్ని ప్రదర్శించారే తప్ప ఎవరూ లౌకిక వాదాన్ని తూ.చ. తప్పక ఆచరించలేదు. **నిజానికి రాజ్యాంగం రూపొందించిన మొదటి దినాల్లో మత సంఘర్షణలు, నమ్మకాల మధ్య పోటీ ఏర్పడి భారతీయతకు, భిన్నత్వానికి ప్రమాదం ఏర్పడిన తరువాత సెక్యూలరిజమ్ మాట రాజ్యాంగంలో చేర్చటానికి కృషి చేశారే తప్ప, ఆమాటను దాని అర్థాన్ని ప్రజా బాహుళ్యంలో ప్రచారం చేయటానికి ఎవరూ ప్రయత్నించలేదు.** పైగా దానికి వక్రభాష్యాలు చెప్పి, రాజకీయ ప్రయోజనాలను అంటే ఓట్లను దండుకోవడానికి దుర్వినియోగం చేసినవారే ఎక్కువ. అందుకే లౌకిక వాదం "సర్వధర్మ సమభావం" నుండి యిప్పుడు "సకల కుల సమభావం" వరకూ వచ్చింది.

మతాన్ని, ధర్మాన్ని బోధించే స్వాములు, ముల్లాలు, పీఠాధిపతులు తమకు తోచినది చెప్పారు. **తమ మతాన్ని ప్రచారం చేసుకోవడానికి దాని ద్వారా సుఖమయ జీవితాన్ని అనుభవించటానికి ప్రయత్నించిన పెద్దలే ఎక్కువమంది వున్నారు గానీ, ధర్మాన్ని, దేశ కాల పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దినవారు చాలా అరుదు.** వారికి దూరాలోచన లేవు. అందుకే దేశం మత సంఘర్షణల మారణహోమంగా మారుతూ వచ్చింది.

మతం మనిషి జీవితాన్ని తీర్చిదిద్దేది, మానవుని ఐహిక, ఆముష్మిక ఆలోచనలను ప్రభావితం చేసేదే అయితే అన్ని మతాలు చెప్పేది ఒకటిగానే ఉండాలి. ఆ మతం పుట్టిన దేశం, నైసర్గిక స్వరూపం, అక్కడి వనరులు, ఆ దేశ ప్రజల ఆచార వ్యవహారాల మూలంగా భిన్నత్వం వుంటుందే తప్ప ఏ మతమూ యింకో మతాన్ని, ఆ మతాన్ని ఆచరించే వాళ్ళను యీసడించదు. అలా చేస్తే అది మతంకాదు. అది ఒక ఆలోచన

**డా. విజయ్‌కుమార్. వి,**
రాజనీతిశాస్త్ర అధ్యాపకులు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్

మాత్రమే అవుతుంది. ఏ మతంలోనైనా ధర్మ, అర్థ, కామ మోక్షాల గూర్చి ఒకేలా చర్చ వుంటుంది. పాపం, పుణ్యం, దయ, జాలి, ఆశ వంటివి ఒకేలా నిర్వచించబడి వుంటాయి. భగవంతునికి, భక్తునికి మధ్య వుండే సంబంధాన్ని ఒక సున్నితమైన, సమున్నతమైన బంధంగా చెప్పబడి వుంటుంది. అది వారిరువురికి సంబంధించిన వ్యవహారం మాత్రమే. సమాజానికి తమ చుట్టూ వున్న ప్రజలకు సంబంధించినది కాదు. ఆ సంబంధం ద్వారా ముక్తి, లేక విముక్తిని పొందేది వ్యక్తి మాత్రమే. చివరకు తన తోటివారికి కూడా కొన్ని మతాల్లో విముక్తిని ప్రసాదించే ఆస్కారం లేదు. అటువంటి దాన్ని ప్రవక్తలు, మతవాదులు, రాజులు, రాజకీయ నాయకులు తమ అవసరాల కనుగుణంగా, మనిషిలో వుండే యీ ప్రత్యేకతను తమకనుగుణంగా మార్చుకుంటూ మతాల మధ్య, దేవుళ్ల మధ్య పోటీపెట్టి తమ పబ్బం గడుపుకుంటూ వచ్చారు. దాని ద్వారా వాళ్ళు లాభపడినా మతం గందరగోళంలోకి నెట్టబడిరది. **ఏ మతమైతే రాజ్యంతో అధికారంతో దూరంగా వుందో ఆ మతం, ఆయా కాలాల్లో ఆరోగ్యంగా వుంది.** అలా లేకుండా అధికారంలో భాగం పంచుకున్నప్పుడు అది అధఃపాతాళానికి వెళ్లింది. అందుచేత మతాన్ని రాజ్యం నుండి దూరంగా వుంచాలని తెలివైన వాళ్లు ప్రజాస్వామ్య వాదులు నిర్ణయించారు.

### భిన్నత్వంలో ఏకత్వం

భారతదేశానికి వచ్చేసరికి ఇక్కడ వున్న 'భిన్నత్వం' లౌకికవాదానికి అవసరమైన పరిస్థితులు కల్పించింది. ప్రపంచంలో ఏ దేశంలో లేని ప్రత్యేకతలు, భిన్నత్వం ఇక్కడ వుంది కాబట్టే **భారతీయుని నమ్మకాలను, ఆలోచనలను, ఏఒక్క మతంతోనో ముడిపెట్టి 'ఏకత' వైపు నెట్టి ఏకత్వాన్ని సాధించాలంటే భారతీయతను అవమానపరిచినట్లే.** భారతీయ ఔన్నత్యాన్ని కించపరిచినట్టే అవుతుంది. భారతదేశంలో అది యీనాడు వచ్చింది కాదు. వేల సంవత్సరాలుగా యీ సంస్కృతిలో ఒక భాగంగా వుంటూ వస్తోంది.

విదేశాలనుండి వచ్చిన, క్రైస్తవం, ఇస్లాం, హిందూ వంటి మతాలు కూడా యీ దేశ నమ్మకాల్లో భాగమైపోయాయే తప్ప వాటిని ప్రత్యేకంగా చూడటం జరగలేదు. **ముక్కోటి దేవతల్లో యింకో ముగ్గురు చేరితే యీ ప్రజలు సంతోషించారే తప్ప సంకుచితంగా ఆలోచించలేదు.** అదే అసలైన భారతీయతా లక్షణం.

### కుల విధానంపై అంబేద్కర్ భావన

ఇప్పుడు దేశంలో చర్చిస్తున్న ఉన్నతవర్గాల రిజర్వేషన్ విషయంలో అంబేద్కర్ ఏం చెప్పారో పరిశీలిస్తే ఆయన ప్రజాస్వామ్య సిద్ధాంతం అందుకు వ్యతిరేకం కాదని తెలుస్తోంది. భారత రాజ్యాంగాన్ని ప్రవేశపెడుతూ అంబేద్కర్ మూడు అంశాలు పేర్కొన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక మనిషికి ఒక ఓటు అనే విలువను అందరూ గౌరవించాలి. రెండు దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలి. మూడు ఆదర్శప్రాయమైన ఆర్థిక ప్రజాస్వామ్య వ్యవస్థాపనకు అందరికి అవకాశాలు యివ్వాలి.

మద్రాస్ రాష్ట్రంలో 1920 ప్రాంతంలో జస్టిస్ పార్టీ కుల ఆధారితంగా రిజర్వేషన్లు కోటాలు పెట్టినప్పుడు అనేక అంశాలు చర్చకు వచ్చాయి. అంతకు ముందు కొన్ని శతాబ్దాలుగా దిగువనున్న, లేని కులాల పోరాటాలు, బ్రహ్మణ, బ్రహ్మణేతర కులాల మధ్య వివక్ష వంటి సమస్యలకు ఒక పరిష్కారంగా ఈ కోటా విధానాన్ని ప్రవేశపెట్టారు. దీన్ని రాజ్యాంగంలో కొనసాగించడానికి పెరియార్ మళ్ళీ ప్రజా ఉద్యమం చేయడం, రాజకీయ రిజర్వేషన్లను అంబేద్కర్ రాజ్యాంగంలో పెట్టడం జరిగింది. అయితే రాజ్యాంగంలో ఆర్థిక వర్గాల గురించి చర్చించలేదు. అందుకే రాజ్యాంగ సవరణ చేసైనా ఉన్నత కులాలకు రిజర్వేషన్లు ఎన్నికల ముందు పంచిపెడతామంటున్నారు. ఇందులో అన్ని రాజకీయ పార్టీలకు మన ఆర్థిక విధానాల విషయంలో ఉన్నట్లే ఒక అదృశ్య అంగీకారం ఉన్నది. అందుచేత ఈ చర్చలో మేధావులు, అన్ని కులాలవారు పాల్గొనాలి.

### ఆదాయం ఒక్కటే ప్రమాణం కాదు

ఆర్థికంగా ఒక కులంతో వర్గాలను విభజించినప్పుడు, ఒక్క ఆదాయాన్నే పరిగణించకూడదు. మన దేశంలో కులం ఒక పెట్టుబడిగా రూపాంతరం చెందిన తర్వాత, మొత్తం కులం యొక్క ఆర్థిక ఉనికిని అంచనా వేయవలసి ఉంటుంది. అందులో ఈ రిజర్వేషన్లను కులంతో ముడిపెట్టి ఇవ్వడానికి సన్నాహాలు జరుపుతున్నారు. కాబట్టి కులం, ఆర్థిక పరిస్థితులను అంచనా వేయలేదు. నేటి ఉదారవాద ఆర్థిక విధానంలో పెట్టుబడికి ప్రధాన అవకాశం ఉన్నది. ఈ రిజర్వేషన్ కూడా పెట్టుబడి విలువను పెంచడానికే ఇస్తున్నారు కదా! ఒక్కొక్క కులానికి ఒక విధమైన సామాజిక పెట్టుబడి ఉన్నది. ఆయా కులాల్లో వుండే అంతర్ముఖ విధానాలు, ఆచారాలు, నెట్‌వర్క్ వంటి వాటి ఆధారంగా కుల కట్టుబాట్లు, వాటిని ఉపయోగించి అవకాశాలు సంపాదించడం వంటివి సామాజిక పెట్టుబడి కిందే వస్తాయి. ఒక సామాజిక పెట్టుబడిగా కులాన్ని కూడా ఎలా పరిగణించాలో అంచనా వేయడానికి చాలా మదింపు పద్ధతులు వచ్చాయి. వాటిని ఉపయోగించవచ్చు. అలాగే పెట్టుబడిగా అంటే డబ్బు, ఆస్తుల రూపంలో ఉన్నదే కాదు. మానవ విలువను కూడా పెట్టుబడిగా ఆర్థిక శాస్త్రంలో పరిగణిస్తున్నారు. దాన్నే మానవ పెట్టుబడి (హ్యూమన్ క్యాపిటల్) అంటున్నారు. దీని ఆధారంగానే మానవాభివృద్ధి నివేదికలు వస్తున్నాయి. అంటే మానవ పెట్టుబడి విలువను అంచనా వేయాలంటే, ఒక కులంలోని వ్యక్తికిగల విద్య, అనుభవం, ఆరోగ్యం, ఆదాయం ఆధారంగా మదింపు చేయవచ్చు. అంటే ఒక్క తలసరి ఆదాయం వల్లే కాక సామాజిక పెట్టుబడి, మానవ పెట్టుబడి, సాధారణ ఆర్థిక పెట్టుబడుల మొత్తాన్ని అంచనా వేయాలి.

కులాల వారిగి జాతా సంపదను, వివిధ రంగాల్లో వారి అవకాశాలను అంచనా వేయాలి. విద్యా సూచికల ఆధారంగా వ్యక్తి ఆర్థిక వెసులుబాటుతనాన్ని నిర్ణయించాలి.

కులం ఆధారంగా ఏర్పడిన రిజర్వేషన్‌లకు ఇది వర్తించదు. ఎందుకంటే అక్కడ సామాజికాంశమే ప్రధాన భూమిక వహిస్తోంది. వివక్షతే ఆధారమవుతోంది. అందుచేత వివక్షకు గురైన కులాలకు రిజర్వేషన్లు ఊతకర్రలు అని అన్నారు. కానీ నేటి ఆర్థిక వ్యవస్థలో అందరికి అన్ని అవకాశాలు లభిస్తున్నాయి కదా. మార్కెట్‌కు వివక్షత లేదుకదా, అనే వాదనలున్నాయి. అందుకే 'కులం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదు. ప్రతిభ అన్నది అన్నింటికి అతీతమైనది. దాని ఆదారంగా అవకాశాలు ఇవ్వాలి' అని మండల్ వ్యతిరేక ఉద్యమం వచ్చింది. అయితే మన దేశంలో కుల వివక్షత అన్ని రంగాల్లో ఎంత దారుణంగా కొనసాగుతున్నదో అందరికీ తెలుసు. అసలు 'రాజ్యం ప్రమేయం చాలా తక్కువగా వుండాలి అంటూనే, అదే రాజ్యం ప్రజలకు రక్షణ కల్పించాలి, అందుకే ఉన్న(త) కులాలకు రిజర్వేషన్‌లు ఇస్తున్నాం' అంటే దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు ఉండకపోయినా శాస్త్రీయమైన, ఆమోదయోగ్యమైన మార్గాలను చూపించవలసిన బాధ్యత మేదావులు, ప్రజాప్రతినిధులు తదితరులపై ఉన్నది.

### మన దేశంలో కులం

ఈ దేశంలో వ్యక్తి, కులం విడదీసి లేవు. వ్యక్తి తాలూకు శక్తి కులం మీదే ఆధారపడి వుంటుంది. అది ఓటు హక్కయినా, తయారుచేసే కొన్ని వస్తువులైనా, యంత్ర పరికరాల ఆధారంగా వచ్చిన ఉత్పత్తిలో ఈ వివక్షత లేకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే వస్తుమార్పిడి వెనుక అదృశ్యహస్తంగా కులం కొనసాగుతూనే వున్నది. అందుకే ప్రజాస్వామ్యంలో ఉత్పత్తి, పంపిణీ, కొనసాగాలంటే ఆర్థిక ప్రజాస్వామ్య విలువలు దెబ్బతినకుండా ఆర్థిక సామర్థ్యం లోపించకుండా రెండూ ఒకేలా కొనసాగాలంటే ఏం చేయాలి? ఈ సమస్యను అమెరికాకూడా ఎదుర్కొంది. అందుకే అది ప్రాతినిధ్య ప్రజాస్యామ్యాన్ని రాజకీయ రంగంలోనే కాదు, ఆర్థిక రంగంలోనూ ప్రవేశపెట్టింది. అందుకు అనుగుణంగానే కార్పొరేట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. కార్పోరేటికీకరణ జరిగినా పెట్టుబడిదారి విధానంలో వ్యక్తిగత ఆస్తికి అంత ప్రాధాన్యత ఉండదు. అందులో షేర్ హోల్డర్లు వుంటారు. అందరూ కలిసి నిర్ణయాలు చేస్తారు. ఇక్కడే వారికి ఇబ్బందులెదురయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో షేర్ హోల్డర్లు ప్రపంచదేశాలన్నింటినుంచి రావడం, వారికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వవలసి రావడంతో 'వైవిధ్యం' ఒక మార్గంగా ఆలోచించారు. అక్కడ కార్పొరేషన్లే రాజకీయాలను, ఆర్థిక రంగాన్ని నిర్వహిస్తాయన్నది జగమెరిగిన సత్యం. అదే పద్ధతిని భారతదేశం ఆచరించగలదా! మండల్ రిజర్వేషన్ సందర్భంగా దేశ ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని రిజర్వేషన్ల ద్వారా తగ్గించకూడదనే వాదన బలంగా అన్ని వర్గాల మేధావులు ప్రచారం చేశారు. ప్రైవేటైజేషన్ వచ్చాక మొత్తం అవకాశాలను, ఆర్థిక రంగ శిఖరాలను తమ గుపెట్లో కొన్ని కుటుంబాలు, కొన్ని కులాలవారు పెట్టుకొన్నాక ప్రతిభ గురించి మాట్లాడకపోగా, ఉన్న అవకాశాలను కూడా తమకే రిజర్వేషన్‌ల ద్వారా ఇచ్చేయాలని ఆందోళన చేస్తున్నారు. అందుకు అనువుగా ఏర్పాట్లు జరిగిపోయాయి. ప్రపంచబ్యాంక్ విధానాలు కూడా పేదల మేలు కోసమే అన్నట్లు రాజ్యాంగ 85వ సవరణ కూడా దళితుల కోసమే జరిగినా తద్వారా సామర్థ్యం అన్న 335 ఆర్టికల్‌ను నీరుగార్చేందుకు ఆస్కారం ఏర్పడింది.

### అసమానతలు అంచనా వేయాలి

అలా చేసే సందర్భంలో ఇప్పుడు కులా ఆధారంగా ఉన్న సంపదను, అవకాశాలను, పెట్టుబడులను, ఉద్యోగాలను, అధికారాలను మొత్తం అంచనా వేయాలి. **జాన్‌రాల్స్ అన్నట్లు సామాజిక న్యాయమనేది సామాజిక వ్యవస్థలో ప్రాథమిక విలువ,** ఈ విలువ పెంపొందదానికి ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, అవకాశాలు, సంపద, ఆత్మగౌరవం అందివ్వాలి. ఇదే సందర్భంలో అమర్త్యసేన్ ఇంకొంచెం ముందుకు వెళ్ళి, వ్యక్తుల, యోగ్యతలు మాత్రమే వ్యక్తుల సామర్థ్యాల ద్వారా న్యాయాన్ని చేకూర్చలేవని, వివిధ లోపాలతో సతమతమయ్యే వ్యక్తులు కూడా న్యాయం పొందాలంటే వారికి ప్రత్యేక వనరులు అందివ్వడం ద్వారా సామర్థ్యాన్ని పెంచవచ్చు. సామాజిక న్యాయం అంటే ఇదే.

మన దేశానికి సంబంధించి అవకాశాల గురించి చర్చించినప్పుడు ఇక్కడ కుల ఆధారితంగా ఉన్న సమాజంలో అన్ని కులాలకు ప్రధానంగా ఎవరికైతే ఇంతకాలం అవకాశాలు నిరాకరించారో వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, మిగతి వారికి కూడా వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు కల్పించాలి. అది అప్పుడు రిప్రజెంటేషన్ అవుతుంది. రిజర్వేషన్ అన్నమాటకు మన సమాజంలో న్యూనతా భావం ఉంది. దాని నుంచి బయటపడాలంటే రిప్రజెంటేషన్ ప్రాతినిధ్యం కావాలి. ప్రభుత్వ రంగమా, ప్రైవేటు రంగమా అన్న వ్యత్యాసం లేకుండా దేశంలో జరిగే ప్రతి ఉత్పత్తి, సేవ, పంపిణీ వంటి రంగాలలో జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి ప్రాతినిధ్యం ఉండేటట్లు చట్టం చేయాలి. ఆ చట్టాన్ని అతిక్రమించిన వారికి కఠిన శిక్షలు ఉండేలా చూడాలి. అప్పుడు రిజర్వేషన్‌ల అవసరం ఉండదు. లేకుంటే ఎగువన ఉన్న అగ్రకులాల వారు, దిగువన ఉన్న దళితులు చేసే రిజర్వేషన్ పోరాటాలకు చరమగీతం పాడేందుకు మళ్ళీ ఇంకో ఒడంబడిక జరగాలి. పూనా ఒడంబడికలో గాంధీ, అంబేద్కర్ పాల్గొన్నారు. ఈ ఒడంబడిక జరిగి డెబ్బై ఏళ్ళయింది. కాలం చెల్లిపోయింది. అటువంటి ఒడంబడికకు దేశం ఇప్పుడు సిద్ధంగా ఉందా, లేక రిప్రజెంటేషన్ పద్ధతిలో పరిష్కారం కనుగొంటారా అన్న విషయమై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. ■

**ప్రపంచ జనాభా దినోత్సవం జూలై 11 సందర్భంగా**

# ప్రపంచ జనాభా - శాస్త్రీయ ఆలోచన

**ఫైవ్ బిలియన్ డే : ప్రత్యేక వివరణ :**

జూలై 11, 1987 నాటికి ప్రపంచ జనాభా 5 బిలియన్‌లకు చేరింది. ఆ జూలై 11 ను "ఫైవ్ బిలియన్ డే" గా వ్యవహరిస్తారు. ఆనాటి నుండి ప్రపంచ సంస్థల దృష్టి జనాభా పై సారించి జనాభా అధ్యయనాలను ముమ్మరం చేశారు. 1989 నుండి ఐక్యరాజ్యసమితి ఖచీఋా ద్వారా ప్రంచ జనాభా లక్షణాలు, జనాభా పెరుగుదల తీరు తెన్నులు పరిశీలిస్తున్నారు. జూలై 11 ను ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటూ ప్రపంచస్థాయిలో అధిక జనాభాను పరిష్కరించే విషయం యోచన చేస్తున్నారు.

2014, జనవరి 1, 9:24 "World population clock census" ప్రకారం ప్రపంచ జనాభా 713,76,61,030 ఈ సంఖ్య 2050 నాటికి 9 బిలియన్‌లు 2100 నాటికి 10 బిలియన్‌లకు చేరుతుందని అంచనా. ఈస్థాయిలో జనాభా పెరుగుతుంటే భూమిమీద జీవుల జీవన స్థితిగతులను కొంతమంది సమకాలీన శాస్త్రవేత్తలు అంచనావేసి భూమికి జనాభాను భరించే శక్తిని కనిష్టం నుండి గరిష్టం చెప్ప ప్రయత్నించారు. 2100 నాటికే 10 బిలియన్‌లకు చేరువలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం ఇప్పటికే ప్రపంచ పేదరికంతో పాటుగా పలుసమస్యలు ఏర్పడినాయి. ముఖ్యంగా సహజవనరులైన నీరు, ఇతర ఇంధనాలు, ఆహార దినుసులు తీవ్రకొరతగా తయారైనాయి.

ప్రపంచ జనాభా వృద్ధి : చారిత్రక దశనుండి క్రీ.శ.1650 వరకు :

చారిత్రక నేపధ్యంలో ప్రపంచ జనాభా తీరుతెన్నులు పరిశీలిస్తే జనాభా తొలి మిలియన్ (పదిలక్షలు) సంఖ్యను చేరుకోవడానికి వేల సంవత్సరములు పట్టింది. ఆ తర్వాత వేగంగా జనాభా పెరగసాగింది! పురావస్తు తవ్వకాల్లో లభించిన ఆధారాలు, మానవశాస్త్ర దృష్ట్యా జరిపిన పరిశీలనలు, శాసనాధారాలు ఇవే 1650 కి ముందు ప్రపంచ జనాభా గురించిన అంచనాలకు ప్రాతిపదికలుగా ఉన్నవి. క్రీ.పూ. 10,000 సంవత్సరాల నాడు సుమారు లక్ష నుండి 10 లక్షల వరకు జనసంఖ్య ప్రపంచ వ్యాప్తంగా చిన్నచిన్న గుంపులుగా చెదురుమదురుగా నివసించే వారని అంచనా. ఆ తర్వాత ప్రపంచ జనాభా అత్యంత నెమ్మదిగా పెరుగుతూ క్రీ.పూ.5000 సంవత్సరాల నాటికి 50 లక్షలు నుండి 1 కోటి వరకు, క్రీ.శ. ప్రారంభం నాటికి 25 కోట్లకు చేరుకుందని బ్రోక్, వెబ్ అంచనాలు తెలుపుతున్నాయి. క్రీ.శ.1300 నాటికి చాలా తక్కువ స్థాయిలో ప్రపంచ జనాభా పెరిగింది. ఎన్నోయుద్ధ కారణాలు జనాభా వేగంగా పెరగకపోవడానికి కారణాలు అయ్యాయి. క్రీ.శ.1650 నాటికి ప్రపంచ జనాభా 50 కోట్లుగా అంచనా.

**క్రీ.శ.1650-1920 మధ్య ప్రపంచ జనాభా :** ఈ కాలంలోనే ఉత్పత్తి పద్ధతులు మెరుగయ్యాయి. 1650 నుండి పాశ్చాత్య ప్రపంచంలో వ్యవసాయ విప్లవం, 18వ శతాబ్ద ఆరంభంలో పారిశ్రామిక విప్లవాలు వచ్చాయి. ఈకాలంలో ఆహారకొరత తగ్గింది. పారిశ్రామిక విప్లవం కారణంగా సామాజిక, ఆర్థిక మార్పులకు సంబంధించి జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలు జనాభా వివరాలను సమీకరించడం ప్రారంభించాయి. విల్‌కాక్స్, కార్‌సందర్ జనాభా అంచనాలను రూపొందించారు.

1650 లో 50 కోట్లు ఉన్న జనాభా 1700 సంవత్సరానికే 60 కోట్లు, 1750 నాటికి 76 కోట్లు, 1800 నాటికి 96 కోట్లుగా నమోదైంది. 1900 నాటికి 160 కోట్లుగా ప్రపంచ జనాభా వుంది అంటే 250 ఏళ్లలో ప్రపంచ జనాభా మొత్తం 3 రెట్లు పెరిగింది. 1920 నాటికి ప్రపంచ జనాభా 180 కోట్లు.

**1920 తర్వాత ప్రపంచ జనాభా :** 1920-1970 మధ్య ప్రపంచ జనాభా అసాధారణ రీతిలో పెరిగింది. 1950-60 మధ్య ప్రపంచ జనాభా 300 కోట్లకు చేరుకుంది.

1970 లో 360 కోట్లు వున్న జనాభా 1980 నాటికి 440 కోట్లకు చేరుకుంది. 1987 కు ప్రపంచ జనాభా 500 కోట్లు, 1992 నాటికి 550 కోట్లుగా వున్న జనాభా 2014 జనవరి 1 కి 713 కోట్లుగా నమోదైంది.

**జనాభా విస్ఫోటనానికి కారణాలు :** జనాభా ఒక్కసారిగా పెరగడాన్ని "జనాభా విస్ఫోటనం" అంటారు. దీనికి ఎన్నో కారణాలు వున్నాయి.

1. వైద్యరంగంలో సాధించిన విజయాల కారణంగా మరణాల రేటు ప్రపంచ వ్యాప్తంగా తగ్గడం.
2. సాల్ఫా ఔషధాలు, యాంటిబయాటిక్స్ వాడకం పెరగడంతో వివిధ వ్యాధుల్ని విజయంతంగా ఎదుర్కొనే అవకాశం లభించింది.
3. రెండవ ప్రపంచయుద్ధం (1939-44) తర్వాత వివిధ జాతీయ,

**సుసర్ల మాధవి,** ఫ్రీలాన్స్ రచయిత్రి

అంతర్జాతీయ సంస్థలు, ఎన్నో అంటువ్యాధుల నిర్మూలనకు కృషి చేశాయి. టైఫాయిడ్, ఎల్లోఫీవర్, కలరా, మశూచి, ప్లేగ్ వంటి అంటువ్యాధుల నిర్మూలనకు కృషిచేయడం ఆరంభించాయి. కోరింత దగ్గు, విషజ్వరాలు, డిఫ్తీరియా వంటి ప్రమాదకరమైన జబ్బుల నుండి పిల్లలను రక్షించడానికి టీకాలు వేయడం వల్ల, శిశు మరణాలరేటు తగ్గింది. డి.డి.టి. వాడకం వల్ల మలేరియా అదుపులోకి వచ్చింది.

4. వరదలు, కరువు కాటకాలు మొదలైన సహజ విపత్తులను ఎదుర్కొనడానికి, రక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది.
5. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేటు ఒక్కసారిగా పెరిగింది. దీనినే 'బేబీబూమ్' అంటారు.

వీటన్నింటి వలన మరణాల రేటు తగ్గి, ప్రపంచ జనాభా ఒక్కసారిగి పెరగడం ఆరంభమయింది.

**ప్రపంచ జనాభా పరిస్థితి :** ప్రస్తుతం ప్రపంచ జనాభా ఆందోళనకరమైన స్థాయికి చేరుకున్నది. 1820 లో 100 కోట్లు గల జనాభా 1930 నాటికి అంటే కేవలం 110 సంవత్సరాలలోనే 100 కోట్లు పెరిగి 1930 కి 200 కోట్లకు చేరువయింది. 1987 లో 500 కోట్లు, 2014 లో 713 కోట్లు ఇలా ఏనిష్పత్తి పెరుగుతుందో అంతుబట్టని ఆందోళనకరస్థితిలో ప్రపంచము వున్నది. అన్ని దేశాల్లో ఏదో ఒక సమస్య ప్రపంచాన్ని గందరగోళస్థితిలో పడేస్తోంది.

**భారతదేశం జనాభా స్థితి :** క్రీ.పూ. అనేక వేల సంవత్సరాల చరిత్ర వున్న భారతదేశంలో ఒక గొప్ప నాగరికత విలసిల్లింది. భారతదేశంలో అనాదిగా చెప్పుకోదగిన స్థాయిలో జనసాంద్రత వున్న విషయం భారతీయ సాహిత్యం, చారిత్రక ఆధారాలు, పురావస్తు ఆధారాల వల్ల తెలుస్తున్నది. ఆర్యులకు ఖగోళశాస్త్రంలో విశేషపరిజ్ఞానం వుండేదని తమప్రాంతంలోని జనాభాను ఖచ్చితంగా అంచనావేసేవారని తెలుస్తున్నది.

భారతదేశంలో జనసంఖ్యను గురించిన వివరాలు క్రీ.పూ.300 సంవత్సరాల నుండే అందుబాటులో వున్నాయి. క్రీ.పూ.4000 సంవత్సరాల నాటికే భారత్‌లో జనసంఖ్య ఎక్కువగా ఉండేదని, జనసాంద్రత అధికంగా వున్న నగరాలు, పట్టణాలు ఉండేవని హరప్పా, మొహంజోదారో నాగరికతల ఆధారంగా తెలుస్తున్నది. దేవిస్, ప్రేమ్‌నాథ్ అంచనాల ప్రకారం 17వ శతాబ్దం నాటికి భారత్‌లో జనాభా 12.5 కోట్లు వుంటుందని అంచనా.

1800 సంవత్సరం వరకు జనాభా పెరుగుదల భారతదేశంలో అంతంత మాత్రంగానే వుంది. మొగల్‌పాలన అనంతరం, ఏర్పడిన రాజకీయ అస్థిరత ప్రజల్లో అశాంతి, ఏకపక్ష పన్నుల విధింపు, వ్యవసాయరంగం స్థంభించిపోవడం మొదలైన కారణాల వలన వేగంగా జనాభా పెరగలేదు. 19వ శతాబ్దం ప్రారంభంలో, ఆ తర్వాత మనదేశంలో ఎన్నోమార్పులు, వైద్యం అభివృద్ధి చెందడం, పారిశ్రామిక, వ్యవసాయరంగ మార్పు, ప్రజల అక్షరాస్యత పెరుగుదల, మూఢనమ్మకాలను వదిలివేయడం, జీవనస్థాయి పెంచుకోవడం మొదలైన కారణాల వలన జనాభా పెరగనారంభించింది. 2000 సంవత్సరంలో 100 కోట్లు ఉన్న జనాభా 2011 మార్చి 1 నాటికి 121,01,93,422 కు చేరుకుంది. పెరుగుదల ఇదేస్థాయిలో కొనసాగితే 2025 నాటికి మనదేశ జనాభా 148 కోట్లు చేరుతుందని జనాభాలో ప్రపంచంలోనే అగ్రస్థానాన్ని ఆక్రమిస్తుందని విశ్లేషకులు అంచనావేశారు.


**భారత జాతీయ జనాభా విధానం :** "ఒక ప్రవర్తనా ధోరణికి మార్గదర్శనం చేయడానికి వీలుగా రూపొందిచిన పద్ధతుల సమాహారమే విధానం".

"ఒక నిర్ధిష్ట లక్షాన్ని సాధించడానికి వీలుగా సదరు ప్రవర్తన, ధోరణిలో క్రమబద్ధతను సాధించడం లేదా మార్పుచేయడం విధాన లక్ష్యం. జనాభా మార్పులో నిర్ధిష్టమైన పద్ధతిని సాధించే వ్యూహమే "జనాభావిధానం". జనాభివృద్ధి, పరిమాణం జనాభా భౌగోళిక పంపిణీ (జాతీయ,అంతర్జాతీయ) జనాభాలక్షణాల వంటి జనాభా చరణాంకాలను ప్రభావితం చేయడం ద్వారా ఆర్థిక, రాజకీయ, సామాజిక, జనాభా సంబంధమైన లక్ష్యాలను సాధించడం, మొదలైన కార్యక్రమాలు, చర్యలు జనాభా విధానంలో వుంటాయి.

**జనాభా విధానంలోని ముఖ్యాంశాలు :**

1. ప్రభుత్వం ప్రకటించిన చర్యలు, కార్యక్రమాలు అన్నీ జనాభా విధానం క్రిందకు వస్తాయి.
2. జనాభావృద్ధి, పరిమాణం, పంపిణీలో మార్పులు తేవడం, జనాభా విధానలక్ష్యంగా వుంటుంది.
3. జనాభా విధానం, తలసరి ఆదాయం, తలసరిఆహారం, అందుబాటు గరిష్టస్థాయికి పెంచడానికి, పౌష్టికాహార ప్రమాణాల వృద్ధికి, వైద్య, విద్య, సాంస్కృతిక రంగాల్లో గుణాత్మక అభివృద్ధికి, రాజకీయంగా ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, శాంతి, న్యాయం అందించడానికి, పారిశ్రామికీకరణ క్రమబద్ధం చేసి కాలుష్యాన్ని నియంత్రించి అడవులను పెంచడం ద్వారా పర్యావరణ సమతౌల్యం సాధించడం కూడా జనాభా విధానంలోని భాగాలే.

**జనాభా సమస్య – జనాభా విధానం – పరిష్కారం :** భారతదేశంలో జనాభా సమస్యను పరిష్కరించేందుకు చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1952లో ప్రారంభమైన క్లినికల్ ఆధారిత జాతీయ కుటుంబపథకం. వైద్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 1966లో కుటుంబనియంత్రణ విభాగంలో సంతాననిరోధక అంశాలలో ప్రజలు సహకరించకపోవడంతో 1977లో కుటుంబ నియంత్రణ విభాగాన్ని కుటుంబ సంక్షేమశాఖగా పునర్వ్యవస్థీకరించారు. శిశుసంరక్షణకు ఉచిత టీకాలు, వ్యాక్సిన్‌లు అందించడంలో ప్రజలు కుటుంబ నియంత్రణకు సిద్దపడ్డారు. "జాతీయ జనాభా విధానం 2000 " ప్రకారం వైద్యసేవల పునరుత్పత్తి, విద్య, పారిశుధ్యం, రక్షిత మంచినీరు, గృహనిర్మాణం, ఉపాధి, మహిళా సాధికారత మొదలైనవి లక్ష్యాలైతే వాటి అభివృద్ధికి, జాతీయ కుటుంబ పథకాలకి, మహిళాసాధికారతకు, హక్కుల పునర్వృద్ధికి, జనసంఖ్య, జనాభా, స్థిరీకరణకు, మాతాశిశుఅనారోగ్య సమస్యపరిష్కరించుటకు, ప్రతిశిశువు ఆరోగ్యంగా పెరగాలన్న ఆకాంక్ష కోసం "నవీన కుటుంబ నియంత్రణ" కు "జాతీయ జనాభా విధానం 2010" పూడా తోడ్పడుతుంది. ఇలా ఎన్నో చర్యలు, విధానాల ద్వారా మనదేశ జనాభాను కొంచెం తగ్గించగల్గితే ప్రపంచం దృష్టి మనమీద నుండి అంటే అధిక జనాభా అనే విషయం నుండి మరలుతుంది. మనదేశం సర్వతోముఖాభివృద్ధి సాధించగలదు. ■


జులై 22 జాతీయ పతాక అవతరణ దినోత్సవం
జాతీయ పతాక సృష్టికర్త
పింగళి వెంకయ్య
జాతీయ పతాక పరిణామ క్రమం
वन्दे मातरम्
वन्दे मातरम्
1906
1907
1917
1921
1931

Publishing date 6th July 2014, posted on 7 - 8 July, 2014
Yojana (Telugu) July, 2014 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2012-14






Printed and Published by Ms. Ira Joshi, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288